నవశక్తి

Vol. 2, no. 3

(Dec. 28, 1938)

బెజవాడ, 1938

Navaśakti

Vol. 2, no. 3

(Dec. 28, 1938)

Bejavāḍa, 1938

గాంధీజీ—సంస్థానా

Regd. No. M. 3824

నవశక్తి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వారపత్రిక

సంపాదకవర్గం: మద్దూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు). కంభంపాటి సత్యనారాయణ. పుచ్చలపల్లి సుందరయ్య. తుమ్మల వెంకట రామయ్య.

సంపుటం 2 } బుధవారం 28—12—38 బెజవాడ {సంచిక 3



ప్రకాశం కమిటీ రిపోర్టును ప్రకటించడానికి రాజాజీ అడ్డు తగిలాడని వదంతి :

వెంటు. మోక్షము నిచ్చునవి! తప్పక
మేల్కొలుపు. చదువుడు.

గ్రంథ రాజములు

ఆరోగ్యము! ఆనందము !! తప్పక ఐశ్వర్యము నిచ్చును !!!

భగవద్గీత (మూడు భాగములు) బొమ్మలతో	0—7—0
గీతామృతము (వచనము) 161 పేజీలు	0—2—0
[illegible] (వచనము)	0—5—0
జ్ఞానామృతము (అన్ని ఉపనిషత్తులలోని సారము)	0—6—0
ధ్యానామృతము ([illegible] శ్లోకములు)	0—3—0
[illegible] ([illegible])	0—2—0
అంజలి (ప్రార్థన గీతములు) [illegible]	0—2—0
[illegible]	0—3—0
[illegible] శ్లోకములు [illegible] వచనము	0—2—0
శ్రీ [illegible] (వచనము)	0—3—0
[illegible]	0—3—0
[illegible]	0—1—0

[illegible] క్రింది అడ్రసుకు నేడే వ్రాయుడు.

సుందరరాం అండ్ సన్స్.
బుక్ సెల్లర్సు, తెనాలి

పైల్సోల్

మొలల వ్యాధికి శస్త్రము లేకనే పూర్తిగా నయము. గొప్ప, గొప్ప డాక్టరుల వలన ఆస్పత్రులలో [illegible] బ్రిటిషు గవర్నమెంటు వారి వలన హిందూదేశములోను, ప్రపంచమంతటను రిజిష్టరు చేయబడిన ఔషధము. పైల్సోల్, విలువ గల, పై పూత ఔషధము, ఇది లోపల, వెలుపల, మొలల [illegible] రక్తము, చీము [illegible] ఎంత తక్కువ, ఎక్కువ జబ్బులను వెంటనే [illegible].

పైల్సోల్ [illegible] అవుడు. పైల్సోల్: [illegible] ఉపయోగించు విధానము ఔషధముతో పంపబడును. అనేక యోగ్యతా పత్రములు [illegible] యున్నవి.

పైల్సోల్ ఔషధము. క్యూరాల్ లేబరేటరి. (రిజిష్టర్డు)
బెంగుళూరు సిటీ వారి ఆస్తినిన్ని తయారుచేయబడి యున్నది.
పెద్ద బుడ్డి వెల రు. 5—0—0. అర్ధ బుడ్డి రు. 2—12—0. పోస్టేజి ప్రత్యేకము.
[illegible] క్రింది విలాసములకు వ్రాయుడు.

ది మెడికల్ హాల్—గుంటూరు.
ది [illegible] మెడికల్ స్టోర్సు. [illegible]
ది బెజవాడ మెడికల్ స్టోర్సు. బెజవాడ.

[illegible] అశోక అండ్ పైల్సు

[illegible] సీసా రు 2—4—0.

[illegible] రు 2—8—0.

ఆయుర్వేద [illegible], గుంటూరు.



మీ వార్తాపత్రికలు కేటలాగులు, పుస్తకములు మొదలగునవి చిత్రించుటకు కావలసిన లైనుబ్లాకులు హాఫ్టోను బ్లాకులు, త్రి కలర్ బ్లాకులు మేము [illegible] యంత్రముల సహాయముతోచేసి యిచ్చెదము. ఆంధ్ర దేశములో [illegible] బ్లాకుల [illegible] మాత్రమే. [illegible] ప్రార్థితులు.

[illegible] నేడే వ్రాయండి.

కుమార్ అండ్ కంపెని,
ఫొటో ఆర్టిస్టులు లైన్ అండ్ హాఫ్టోన్ బ్లాక్ మేకర్సు. తెనాలి.

అచ్చులో ఉంది
సోషలిజం
(ఊహా జనితం — శాస్త్రీయం)
కర్త: ఫ్రెడరిక్ ఎంగిల్సు
అనువాదం: వర్మ సుభద్రమ్మగారు]
10—12 ద్వారకా కాలనీ
బృందావనం వీధి, మైలపూర్
మద్రాస్.

ది ఏలూరు ఆయుర్వేదిక్ ఫార్మసీ వారి
స్త్రీ జనామృతమ్
[illegible] అమూల్యమైనది. [illegible] గలిగింపగలది. [illegible] సీసా రు 2—0—0 లు. [illegible]
[illegible]:— **ఉరిమి బ్రదర్సు**
వైద్యశాల, ఏలూరు, (ఆంధ్ర)

శిశువైద్య
డా॥ జమ్మి వ్యాసారావు
రిపర్ అండు స్ప్లీన్ యెన్లార్జిమెంటు స్పెషలిస్టు అండ్ మెడలిస్టు.
వ్యాసకుటీరము, విజయనగరం.
మా ఔషధములు త్వరలో గ్యారంటీగా గుణము నిచ్చును.

50,000........................ **రోంగలున్నారు జాగ్రత!!**
ఆంధ్రులలో 'నవశక్తి' కావాలి—దీనికి సాధనం ఏమిటి? —
ఆంధ్రుల రక్తాన్ని ఘోరం చర్మవ్యాధులు పీల్చివేస్తున్నవి !! శక్తిహీనులైన ఆంధ్రులకు స్వాతంత్ర్యం ఏలాగు లభిస్తుంది?
ఇవిగో: — మా పరిశ్రమలు — వీటిని ఉద్ధరించుకోండి !!
"లెప్రర్ క్యూర్" సకల మేహ, కుష్ఠు, [illegible] రోగాలను పారద్రోలి మీలో "నవశక్తి" నిచ్చేది ఈ ఔషధమే:
25 సం॥ అనుభవంగల మూలసంస్థ—

లక్ష్మీ అండు కో (రిజిష్టర్డు)
H. O. వాల్తేరు, ఆర్. యస్. పోస్టు.

బ్రాంచీలు
గాంధీనగర్, బెజవాడ.
[illegible]. P. B. 137 మద్రాసు.

మన రాజకీయాలు

ఎందుకు చర్యతీసుకోకూడదు?

ఠరీమయ్య అయ్యదేవర కాళేశ్వరరావుగారు కృష్ణా జిల్లాలో సంచారం చేస్తూ, జగ్గయ్యపేటలో యిచ్చిన ఉపన్యాసంలో, నాగప్పగారు అనే కాంగ్రెసు శాసన సభ్యుడు అసంబ్లీపూరులో కరవునివారణ పనుల సందర్భంలో కలెక్టరు బంగాళాఎదుట సత్యాగ్రహం చేసినందుకు ఎసంబ్లీ కాంగ్రెసుపార్టీ కార్యవర్గమందు నాయకులు చీవాట్లు పెట్టారనీ; తేవర్‌కరంత్‌గార్ల చర్యలను విమర్శిస్తూ ఒక విచారణకమిటీ నియమించబడినదని నందిగామలోను: ఇంకా ఎవేవో చాలా చెప్పినట్లు వార్తలు వచ్చాయి. రైతులు సత్యాగ్రహంచేస్తే, పోలీసులు తుపాకులు కాల్చడం న్యాయమేనని అనేక సభలలో అభిప్రాయమిచ్చారు, అన్నింటికన్నా విచిత్రం ఏమంటే, జమీందారీ విచారణకమిటీవారి సిఫార్సులను యితరమంత్రులు అంగీకరించబోరనీ, ప్రకాశంగారిని బలపరచేవారు మంత్రివర్గంలో యెవరూలేరనీ, కాబట్టి ఆయన రాజీనామా ఈయవలసివస్తుందనీ-కాళేశ్వరరావుగారు బెజవాడ టీపార్టీలో ఒకరితో చెప్పారట!

ఒకరాష్ట్రానికి పార్లమెంటరీ కార్యదర్శిగా ఉండి, బాధ్యతతో మెలగవలసిన కాళేశ్వరరావుగారే ఈవిధంగా ఉపన్యాసా లీయడంవల్ల కాంగ్రెసుమంత్రివర్గాన్ని, కాంగ్రెసు సంస్థనూ, అవమానం పాల్జేస్తున్నారు. ఈయన మీద రాజాజీ, రాష్ట్ర కాంగ్రెసుకమిటీవారు ఎందుకు చర్య తీసుకోకూడదు? రైతులమీద పోలీసులు తుపాకులు కాల్చడం కాళేశ్వరరావుగారు అనుకొంటూన్నంత సులభంకాదు. కాంగ్రెసువాది అట్టి భావాలను వెల్లడించడం గర్హ్యనీయం.

ఫెడరేషన్ సమస్య

గవర్నర్లు రాష్ట్రమంత్రివర్గాలకు తోడ్పడుతున్నారు కాబట్టి ఫెడరేషన్ వస్తే కూడా వైస్రాయి ఫెడరల్ మంత్రులకు తోడ్పడగలరని లిన్‌లిత్గో ప్రభువు ఉపన్యాసము యిచ్చాడు. ఆచార్య రంగా గారు దీనికి జవాబు చెప్పుతూ, అస్సాంలో ఒక అనధికార సభ్యుడు ప్రవేశపెట్టిన జమీందారీ రైతు బిల్లుకు గవర్నరు ఏవిధముగా అనుమతి ఈయలేదో; ఒరిస్సా జమీందారీ రైతు బిల్లు 8 నెలల క్రితమే ఉభయ శాసన సభలలో ప్యాసైనప్పటికీ నేటివరకు వైస్రాయి దానికి ఏవిధంగా అంగీకారం తెలుపలేదో; మద్రాసు రాజధానిలో ప్రామిసరీ నోట్లకు సంబంధించిన ఋణ పరిష్కారచట్టమందలి భాగాలకు వైస్రాయి అనుమతి ఏవిధంగా కావలసి వస్తూందో; సంస్థాన ప్రజల స్వాతంత్ర్య పోరాటాన్ని అణచడానికి వైస్రాయి ఏవిధంగా కాంగ్రెసు మంత్రుల అభీష్టానికి వ్యతిరేకంగా బ్రిటిషు సైన్యాన్ని పంపుతున్నాడో— రుజువు చేస్తూ ప్రకటన చేశారు.

బ్రిటిషు పార్లమెంటులో ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు ప్రభుత్వ ప్రతినిధి జవాబుచెపుతూ, ఫెడరల్ రాజ్యాంగ విధానంలో ఎట్టి మార్పులు చేయబడవు అని ఖచ్చితముగా చెప్పివేశాడు. సంస్థాన ప్రభువులు, మిల్లు యజమానుల సంఘంవారు, ఫెడరేషను వస్తేనే మంచిదని నిర్ణయించుకున్నారు. కాని, కాంగ్రెసు సంస్థ తరపున సుభాష్‌బోసు ఫెడరేషన్ ప్రతికూల ప్రచారాన్ని దేశములో విరివిగా సాగిస్తున్నాడు. బ్రిటిష్ ప్రభుత్వానికి కొంత గడువు యిచ్చి, ఆ గడువులోగా భారతీయుల కోర్కెలను నెరవేర్చకపోతే బ్రిటిషు ఇండియాలోనూ, సంస్థానాలలోను సర్వ వ్యాపిత శాసనోల్లంఘనాన్ని లేవదీయుటకు సుభాష్‌బోసు మహాత్మునికి ఒక స్కీమును తయారుచేసి, దాన్ని త్రిపురా కాంగ్రెసులో ప్రతిపాదించుటకు ఏర్పాట్లు చేయవలసిందని కోరాడట!

కాని, సత్యమూర్తివంటి మితవాదప్రముఖుల ప్రచారమువల్ల బ్రిటిషు ప్రభుత్వానికి కొంత ధైర్యం కలుగుతోంది. "ఫెడరేషన్ వస్తే, రాష్ట్రాలలో కాంగ్రెసుమంత్రులు మాత్రం రాజీనామా యివ్వరు" అని ఈయన బొంబాయి సభలో ఉపన్యసించాడు. అన్ని రాష్ట్రాలలోనూ కాంగ్రెసు మంత్రులు అధికారానికి వస్తే, అప్పుడు ఫెడరేషన్ నాశనమై తీరుతుంది! యిది సత్యమూర్తి యొక్క మదరాసు ఉపన్యాస సారాంశం. ప్రజాపోరాటము ద్వారా తప్ప మరొక పద్ధతివల్ల బ్రిటిషు నిరంకుశ ప్రభుత్వాన్ని లొంగదీయజాలం అని కాంగ్రెసు చరిత్ర చదివిన ఏ బడిపిల్లవానికైనా బోధపడుతుంది. సత్యమూర్తివంటి రాజనీతి దురంధరులకి మాత్రం.... "కాంగ్రెసువాదులలో అధమం కొద్దిమంది అయినా ఫెడరేషన్‌యెడల సుముఖంగా ఉండే పరిస్థితి ఏర్పడేవరకు, బ్రిటిషువారు ఫెడరేషన్ అమలుపరచజాలరు" అని బోసు, పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నాడు. ఈ వాక్యం సత్యమూర్తివంటి మితవాద నాయకులకు చక్కగా వర్తిస్తుంది.

కలెక్టర్లకు కొత్తఅధికారాలు

మత కలహాలకు సంబంధించిన, కార్మిక తగాదాలకు సంబంధించిన, దొమ్మీలను అణచడానికి జిల్లాకలెక్టర్లకు నిరంకుశమైన కొత్తఅధికారాలు యిస్తూ బీహార్ శాసనసభలో బిల్లు ఒకటి ప్రతిపాదించబడుతోంది. దీని ప్రకారం, వారంట్లు లేకుండా ఎరస్టుచేయవచ్చు. వెంటవెంటనే తీర్పులు యివ్వవచ్చు. ఒకచోటినుంచి మరొకచోటికి వెళ్ళకూడదని నిషేధాజ్ఞలు జారీచేయవచ్చు. అన్యరాష్ట్రాలకు పంపివేయవచ్చు. జైలు శిక్ష ఎన్ని సంవత్సరాలైనా విధించవచ్చు! ఇట్టి తీర్పులపై అప్పీళ్లు చేసుకోడానికి వీలులేదు. ఒక్క రాష్ట్రప్రభుత్వానికే అప్పీల్ చేసుకోవాలి.

హద్దులేని యిట్టి అధికారాలను కలెక్టరులకు ఈయడం ఏ బెంగాల్‌లోనో, ఏ పంజాబులోనో జరిగిందంటే, ఆశ్చర్యం వుండదు. ప్రజలతరపున అధికారంలో ఉన్న కాంగ్రెసుమంత్రుల హయాంలోనే యిట్టిబిల్లులు ప్రతిపాదించబడ్డం శోచనీయం. మతకలహాలతో ముడిపెట్టడం సహించరాని విషయం. బీహార్ రాష్ట్రంలో హరినగర్ షుగర్‌మిల్లు తగాదా సందర్భంలో యించుమించు 200 మందిని ప్రభుత్వోద్యోగులు ఎరస్టు చేశారు. వారిలో ఎంతోమంది కాంగ్రెసువాదులున్నారు. ఈనిరంకుశం చాలకనా ప్రభుత్వోద్యోగులకు కొత్త అధికారాలీయడం?

ఈబిల్లు యీవిధంగానే శాసనసభలో ప్యాసయితే బీహార్ కాంగ్రెసుమంత్రులను పూర్తిగా గర్హించవలసి యుంటుంది.

కమ్యూనిస్టు పెనుభూతం.

కలకత్తాలో ఎసోసియేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్సు అనే మిల్లుయజమానుల సంస్థయొక్క సమావేశంలో, హార్స్‌మన్ అనే యూరపియన్ సభ్యుడు దేశములోని వేర్వేరు రాష్ట్ర ప్రభుత్వాలు కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచడానికి యిప్పటికంటె తీవ్రపద్ధతులు అవలంబించవలసిందని హెచ్చరిస్తూ, ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ "దేశంలో కమ్యూనిస్టు కుట్రలు ఉన్నాయి, జాగ్రత్త!" అని ప్రజలను హెచ్చరిస్తూ చేసిన మదరాసు ప్రభుత్వ ప్రకటనను హార్స్‌మన్ అభినందించాడు. కాంగ్రెసు మంత్రులు అధికారంలోలేని బెంగాల్‌ప్రభుత్వం ఆగస్టు నెలవరకూ అట్టి ప్రకటన చేయకుండా ఆలస్యం చేయడము బాగులేదన్నాడు. తీర్మానం ఏకగ్రీవంగా ప్యాసయింది.

యూరపియను స్తోత్ర పాఠాలకు గురికావలసినగతి యీనాడు మదరాసు మంత్రివర్గానికి పట్టుతూంది. కాంగ్రెసులోనే సభ్యులుగా ఉండి, కాంగ్రెసు కార్యక్రమాన్ని శిరసావహిస్తూ, స్వాతంత్రోద్యమానికి దోహదమిస్తున్న కమ్యూనిస్టులు యూరపియన్లదాడికీ, కాంగ్రెసు మంత్రివర్గాల దాడికీ సమానంగా గురికావడం దేశంయొక్కదురదృష్టం. కమ్యూనిస్టుపార్టీని నిషేధించడం సరిపోయిందికాదు, యీ మిల్లుయజమానులికి. వారిని ఎరస్టుచేసి, శిక్షలు విధించడం కూడా సరిపోయిందికాదు. కమ్యూనిస్టుల్ని కాంగ్రెసు మంత్రులు తుపాకులతోకాల్చి చంపాలని కాబోలు వీరి అభిప్రాయం!

హయత్‌ఖాన్ ఆర్భాటాలు.

పంజాబ్ ప్రధాని సర్ సికందర్ హయత్‌ఖాన్ లాహోరులో ఉపన్యసిస్తూ, ఈవిధంగా చెప్పారు; "మనకు స్వాతంత్ర్యం కావాలంటే, ఆ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోడానికి సైన్యంకూడా కావాలి. సైన్యం లేకపోతే స్వాతంత్ర్యంయొక్క ప్రయోజనం లేదు.

కేంద్ర శాసనసభలో ఆనాడు సైనికబిల్లు ప్రవేశపెట్టబడి ప్యాస్ కావడానికి చాలావరకు హయత్‌ఖాన్ కారకుడని కాంగ్రెసు సభ్యులన్నారు. బ్రిటిష్‌సైన్యంలో అధికభాగం పంజాబ్‌వాసులు. అట్టిరాష్ట్రంలో ప్రజలు విరివిగా సైన్యంలో చేరకపోతే బ్రిటిష్‌ప్రభుత్వం దెబ్బతింటుంది. ప్రపంచయుద్ధం రేపా, మాపా అన్నట్టుంది. ఆయుద్ధంలో బ్రిటన్ పాల్గొన్నప్పుడు ఇండియానుంచి విరివిగా సైన్యంపోవద్దూ, బ్రిటన్ సహాయానికి?

కాని, విద్రోహ పక్షానికి చెందిన హయత్‌ఖాన్ ఈ విషయాన్ని ఉన్నది ఉన్నట్లుచెపితే, ప్రజలు గ్రహించి సైన్యంలో చేరరు. కనుకనే స్వాతంత్ర్యం సంపాదించుకొన్న తరువాత దాన్ని కాపాడుకోవడానికే సైన్యం అని ఆర్భాటాలు పలకవలసివచ్చింది.

ఐతే, యీ ఆర్భాటాలను జాతీయోద్యమానికి పుట్టినిల్లయిన పంజాబులో ప్రజాసామాన్యం వెర్రిగా నమ్ముతారనుకోవడం పొరపాటు.

28—12—38 బుధవారం

గాంధిజీ–సంస్థానాలు

గాంధిమహాత్ముడు పీడితుల కష్టాలు గుర్తించుతాడు. ఐనా పీడితులు పీడించే వారి సుహృద్భావముమీదనే ఆధారపడాలంటాడు. పీడితులు బాధలకోర్వలేక తిరగబడి నపుడు వారు సత్యాగ్రహము ద్వారా అధికారుల హృదయ పరివర్తనం కలిగించి తమహక్కుల పొందాలని, పోరాటానికి హద్దుల నేర్పరుచుతాడు. పీడించేవారి మానవత్వంలో వారికింత నమ్మిక. పీడితుల పోరాటము తాను నియమించిన హద్దులను దాటినపుడు, ఆపోరాటాన్నే మహాత్ముడు నిరశించుటకు జంకడు. ఆ నిరసన పీడితులకు నష్టదాయకమే కానిండు; సత్యాగ్రహ సూత్రములైన సత్య, అహింసలు అమలు జరుగుచున్నవా లేదా అనునదియే వారికి కావలసిన ప్రశ్న. కాని తన విధానంపై మహాత్మునికున్న విశ్వాసము చివరిదశలో పీడితుల పోరాటాన్ని నిరశించుటచే, మొదట ఆశింపబడిన పీడిత ప్రజాహక్కులకు వ్యతిరేకమై, పీడితులపై ఎల్లపుడు గావించబడుచున్న అత్యాచారములు, హింసకు బలమిచ్చుచున్నది.

మాంటెగు సంస్కరణలను బహిష్కరించవలెనను లజపతిరాయి సహాయ నిరాకరణ తీర్మానమును అమృతసర్ కాంగ్రెసులో గాంధిజీ యెదిరించాడు. తరువాత జరిగిన పంజాబుహత్యలు, డయ్యరు దురంతాల ఫలితంగా వచ్చిన ప్రజావుద్యమానికి నాయకత్వం వహించాడు. నాన్‌కోపరేషన్ ఉద్యమానికి ఉపక్రమించాడు. ఇంతలో చౌరా, చౌరీలో పోలీసు దుండగాలకు వ్యతిరేకంగాజరిగిన ప్రజాదౌర్జన్యం సత్యాగ్రహ సూత్రాలకు విరుద్ధమని ఉద్యమాన్ని ఆపివేశాడు. పోరాటంలో వచ్చిన ఒక సంఘటనకు వెరచి అసలు ఉద్యమాన్నే ఆపివేసాడు. ఇదియే గాంధి నాయకత్వంలోని ముఖ్య లోటు.

ఇక సంస్థానాల ప్రజా ఉద్యమంసంగతి చూద్దాం. ఫెడరేషను నిర్ణయింపబడిన రెండవ రౌండుటేబిలు సభలో ఫెడరల్ అసెంబ్లీలో ⅓ వంతు; స్టేటు కౌన్సిల్‌లో 2/5 వంతు స్థానాలు సంస్థానాధీశులు కోరినపుడు, గాంధిమహాత్ముడు వారి సుహృద్భావాలకే వదిలావేగాని, ప్రజాప్రతినిధు లుండాలని కోరనైనాలేదు. బ్రిటీషు ప్రభుత్వం భారతదేశంపై తన అధికారాన్ని నిలబెట్టుకోడానికి మిగుల్చుకొన్న సంస్థానాధీశులకు వారు కోరిందంతా యిచ్చింది.

ఫెడరల్ విధానంలో తమకు జరిగిన అన్యాయాన్ని గమనించి, సంస్థాన ప్రజలలో ఆందోళన బయలుదేరింది. ఇదివరకనేక ప్రజా ఉద్యమాలు బ్రిటీషు ప్రభుత్వంచే అణచివేయబడినవి. ఫెడరల్ పేరుమాత్రం భారత సంస్థానాలన్నిటిలోను ఒకేసారి ప్రజా ఉద్యమం బయలుదేరుటకు సాయపడినందులకుమాత్రం మనం సంతోషించవలసిందే. అదివరకు "రామరాజ్యము"ని మహాత్మునిచే పొగడబడిన మైసూరు వగైరా సంస్థానాలలో సైతం ప్రజలనుభవించుచున్న బాధలు, పౌరసత్వ హక్కులకై అచటి ప్రజలు గావించిన ఆందోళనను ప్రభుత్వం నిరంకుశంగా ప్రవర్తించుటచే, బయటి ప్రపంచానికి వెల్లడి అయినవి. 1937 అక్టోబరులో కలకత్తాలో సమావేశమైన అఖిల భారత కాంగ్రెసు కమిటీ సంస్థానాధీశుల నిర్బంధ విధానాన్ని నిరశించి, ప్రజాపోరాటాన్ని బలపరుస్తూ తీర్మానించింది.

స్వాతంత్ర్య కాంక్షితులందరూ ఆతీర్మానాన్ని హర్షించినా, మహాత్మునికి మాత్రం అది వెగటుగ దోచింది. కాంగ్రెసు కమిటీ తన పరిమితులు దాటి, సంస్థానాల్లో అనవసర జోక్యం కలుగచేసికొందని హరిజన్‌లో వ్రాసాడు. దానితో బయట పడుటకు జంకుచున్న మితవాదులు పైతీర్మానానికి వ్యతిరేకంగా ప్రచారం గావించారు. హరిపుర కాంగ్రెసు అనేక విధాలుగా అన్వయించబడుచున్న స్వదేశీ సంస్థాన ఉద్యమాలపై తీర్మానం గావించింది. దానిలో సంస్థానాలలో ప్రజలకెట్టి పౌరసత్వహక్కులు లేవని గుర్తించారు. అచటి ప్రజా ఉద్యమం స్వశక్తిపై ఆధారపడాలన్నారు. కాంగ్రెసుసంఘాలు సంస్థాన ఉద్యమాల్లో జోక్యం కల్గించుకోరాదంటూ, వ్యక్తులకు మాత్రం స్వేచ్ఛ నిచ్చారు.

ఎంతటి మహాత్ములైనను ఏతీర్మానాలైనను, చైతన్యం పొందుచున్న ప్రజా ఉద్యమ తరంగాలను ఆపలేరు. హరిపుర తీర్మానం అండచూచికొని సంస్థానాధీశులు నిర్బంధచర్యలు ఎక్కువ చేసారు. కాని యీ వెల్లువ ఆగునదికాదు. దేశమంతటా మారుమూలలనున్న సంస్థానాలలో సైతం ఉద్యమం బయలుదేరింది. అనేకసార్లు లాఠీచార్జీలు కాల్పులు జరిగాయి. కాని ఉద్యమం ఆగలేదు. బ్రిటీషుయిండియానుండి కాంగ్రెసు ప్రముఖులు ఆపోరాటాల్లో పాల్గొన్నారు. సేనాపతి బాపటు వగైరా హైదరాబాద్ జైళ్ళలో వున్నారు. కేరళ కాంగ్రెసుకమిటీ సహాయంగా ఒక వలంటీరు జట్టును తిరువాన్కూరు పంపింది. రాష్ట్రకమిటీసలహాపై, ఒరిస్సా కాంగ్రెసువాదులు ఢెంకనాల్ సత్యాగ్రహంలో పాల్గొంటున్నారు. గాంధిమహాత్ముడు సైతం హరిపుర తీర్మానానికి కారణం తానేననియు, దానిని నరేంద్రులు నిరంకుశవిధానం ఎక్కువచేయుటకు సాకుగా తీసుకొనుట ఏహ్యమని హరిజన్‌లో వ్రాసాడు. పటేలు రాజకోట సత్యాగ్రహానికి బయటనుండి సహాయం పంపాడు. గాంధిమహాత్ముడు తన పాలసీ మార్చుకొంటాడేమోనని అందరూ ఆశించారు.

కాని మహాత్ముని సలహాతోనే మరల వార్ధాలో సమావేశమైన వర్కింగు కమిటీ హరిపురా తీర్మానాన్ని పునశ్చరణచేస్తూ, నరేశుల నిరంకుశత్వాన్ని ఖండిస్తూ ప్రజలపోరాటాన్ని అభినందిస్తూనే, బయటవారెవరూ సంస్థాన ప్రజాపోరాటంలో పాల్గొనరాదని తీర్మానించింది. అందరమూ ఆశించిన ఒకఅడుగు ముందుకు వేయడం మాని, ఒకడుగు వెనుకకు వేసింది.

మహాత్ముడు హైదరాబాద్ స్టేటుకాంగ్రెసు ప్రతినిధులకు సత్యాగ్రహం నిలిపివేయమని సలహానిచ్చాడు. ఆర్యన్‌లీగు, హిందూ సివిల్ లిబర్టీసు యూనియన్‌కూడ సత్యాగ్రహం సాగించుతూ నిలుపుచేయ నిరాకరించుటచే గాంధిగారి సలహాపై తాత్కాలికముగా స్టేటుకాంగ్రెసు ఉద్యమాన్ని ఆపివేసింది. గాంధిగారు మత సంస్థలు కూడ సత్యాగ్రహాన్ని సాగించుటచే మొత్తము ఉద్యమాని కంతకు కమ్యూనల్ వాసన వస్తుందని అభిప్రాయపడ్డాడు. మేము ఆర్యన్ లీగు, హిందూ సివిల్ లిబర్టీసు యూనియన్లు రద్దు చేయాలనే కోరుతాము. కాని స్టేటు కాంగ్రెసు ఉద్యమాన్ని మధ్యలో తాత్కాలికంగానైనా ఆపుచేయుట రాజనీతి కాదంటాము. ప్రజలకు యిబ్బందు లున్నాయి. చైతన్యం కల్గుతూ వానిని తొలగించటానికి ప్రజలు ముందుకు వస్తున్నారు. అట్టియెడ స్టేట్ కాంగ్రెసు ఉద్యమాన్ని ఆపుటచే, పోరాటములోకి వస్తున్న ప్రజలు ఇంకా సత్యాగ్రహం సాగిస్తున్న సంకుచితాదర్శాలు గల మత సంస్థ ఆర్యన్‌లీగువైపుకు పోతారు. ఇది అన్నివిధాలా హైదరాబాదు ప్రజా ఉద్యమ శ్రేయస్సుకు భంగకరమైంది.

తిరువాన్కూరు స్టేటు కాంగ్రెసు ప్రజా ఉద్యమాన్ని చక్కగా నడుపుతోంది. గాంధిజీ, స్టేటు కాంగ్రెసు యిచ్చిన మెమొరాండంలో సి. పి. రామస్వామిపై కొన్ని ఆరోపణలు ఉన్నాయి, వానిని ఉపసంహరించుకోవాలన్నాడు. ప్రజలు యీ దివాను గారి హయాములో ఎక్కువ బాధపడుటచే అతనిని తొలగించాలని కోరారు. కాని గాంధిజీ బాధ్యతాయుత ప్రభుత్వం కొరకు పోరాడువారు దివానుపై ఆరోపణలు చేయరాదంటాడు. మెమొరాండంపై సంతకం చేసినవారందరిని తిరువాన్కూరు ప్రభుత్వము అరెస్టు చేసి కేసు పెట్టింది. స్టేటు కాంగ్రెసు మహాసభను నిషేధించింది. ప్రత్యేకాధికారాలు, ప్రత్యేక కోర్టులతో పాలన సాగించుతోంది. చివరకు గాంధీగారి ఒత్తిడివలన దివానుపై ఆరోపణలు ఉపసంహరించుకోబడ్డాయి.

గాంధిజీ అందులకు సంతోషాన్ని వెల్లడిస్తూ సత్యాగ్రహోద్యమాన్నే ఆపు చేయమని తిరువాన్కూరు నాయకులకు టెలిగ్రాం యిచ్చాడు. కేసులు ఉపసంహరించుకోవాలనీ, ఖైదీలను విడుదల చేయాలనీ మహారాజును కోరాడు. మరల యిచట కూడ గాంధిమహాత్ముడు పోరాటంలో వచ్చిన ఒక సంఘటనను దృష్టియందుంచుకొని ఉద్యమాన్నే ఆపివేయమంటున్నాడు. అసలు ఉద్యమం ప్రారంభించబడిన బాధ్యతాయుత ప్రభుత్వం సంగతి మరచాడు; సంపూర్ణ స్వాతంత్ర్యంకొరకు ప్రారంభించబడిన సత్యాగ్రహోద్యమాన్ని హరిజనోద్యమం కొరకు వదలుకొన్నట్లు....

ఒక ఉన్నత ఆశయాన్ని పొందుటకు బయలుదేరిన మహాఉద్యమాలను, వానిలో తప్పనిసరిగా వచ్చు సంఘటనలకు వెరచి వెనుకంజ వేయుటే మహాత్ముని రాజనీతిలోని గొప్పలోటు ...

అన్ని శాఖలలోను పాతుకుపోయిన

ఘోరతర లంచగొండితన పిశాచాన్ని

కాంగ్రెసు మంత్రులు వెంటనే నిర్మూలించాలి.

కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణ

[కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పడిన క్రొత్త రోజుల్లో ప్రజలు కాంగ్రెసు పాలనలో లంచాలుండవని ఆశించేవారు. ఉద్యోగులు లంచాలు గుంజటానికి కొంత జంకేవారు. కాంగ్రెసు కమిటీలు, రైతుసంఘాలు చేసిన కంప్లెయింట్సు ఫలప్రదంగాక వాయిదాలతోనే కాలం జరిగిపోవుటచేతను, ప్రధాని మంత్రిగారు శాసన సభలోనూ బయటా, ఉద్యోగుల బరపరుస్తూ యిచ్చిన ఉపన్యాసాలు అధికారులకు ధైర్యమిచ్చాయి. వివిధ డిపార్టుమెంటులలో పూర్వం మాదిరిగానే మామూళ్ళు, బహుమతులు, లంచాలు ఏదో ఒక రూపంలో నిర్విఘ్నంగా సాగుతున్నాయి. ప్రజలు తమ కార్యాలు నెరవేరవను భయముతో, వెనుకటి అలవాట్లప్రకారం యిచ్చుకొంటున్నారు.

ఉద్యోగులంతా ప్రజాసేవచెయ్యాలి. అందుకే వారికి జీతలివ్వబడుతున్నాయి. లంచగొండితనం యిలాగే సాగుతూంటే ప్రజలు బాధపడుటేగాక ప్రభుత్వధనం అనేక విధాల దుర్వినియోగంఅవుతుంది. కాంగ్రెసు శాసనసభాపార్టీ సమావేశంలో కొందరు సభ్యులు యీవిషయమై ఉపపాదించారని తెలుస్తుంది, కాంగ్రెసు సభ్యులు యింకా వత్తిడితెచ్చి యీ లంచగొండితనం నిర్మూలించటానికి విచారణకమిటీని వేయడానికిమంత్రివర్గాన్ని ఒప్పించాలి. ప్రజలును తమ యిబ్బందులు తెలియజేసి, లంచాలు పుచ్చుకొనేవారిపై రిపోర్టుచేయాలి. క్రింది వ్యాసం వివిధ ప్రభుత్వ శాఖలలోవున్న కుళ్లు బయటపెడుతూంది-సం॥]

అభివృద్ధి నిరోధపు మంత్రివర్గాలు మారి దేశంలోని పదకొండు రాష్ట్రాలలో తొమ్మిది రాష్ట్రాలయందు కాంగ్రెసు మంత్రివర్గాలు యేర్పడ్డాయి. ఆసేతుహిమాచలపర్యంతం స్వాతంత్ర్యవాయువులు జోరుగా వీస్తున్నాయి. కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పడ్డరాష్ట్రాలలో ప్రజానుకూలమైన అనేక కార్యాలు జరిగినాయి. కాని ఇంకా జరుగవలసిన అనేక కార్యా లున్నాయి. వాటిలో లంచగొండితన నిర్మూలన మొకటి చాల ముఖ్యమైనది. ప్రభుత్వ శాఖల్లోనేమి జమీందారీ విభాగంలోనేమి లంచగొండితనము విపరీతంగా సాగిపోతోంది. యిదివరకుండిన రీయాక్షనరీ ప్రభుత్వాలు ఈ లంచగొండితన నిర్మూలనానికి ఏవిధమయిన ప్రయత్నమూ చేయనందున చిరకాలాన్నుంచి అన్ని సంస్థలలోనూ వేళ్ళు పాతుకొని వున్నది. ప్రజానీకము ఈ లంచగొండితనంవల్ల పడుతున్న బాధ వర్ణనాతీతము. ఇట్టి ఘోర పిశాచమును కాంగ్రెసు మంత్రులు తొలగిస్తారని ప్రజలాశపడుతున్నారు. లంచగొండితనాన్ని నిర్మూలించడానికి ఒక ఎంక్వయిరీ కమిటీని నియమించాలని మన మద్రాసు శాసనసభా కాంగ్రెసు సభ్యులు అభిప్రాయమిస్తే, మద్రాసు రాష్ట్ర ప్రధాని రాజాజీ, అట్టి విచారణ కమిటీ అవుసరం లేదనీ, డిపార్టుమెంటల్‌గానే తగిన చర్య తీసుకొంటున్నామనీ సెలవిచ్చారు. ఇది కాంగ్రెసు మంత్రి ఈయవలసిన జవాబు కాదు. కాంగ్రెసు ప్రభుత్వమేర్పడి యిప్పటికి సుమారు సంవత్సరం న్నర అయినా మన రాష్ట్రంలో ప్రతిశాఖలోనూ లంచగొండితనము మామూలుగానే సాగిపోతూంది. వేరు వేరు శాఖల విడివిడిగా పరిశీలించి చూస్తాం.

పోలీసు శాఖ (కాన్‌స్టేబిల్సు)

అసలు ఈ శాఖ లంచగొండితనానికి పుట్టినిల్లని చెప్పాలి. సామాన్యంగా ప్రతి కానిస్టేబులు ఏదో విధమయిన లంచము తింటూనే వుంటారు. దీపావళి మామూళ్ళు, సంక్రాంతి మామూళ్ళు, దసరా మామూళ్ళు, తీర్థాలలో దుకాణదారుల దగ్గర మామూళ్ళు, బండ్లవారి దగ్గర మామూళ్ళు, కోడిపందాలు కట్టేవారిదగ్గర జూదగాండ్ర దగ్గర మామూళ్లు, మునసబు, కరణాల దగ్గర మామూళ్ళు, ఈవిధంగా మాటి మాటికి మామూళ్ళతోనే వాళ్ళ జీవితం నడుస్తోంది. పాపం గ్రామీయులెవరైనాబట్టీలో తెలియక ఏరోడ్డు ప్రక్కనైనా మూత్రవిసర్జనచేస్తే, కేసు పెడతానని, జైలుకు పంపుతానని అదిరించి బెదరించి తుదకు రూపాయి, రెండేసి రూపాయలు లంచము తీసుకొని విడిచిపెడతారు. యిల్లాంటివి రోజూ ఎన్నో చూస్తున్నాము. వీటిని మనం చూచి వాళ్ళమీద పైఅధికారులైన సబ్‌ఇనస్పెక్టరూ సర్కిల్ మొదలయిన వాటికి చెపితే వాళ్ళే మీచర్యగైకొనరు.

పెద్ద ఉద్యోగస్తులు

కాని స్టేబుల్సు యిల్లాంటి చిన్నవాటికి కక్కుర్తి పడుతూంటే ఇనస్పెక్టర్లు సూపరెండెంట్లు పెద్దవాటికి గురి చూస్తూంటారు. వారు బస్సు యజమానులవద్ద లంచాలు తీసుకొని ఓవర్‌లోడు కేసులులేకుండా చేస్తారు. యిరువదేసిమంది పెద్ద మనుష్య లెక్కిన బస్సు ఒక్కొక్క సబిన్సెక్టరుగారుగారి కోసం అరఘంట ఘంటరెండుఘంటలు కూడా వారి యింటిముందో, పోలీసు స్టేషను ముందో పడివుండాల్సిందే. ప్యాసింజర్లు యెంత అర్జంటు పనిమీద పోతున్నా కుయ్యి మనకుండా యినస్పెక్టరుగారిరాకకైఎదురుచూస్తూండాల్సిందే డ్రైవర్లుగాని కండక్టర్లుగాని ప్యాసింజర్ల క్షేమం గోరి బస్సును పోనిచ్చాడా, మరునాటినుండీ ఓవరులోడు కేసులో టయుముకురాలేదని కేసులు బనాయించి వేశారన్నమాటే. డ్రైవర్లు కండక్టర్లు వుద్యోగాలకు నీళ్ళు వదులుకోవలసినస్థితికి కూడా రావడం కద్దు.

దొమ్మీలు జరిగినచోటు పార్టీల దగ్గర వందలు వేలు లంచాలు తిని కేసులు పెట్టకుండా వుండడంసర్వసామాన్యమేఅయిపోయింది. ఆత్మహత్యలు, కూనీలు, జరిగితే లంచాలే కప్పిపుచ్చడానికి కారణాలవుతున్నాయి. కడుపునొప్పిచేతో కాలునొప్పిచేతో చచ్చిపోయాడని సర్దేస్తారు యినస్పెక్టర్లు. పెద్ద పెద్ద బందిపోట్లల్లోకూడా ఈ యినస్పెక్టర్లు లోపాయికారి భాగస్వాములుగా వుండడంకూడ ప్రజలెరుగుదురు. క్రిమినల్ కేసులోని పార్టీలదగ్గరనుండి ఆవులు, బర్రెలు, మేకలు, కోళ్ళు, కాయగూరలుకూడ లంచాలుగా తీసుకొనే యినస్పెక్టర్లున్నారు. యిల్లాఅంటున్నామంటే ప్రతి వుద్యోగీ యిదే విధంగా లంచగొండి అని కాదు. నూటికి కోటికి ఎక్కడైనా శిఖరమైన వుద్యోగులు లేకపోలేదు. కాని వారు చాలా అరుదు.

రిజిస్ట్రేషను శాఖ

ఈ శాఖలో లంచాలసంగతి రిజిష్టరాఫీసుకు వెళ్ళిన ప్రతివానికీ తెలుస్తుంది బిళ్ళబంట్రోతులు దగ్గరనుంచి, గుమాస్తా, సబ్‌రిజిష్ట్రారు వరకు ప్రతివాడూ రోజూ లంచంతీసుకుంటారు. లంచం లేకుండా పని జరగదనే అభిప్రాయం ప్రజలలో కలుగచేసింది యీ రిజిష్ట్రేషను శాఖేనని చెప్పాలి. లంచంలేకుండా దస్తావేజురిజిష్టరేకాదు. తుదకు ఎవరికైనా జననతేదీ కావలసివస్తే దానికి కూడా లంచమిస్తేనేతప్ప కాగితాలు తిరగబడవు, చచ్చిపోయినవారి వ్రేలుముద్రలు వేయించి ఆస్తులు వ్రాయించుకొనేవారు రిజష్ట్రార్లకు లంచాలు పెట్టితే బతికివుండగానే రిజష్టరయినట్లు శాసనం చేసేస్తారు. దీనికి మళ్లీ తిరుగులేదు యిల్లాంటి పెడపనులుచేసిన రిజిష్ట్రార్లకుబంగారు వుంగరాలు, యింటినిండా ఫర్నీచరు, దొడ్లో ఆవులుకూ కొదువేవుండదు. ఏడేటా బిడ్డలు పుడితే ప్రతి బారసాలకు షావుకార్ల దగ్గిరనుండి భూస్వాములవద్దనుండి నిర్బంధపు కట్నాలకు అంతేవుండదు.

రెవిన్యూ శాఖ

మేజస్ట్రీట్ల దగ్గర ఏవైనా కేసులు దాఖలు చేయదలచిన ప్రతి మనిషీ, గుమాస్తాకు, జవానుకు, రైటరుకు కూడా లంచము యిచ్చి తీరాల్సిందే. లేకపోతే సకాలంలో కేసు దాఖలుకావడమే అసంభవము చెక్కు మార్చుకొనడానికి ట్రెజరీకి పోతే షరాబు కూడా లంచం సమర్పించాలి. ఇక తహసిల్దారులు సర్వ సామాన్యముగా లంచాలు తీసుకొంటూ వుంటారు. డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా కలెక్టర్లు పెద్ద పెద్ద మొత్తాలకు కాని కక్కుర్తి పడరు. వీరు ఏగ్రామానికయినా క్యాంపుకు వెళ్ళితే నెలకు 12, 15 రూపాయలు జీతాలు తీసుకొనే గ్రామాధికార్లు వీరికి సర్వ సౌకర్యాలు చేకూర్చాలి. కుటుంబ సమేతంగా వచ్చిన యీ దొరలకు రెండేసి రోజులు మూడేసి రోజులు 'మావత్తు' సప్లయిలు చేయాలి. ఏ రెండు మూడు వందలో తక్కువ గాకుండా ఖర్చు చేయించి పోతారు. పది రూపాయలు తెచ్చుకొనే గ్రామ మునసబు కరణాలు, ఈ వుద్యోగులకు పరోక్షంగా పెట్టిన యీ లంచము డబ్బులు రాబట్టుకోడావడానికి, కిస్తీల సమయాలలో, క్రిందో మీదో పెట్టి కనీసము రైతు కొకటి రెండు రూపాయల చొ॥న అదనం వసూలు చేస్తారు. ఇక కరణముగారి ఇంటిలో శుభానికి, అశుభానికి, రైతులంతా ఏదో రూపాన్ని లంచము చెల్లించుకు తీరాలి. అట్లా జరిగించని రైతు పొలం తప్పుడు కొలతలతో, అసలు మినహా కలిపెయ్యడము మొదలయిన అత్యాచారాలు జరుగుతాయి.

న్యాయ శాఖ

కోర్టులో దావా వుంటే ప్లీడరు తను పుచ్చుకొనే ఫీజు కాకుండా ప్రయివేటు ఖర్చుల క్రింద కొంత తీసుకొంటారు. ఈ ప్రయివేటుఖర్చులు అంటే కోర్టు గుమాస్తాలకు ముడుపన్నమాట. కోర్టునుంచి ఏకాగితం కావలసినా గుమాస్తా గారికి లంచము పెట్టిందే ఆ కాగితం బయటకు రానే రాదు. ఈ విషయం ప్రతి ప్లీడరుకు, కోర్టుతో సంబంధమున్న ప్రతి వ్యక్తికీ బాగా తెలిసిందే. ఇక జప్తులు వేలాలకు సంబంధించిన విషయాలలో ప్రోసెసు సర్వర్లు, అమీనాలు వాదివద్ద, ప్రతివాదివద్ద కూడా లంచాలు తింటారు. అమీనాను ఏమయ్యా నీ జీతమెంత అంటే "ఇరవై రూపాయల జీతమండీ. ఏదో మీదయవల్ల పైగా యింకో పాతిక ముప్పయి నెలకు కిడతాయండి" అని బాహాటంగా చెబుతాడు. నిజానికి పాతికా ముప్పదిమాత్రమేకాదు, నెలకు అరవై డెబ్బయి పైగా లంచాల ద్వారా సంపాదించే అమీనా లున్నారు. ఇది న్యాయ శాఖలో కరుడు గట్టిన న్యాయం!

విద్యా శాఖ

ఈశాఖలో స్కూళ్ళ ఇనస్పెక్టర్లు విద్యాభివృద్ధి మార్గాన్వేషణం కంటే, లంచం విరివిగా తీసుకొనడానికిగల సులువు మార్గాలనే అన్వేషిస్తు వుంటారు. ఎలిమెంటరీ స్కూళ్ళు సరిగ్గా వున్నా లేకపోయినా, డిప్యూటీ యినస్పెక్టర్లు మేనేజర్ల దగ్గర లంచాలు కాజేసి ఎక్కువ గ్రాంట్లు రికమెండుచేస్తూ రిపోర్టులు చేస్తారు. కొందరు ఇనస్పెక్టర్లు టీచర్ల దగ్గర లంచాలు తీసుకుంటారు. లంచాలివ్వని టీచరు ఎంత సమర్థతతో పనిచేసినా "టీచింగు ఏమీబాగుండలేదని" రిమార్కుకు గురిగాక తప్పదు. లంచాలిచ్చి, కోళ్ళను, కొక్కిరాయలును కోసి, పంచభక్ష పరమాన్నాలతోటి భోజనాలుపెట్టి సంతృప్తిపెట్టే టీచరు ఎంత అసమర్థతగావున్నా, ఎట్టి మూర్ఖుడయినా 'గుడ్'రిమార్కులు కురిసిపోతాయి. లంచాలివ్వని టీచర్లను "నీ టీచింగు ఏమీ బాగులేదు. నీ సర్టిఫికేటు రద్దు పరిపిస్తాను" అని బెదరించే ఇనస్పెక్టర్లెందరో వున్నారు. కుటుంబాలతో సహా ఇనస్పెక్షనుకు వెళ్ళి టీచర్ల ఖర్చుమీద ఒక్కొక్క వారం రోజులు గ్రామంలో మకాంచేసే డి. ఇ. ఓ. మహానుభావులు కూడా వున్నారు. ట్రెయినింగు స్కూళ్ళ విద్యార్థులవద్ద సీట్ల సెలక్షన్ల సందర్భంలో డి. ఇ. ఓ. లు లంచాలు తీసుకొంటారు. విద్యార్థులవద్ద లంచాలు తీసుకొని మార్కులువేసే మాష్టర్లు కూడా వున్నారు. పరీక్ష ప్యాసయిం తర్వాత అనేక స్కూళ్ళల్లో విద్యార్థుల దగ్గర మామూలు తీసుకోకుండా వుపాధ్యాయులు సర్టిఫికేట్లు యివ్వరు.

(మిగతా 20 వ పేజీలో)

★ కథ

నిస్పృహ

కామ్రేడ్ ఆర్. వి. సుబ్బారావు

క్రిణపర్రు గ్రామంలోకల్లా, బుచ్చన్న కాపు కాస్త మోతుబరి. మంచి చెడ్డలు తెలిసినవాడు. ఆ ఊళ్ళో ఉన్న కాపు లందరికంటె, మంచివాడని పేరు పొందాడు. తన పూర్వార్జితం దాని తుంటే దానిమీదే జీవిస్తున్నాడు. తన పది ఎకరాలతోపాటు గ్రామస్థుల వింకో పది ఎకరాలు, కౌలుకి తీసుకొని, వ్యవసాయం చేస్తున్నాడు. ఎవరికీ ఒక్క కాసీ అప్పు గూడా ఎగబెట్టలేదు. అందుచేతనే ఎవరికీ అప్పు పుట్టని రోజుల్లో ఇతనికి అప్పు పుట్టేది. రెండు మూడేళ్ళనుట్టి పంటలు సరిగా పండకపోవుటచే పెట్టిన మదుపు లైనా రాలేదు. పైగా కట్టులు కొంత, అప్పు గూడా చేశాడు. అవీ గాకుండా తండ్రి చేసిన ఋణాలు కూడా తానే తీర్చవలసి వచ్చింది. ఏ సంవత్సరానికా సంవత్సరము తీర్చేద్దామనుకుంటున్నాడు గాని, పండిన పంట కట్టుబడికీ, తిండికీ సరిపోటం లేదు. ఈసంవత్సరం తన భూమిలో చెరుగానికి పైగా వరి వేశాడు. మిగతా చేన్లో కొంత భాగం కంది, కొంత భాగం జొన్న వేశాడు. వరి చేను బాగానే పండింది. ఎకరం పదిహేను బస్తాలకు తక్కువ పండదని అంచనా వేసుకున్నాడు. ఒక షావుకారువద్దగ 20 రూపాయలు అప్పు పట్టుకొచ్చి, సగం చేను కోయించాడు. మిగతా చేను ఒకటి రెండు రోజుల్లో కోతకు వస్తుందని, అదికూడా కోయించిన తరువాత కుప్ప వేయిద్దామనే సంకల్పంలో ఉన్నాడు. బాగా పండటంచేత, యీ సంవత్సరం ఋణాలు చాలాభాగం తీర్చివేయవచ్చునని సంబరపడ్డాడు. పట్టుకొచ్చిన రూపాయల్లో సగానికి పైగా కోతకింద ఖర్చయిపోయాయి. మళ్ళీ ఎక్కడో పట్టుకొచ్చి, రేపు ఎల్లుండిలోగా తక్కిన చేను కోయిద్దామనుకుంటున్నాడు. ఆ మర్నాడు కారు మేఘాలతో ఆకాశం కప్పబడిపోయింది.

౨

అవేళ పట్టపగలు కూడా యిళ్ళల్లో దీపాలు వెలిగించుకోవేటంత అంధకారబంధురమైపోయింది. వాయువు అపరిమితంగా వీస్తోంది. గాలి వేగానికి చెట్లూగిసలాడిపోయాయి. కొన్ని మొదళ్ళ విరిగి, నేలమీద వాలిపోతున్నాయి. ఉరుములూ, మెరుపులూ చెప్పనక్కర లేదు. ఉరుముల ధ్వనికి పక్కలోని చంటి పిల్లలు కేవ్వు కేవ్వుమని యేడుస్తూ తల్లులకోసమై పక్కలమీద పొర్లాడుతున్నారు. ఏనుగుతొండములంతటి ధారలతో వర్షిస్తోంది. పూరిళ్ళ పూరి కొంపలు, కూలి క్రిందపడిపో యున్నాయి. పశువులు మేతలేక, నిలవడానికి ఆస్కారము లేక, వర్షంలో తడుస్తూ అల్లాగే ఉండిపోయాయి. పొయ్యిలో పుడక లేక, ఎనుబ కావలసిన వస్తువులు బైటకు వెళ్ళి తెచ్చుకోడానికి వీల్లేక, గృహస్థులు నానా బాధలు పడిపో యున్నారు. ఓరోజుకంటె ఓరోజు వర్షము ఎక్కువ అవుతోంది గాని తగ్గటం లేదు. సస్యములు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. కోసిన పనలు కొట్టుకుపోతున్నాయి. అందులోనూ ఆఖరి రెండు రోజులూ వీచిన ఉప్పుగాలికి చెట్లన్నీ మాడిపోయాయి. ఇట్లేకధారగా వారం రోజులు కురిసిన పిదప, వర్షం వెనుక ముఖం పట్టింది. తుపాను విసురు తగ్గి మేఘాలు కదలాడ బొచ్చాయి. సూర్యరశ్మి ఆనాటి నుండి కొంచెం ప్రజలు చూడగలిగారు.

౩

వానలిని సిరిపించి, నావలో, తన పొలం చూడ దానికి, బయల్దేరాడు, కాపు, తనపొలం ఎక్కడో తన కాననాలు తెలియకుండా, చేలన్నియు నిలువెత్తు నీరుతో నిండిపోయిఉన్నాయి. తుదకుతన చేలోని జమ్మిచెట్టునుబట్టి, అది తన కోసిన చేనని గుర్తించగలిగాడు. తన కోసిన చేలో పెల్లా ఉన్నాయో, అని, గెడకి పొంతిపెట్టి చూస్తే, ఒక్క గడ్డిపోచకూడా పైకి రాలేదు దాని పక్కనున్న, కోయనిచేలోకెళ్లి చూస్తే గింజలు రాలి పక్షిపోయిన, గడ్డిపోచలు పైకొచ్చాయి. చేలోని పనలు కొట్టుకుపోయినట్లు తెలుసుకుని, కాపు, అపరిమిత దుఃఖాన్ని పొందాడు. ఇంకా చేను పండుతుంది ఈసంవత్సరం మదుపులు పోగ మేకాకుండా, ఋణాలుకూడా తీర్చవచ్చునని అనుకున్నాడాయె. ఏరా సమయం వచ్చేసరికి, దిక్కుమాలిన తుపానువచ్చి పంటంతా నీటగలిపేసిందాయె అప్పులోళ్ళబాధలు రోజురోజుకీ మరీ అధికమవుతున్నాయాయె. పోనీ, ఎక్కడైనా మనుపటిమల్లె, అప్పుతెచ్చి తీరుస్తామంటే ఎవరూ అప్పీయటంలేదు సరి గదా! పూర్వం ఇచ్చినవాళ్ళ వాదాయిచేసి, డిక్రీలుపొంది, ఇళ్లూవాకిళ్లూ, వేలంవేయిస్తున్నారాయె. ఏదో ప్రభుత్వం కొంత సాయంచేసింది గదా! అని సంతోషించాడు. ఆసాయంవల్ల ఈ యేటితో, అప్పుతీర్చేయవచ్చుననుకున్నాడు ఇల్లా ఒకొక్కటె, తలచుకొంటూ ఆ నావలో కూర్చొని, చంటిపిల్లాడిమాదిరిగా, వెక్కివెక్కి బుచ్చన్న కాపు ఏడ్వసాగాడు. "ఏంచేస్తామండి బాబుగారూ! ఇదారిస్తే ప్రయోజనమేముందండి" అని సముదాయిస్తూ దాసరి, బుచ్చన్న కాపు నింటికి తీసుకొచ్చిదిగబెట్టి వెళ్ళిపోయాడు. ఇంటి ముంగిలి పశువులసాల్లో, మేతలేక పశువులు ఉసూరుమంటూ నిలబడి ఉండటం చూశాడు. వీట్లకు, మేత ఎల్లాగ అనేది ఒక పెద్ద సమస్య అయిపోయింది దరిమిని. ఇ ట్లో పెళ్ళాం బిడ్డల్ని పోషించడం ఎల్లాగ? ఓ యేడు సంవత్సరంఅంతా కష్టపడి దున్ని, నాటి, పండించిన పంటంతా ఏటిపాలైపోయిందిగదా! అని లోలోన కుమిలిపోతున్నాడు కాపు.

౪

సత్తిశెట్టి—నమస్కారాలండీ! పంతులుగారూ,

పంతులు—చిరాయురస్తు. ధన కనక వాహన సమృద్ధిరస్తు

శెట్టి—రండి! కూర్చోండి! అని లేవబోతాడు.

పంతులు—ఆ! అక్కరలేదు. కూర్చోవోయ్! అని చెప్పి తానుకూడా కూర్చుంటాడు.

శెట్టి—ఏమండీ! వెంకట్రామయ్యపంతులుగారూ ఏమిటి, మన దిక్కి బావకు సొమ్మిస్తావోలేక ఆస్తి వేలం వేయించమన్నాడో బుచ్చన్న కాపు నడగమన్నానుకదా అండీ! అడిగారా?

పంతులు—ఆ! అడిగాను.

శెట్టి—అడిగితే ఏమన్నాడు?

పంతులు—ప్రస్తుతం కాపు పుట్టెడు దుఃఖంలో మునిగిపోయి ఉన్నాడు. కష్టపడి పండించిన పంటంతా గాలివానకి నీటిపాలై పోయింది గదా! ఒక్క దమ్మిడీకూడా లేక నానా యిబ్బందీ పడుతున్నాడు.

శెట్టి—సరేలెండి! అయిబ్బందులూ, ఆబాధలూ మన కెందుకు! మన సొమ్ము మాటే మన్నాడో చెప్పండి!

పంతులు—ఏమంటాడు, ఇస్తానన్నాడు.

శెట్టి—ఎప్పుడిస్తానన్నాడు?

పంతులు—ఈయేడు పంటలన్నీ పాడైపోయాయి గదా! ముందు సంవత్సరం బాగా పండితే తీర్చేస్తానని చెప్పాడు. ఈలోగా ఎక్కడేనా అప్పు పుడితే తీర్చేస్తానన్నాడు.

శెట్టి—ముందు సంవత్సరానికా? ఇంకా మరో జన్మలో ఇస్తానన్నాడు కాదు? వీడివద్దర, పదిరోజులలో వసూలుచేయకపోతేమానండి!

పంతులు—ఎల్లాగ?

శెట్టి—ఎల్లాగంటారేమిటి? ఇల్లూ, భూమీ, అంతా వేలంవేయించి మరీ వసూలుచేస్తాను. వెంకటశెట్టి వ్యాపారం విషయాల్లో చూశారు గాదూ! నామడా! అల్లాగే వీడికి చేస్తాను. ఏదో నమ్మకస్థుడుగదా! అని అడిగిన వెంటనే ఇస్తే, నన్నిట్లా ఏడిపిస్తాడా! అంచరికీ ర 2-8-0 వడ్డీవొచ్చిన ఇస్తూంటాడోసి గదా! అని 2-0-0 లకే యిచ్చాను ఇల్లా ఇచ్చినందులకు విశ్వాసం ఉండటం. వెంటనే ఇచ్చెయ్యాలాఅండి! ఇంతలోనూ, ఈఋణ పరిష్కార చట్టమొకటి మాకొంపలమీదకి తీసుకొచ్చి పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది రాంగానే, ఎవరుపురెక్కించారోగానండి, దీని ప్రకారమేకాని యివ్వనన్నాడుమాకాడా? నమ్మి ఇచ్చినందులకు ఎంత ద్రోహం చేశాడో! ఈకాలంలో ఎవరిన్నీ నమ్మకూడదండీ! ఏమంటారు? ఏదో దేశంకోసంపాటు బడుతున్నారుకదా! అని మన ఓట్లన్నీ తీసుకెళ్ళి వాళ్ళకిస్తే, మనవోట్లవల్ల నెగ్గి, మన నెత్తిమీదకే తెచ్చారు. ఈ కాలంలో అంతా ఉన్నంటివాసాలు లెక్కబెట్టేవాళ్లేనండీ! ఈ చట్టంవల్ల ఇతగాడి బాకీలో మనకి 15-0-0లు నష్టం వచ్చిందండీ! ఏంచెయ్యం! ఎవరితో చెప్పుకోం. చేటలారాచేసుకున్నందుకు అనుభవించి తీరాల్సిందే! అన్నాడు.

పంతులు—ఓయి పిచ్చివాడా! కాంగ్రెసువారు ప్రజలకి ఏమీఅన్యాయంచేయటంలేదు, మేలే చేస్తున్నారు. ఏదో నీబోటి పెద్ద షావుకార్లకి కొంచెం దెబ్బకాని ప్రజలకి చాలా మంచికిని ఉపయోగకరం. మీకైనా అసల్లో నష్టంలేదుగదా వడ్డీమేకాని. దీనివల్ల ఎంత మంది సంతోషిస్తున్నారో ఎరుగుదువా మరి.

శెట్టి—అవునులెండి! మీ బ్రాహ్మలే మాకొంప ముంచారు. మీ బ్రాహ్మలంతా కాంగ్రెస్ పక్షం. మీరాలా మాట్లాడకపోతే మాతరపున మాట్లాడతారా!

పంతులు—వెర్రివాడా! కాంగ్రెస్‌లో ఒక్క బ్రాహ్మలే లేరు. అన్ని వర్గాలవారూ ఉన్నారు. అసలు కాంగ్రెస్‌లో పెద్ద పేరు మీ కోమట్లేగా సంపాయించుకున్నది. పదిమంది బాగుపడేటప్పుడు ఒకడికి కొంచెం నష్టం వచ్చినా ఫరవాలేదు.

శెట్టి—దానికేంగాని ఆఖరుకి ఏమన్నాడు?

పంతులు—సాధ్యమైనంత తొందరలో దాని యిస్తానన్నాడు ఎక్కడికైనా దేశాలమ్మట పోతే యింతకింటె మేలనుకున్నాడు.

శెట్టి—దేశాలు తెగించి పారిపోతే అప్పుడెనే మెచ్చునుని కాదోలు! ఉద్దేశం, ఎక్కడికి పారిపోయినా వాంటెట్టి తెప్పిస్తానని మాత్రం చెప్పండి. ఆ పదిరోజులలోగా సొమ్మీయకపోతే భూమి వేలం వేయిస్తానని చెప్పండి!

పంతులు—సరే! చెప్తాను. చెప్పి వెళ్ళిపోతాడు.

సత్తిశెట్టిగారు గ్రామంలోకెల్లా పెద్ద షావుకారు 20 వేల రూపాయాల వడ్డీ వ్యాపారం చేస్తున్నాడు. మొదట ఆస్తిపరుడేమి గాదు. వాయినా వడ్డీ వ్యాపారము వల్లనే ఆస్తిపరుడయినాడు. ఆనా మైనంతో బాకీ చెల్లుపెట్టవల సిందేకాని వమ్మకపెట్టిగంచుడు. అంతా రూపాయి వడ్డీ కిస్తూంటే శెట్టిగారెప్పుడూ రెండు రూపాయలు తక్కువ వడ్డీకి యిచ్చి మెరుగుడు. బాకీ యిచ్చిన మరునాటి నుండి వాని ఆస్తిపాస్తులు తెలుసుకొని గుమాస్తా వేసుకోవడమే వాడువని ఇంత వ్యాపారం చేస్తున్నాకాని మిలవ్యక్తిని విస్మరింపని మనీషుడు సత్తిశెట్టిగారు. అనుకున్న వేషాలేమీ వారికి నచ్చవు. అందుచేతనే విలువ అయిన మిత్రులు వరించి ఆయన చెప్పుడూ పనిగడు.

౫

వెంకట్రామయ్య పంతులుగారొచ్చి బుచ్చన్న కాపుతో సత్తిశెట్టిగారు చెప్పిన మాటలుచెప్పి, అంతక్రితమే వెళ్ళిపోయారు. బుచ్చన్న కాపు కేమీతోచక ఏ వెంకన్నావధాన్లు గారినైనా అడిగి చూదామని వెంకన్నావధాన్లు గారింటికి బయల్దేరి వెళ్ళాడు. వెంకన్నావధాన్లు గారండీ! అని పిలిచాడు కాపు. ఎవరు వారు! అంటూ తలుపు తీసుకొని బైటకొచ్చా రవధాన్లుగారు.

దణ్ణం పెట్టి నిలబడ్డాడు బుచ్చన్న కాపు.

ఏమోయ్! కాపూ! ఇల్లా వచ్చావు! అన్నా రవధాన్లుగారు.

తమతో కొంచెం మాట్లాడాలని వచ్చానండి!

ఏమి మాట్లాడాలి! ఏమిటో చెప్పు!

నేను సత్తిశెట్టి గారికి బాకీఉండే వాడు దావా చేసిన విషయం మీ రెరుగుదురు కదా! అండీ! ఓ వారం రోజుల్లో సొమ్మీయకపోతే, భూమి జప్తు చేయిస్తామని వెంకట్రామయ్య పంతులు గారిద్వారా కబురంపారండి.

అయితే ఏమంటావు?

న న్నీ ఆపదలోంచి కాపాడమని మీ పాదాలట్టుకోవాని కొచ్చానండి! మళ్ళీ మీ సొమ్ము, మీదటికి పంటలు పండగానే తీర్చేసుకుంటానండి! అని దైన్యంతో చెప్పాడు.

అయితే యిప్పుడు నీకు సొమ్ము అప్పు కావాలంటున్నావన్న మాట!


చిత్తమండి.

కాపూ! నీవు చాలా పెద్దమనిషివు. వేరువానికి నోరు రావటం లేదు. ఏం చెయ్యను, ఇప్పుడు నా దగ్గ రొక్క రాగిపైసయినా లేక యింట్లో నానా బాధలు పడుతున్నాను. అదీ ఎల్లా ఉన్నా ఇవొకరి కిచ్చేకాలం పుచ్చుకొనే కాలమూనా!

అల్లాక్కాదండి బాబూ! ఎల్లాగైనా మీరు నన్ను రక్షించాలి, అని కాళ్ళా వేళ్ళా బడ్డాడు కాపు.

అయితే ఎంత కావాలి!

(మిగతా 22 వ పేజీలో)



ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘాధ్యక్షుని సంచార కార్యక్రమం

జమీందారీ విచారణ కమిటీ నివేదికనుగూర్చి రైతు లవలంబించవలసిన కార్యవిధానము, ఆందోళన, మున్నగు విషయములపై ప్రచారము చేయుటకు ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షులైన శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి గారు ఆంధ్రదేశ మంతటా, ఈ క్రింది కార్యక్రమం ప్రకారం సంచారము చేయ నున్నారు. ఆ యా జిల్లా, తాలూకా, గ్రామ రైతుసంఘములు వారికి తోడ్పడవలెనని కోరుచున్నాను.

డిసెంబరు

27, 28 :	పశ్చిమ గోదావరి జిల్లా
29, 30, 31 :	దక్షిణ విశాఖపట్నం జిల్లా

జనవరి

1, 2, 3 :	ఉత్తర విశాఖపట్నం జిల్లా
4 :	దక్షిణ విశాఖపట్నం జిల్లా
6 :	తూర్పు గోదావరి జిల్లా
7 :	పశ్చిమ గోదావరి జిల్లా
8, 9 :	కృష్ణా జిల్లా
10, 11, 12, 13, 14, 15 :	నెల్లూరు జిల్లా
16, 17, 18 :	చెంగల్పట్టు జిల్లా
19, 20 :	పశ్చిమగోదావరి జిల్లా

చలసాని వాసుదేవరావు

కార్యదర్శి, ఆం. రా. రైతుసంఘం

రైతు మహాసభలు

జనవరి నెల

2 వ తేదీ: పర్లాకిమిడిలో ఉత్తర విశాఖ జిల్లా జమీన్ రైతు మహాసభ

4 .. చోడవరంలో దక్షిణ విశాఖ జిల్లా జమీన్ రైతు మహాసభ

6 .. పిఠాపురంలో తూ.గో. జిల్లా జమీన్ రైతు మహాసభ

7 .. చింతలపూడిలో ప.గో. జిల్లా జమీన్ రైతు మహాసభ

8 .. తిరువూరులో కృష్ణా జిల్లా జమీన్ రైతు మహాసభ

9 .. బెజవాడలో ఆంధ్ర దేశ యీనాం రైతుల మహాసభ

11 .. సూళూరు పేటలో నెల్లూరు జిల్లా జమీన్ రైతు మహాసభ

13 .. రామకృష్ణరాజు పేటలో చిత్తూరు జిల్లా రైతు మహాసభ

జరుపుటకు ఆంధ్ర రాష్ట్ర జమీన్ రయితు సంఘంవారు నిర్ణయించినారు. కావున, ఆ యా సభలు జయప్రదంగా జరుగునట్లు రైతు లెల్లరు తోడ్పడ గోరెదను.

కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి

ఆం. రా. రైతు సంఘ అధ్యక్షుడు.

భూస్వాములకా, పేదరైతులకా రెమిషన్?

పూళ్ళ గ్రామ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ వర్ధినీడి చిన సుబ్బారావుగారిట్లు వ్రాస్తున్నారు. ఈ మధ్య నవంబరు 25, 26 తేదీలలో వచ్చిన తుపానువల్ల నష్టపడిన వారెవరో, ఎవరు రిమీషన్ కోరాలో రెండవపంటకు నీరు ఎవరు కోరాలో, తెలియకుండావుంది. అసలు తుపానువల్ల నష్టపోయినది పొలము కౌలుకు పుచ్చుకొని నాగలి చేతబట్టి రాత్రియనక పగలనక యెండయనక వానయనక, కష్టపడు పేదరైతులు మాత్రమే. కాని, యీ సంవత్సరంలో రెమిషన్లు, రెండవ పంటకు నీరు, కోరేది భాగ్యవంతులైన భూస్వాములు. వీరికి నిజముగా నష్టమువచ్చినదా యని ఆలోచించగా ధాన్యము తడిసినందువల్ల బస్తా 1కి రు 0-8-0 లేక రు 1-0-0 కంటె ఎక్కువ నష్టముయుండదు. యింతమాత్రమునకే వీరు నష్టపోయినట్లయితే, యిక వ్యవసాయం చేసిన పేదరైతు సంగతి ఆ భగవంతునికే తెలియవలెను. పోనీ యీభాగ్యవంతులైన భూస్వాములకునష్టము వచ్చినట్లు గవర్నమెంటుదగ్గర మొరబెట్టుకొని రిమిషన్ తెచ్చుకోవచ్చును. వద్దనువారెవరు? కాని వీరు మాత్రము పొలముచేసిన పేదరైతుకు సాయము చేయనక్కరలేదా? కాని ఏమాత్రమూసాయముచేయుటలేదు. పోనీసాయం చేయకపోతేమానె రెండురోజులకు నూర్చే కుప్ప యిప్పట్లో ఆరవేయుట, తిరగవేయుట, బోర్ల వేయుటలో వారమురోజులు పట్టుచున్నది. మీదు మిక్కిలినూర్చి కళ్ళములో రాసిపోసి మీధాన్యం మీయింటికి చేర్చుతానని చెపుతూవుంటే "కుదరదు, కళ్ళములో వారమురోజులు ఆరాలి; తడి వడ్లు పనికిరావు" అని పేచి. ఒక వారముకూలి చెడినది గాక ఇంకొకవారము ఆరబోసిన వాటి వద్ద కాపలా. ఇన్ని యిబ్బందులుపడి; యింత చేస్తే, పొడివడ్లు మాత్రము భూకామందు వేసట! ఎల్లకాలము కష్టబడి పండించినవారికి పొడిగింజ వకటియైన తినుటకు అర్హతలేదు కాబోలు! యీ సందర్భములో గవర్నమెంటువారు భాగ్యవంతులైన భూస్వాములకు రిమిషన్‌లు ఇచ్చే దాని కంటె అదబ్బు స్వయముగా పొలము దున్ని వ్యవసాయముచేయు పేదరైతుకుఇచ్చినచో చాల బాగుండును.

ఇక రెండవపంటగలవారు య 10, య 12 లు లోపు భూమిగలవారు, వీరు తమ చెక్కలను స్వయముగా చేసుకొనువారు. యీసంవత్సరము మొదటి ఆకులు తుపానులు తినివేయుటవల్ల య 10లకు రావలసిన ఆకు య 6 లకు వచ్చుటయు, ఊడ్చినవెంటనే వర్షములేక కాపు యెండలు కాయుటవల్ల పూడ్చినది చచ్చిపోగా తిరిగి రెండు మూడు పర్యాయములు పూడ్చుటయు, జరిగినది. మీదుమిక్కిలి మొన్న వచ్చిన తుపాను పీడితులనుకు గురియై పేదరైతులు ఆత్రపడుచుండగా, గవర్నమెంటువారు భాగ్యవంతులగు భూకామందులకు రిమిషన్లు, రెండవ పంటకు నీరు, యిచ్చి పేదరైతులకు యివ్వక పోవుట శోచనీయము. అదిగాక ప్రతియేట రెండు పంటలు పండించుకొనువారికి యీ సంవత్సరం మామూలుగా యిచ్చే సాగులోనే తగ్గించి, ఎప్పుడూ రెండవపంటపడుగనివారున్నూ తుపాను వల్ల నష్టపోయినవారున్నూ అయిన పేదరైతులకు, రిమిషన్లు యివ్వకపోతేమానే, రెండవ పంటకు నీరు యిచ్చుట ప్రభుత్వమువారి కనీస ధర్మమైయున్నది.

దివితాలూకా రైతుసంఘము.

20-12-38 తారీకున చల్లపల్లి ట్రావిలర్సు బంగాళాలో రైతుసంఘముయొక్క జనరల్‌బాడీ కాకర్ల చంద్రశేఖరరావుగారి అధ్యక్షత క్రింద సమావేశమై యీ క్రింది తీర్మానములు గావించెను.

1. తుపానువల్ల పూర్తిగా నష్టపడిపోయిన సముద్రప్రాంత గ్రామాదులలోని రైతులకు, కాజ పిర్కాలోని ఎండకుదురు, రాచపల్లిపాలెం రైతులకు, గృహవసతియును, వారికి పూర్తి శిస్తు రిమిషను, యిచ్చి యీసంవత్సరమునకు వారికి తినుటకు తిండిలేదు కాబట్టి ఎక్కువ వాయిదాల మీద తక్కువవడ్డీరేటుతో తీర్పు ఏర్పాటుమీద ప్రభుత్వమువారు ఋణములిచ్చి, సదరు రైతుల నుద్ధరించగలందులకు ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచు తీర్మానించటమైనది.

తాలూకా మొత్తంలో మాగాణి పంటకు ఎకరానికి సగము తీరువ వసూలు చేయించుటకు మెట్టపైర్లకు పూర్తి రిమీషను యిప్పించుటకూ, జమీంవారీ ఏరియాలోకూడా మెట్టపైర్లకు పూర్తి రిమీషను యిప్పించవలసినదిగా ప్రభుత్వము వారిని, జమీందారుగారిని కోరుచు యీ సభవారు తీర్మానించటమైనది.

సదరు తాలూకాలోగల బొర్లపూడి, పెదపూడి కూచిపూడి, ఎద్దనపూడి, వేములమడ, వగైరా గ్రామాదులలోని మెట్టభూములలో సదరు రైతులు పనుపువేసి నీటి తీరువ నిస్తు చెల్లించుచున్నారు. కాని యీ సంవత్సరము గాలివానచే ఆకులోట అన్నియు నష్టమైనవి. కాబట్టి నీటితీరువ, మెశిస్తు రెండింటికిని పూర్తి రిమీషను యిప్పింపవలసినదిగా ప్రభుత్వమువారిని, జమీందారుగారిని యీసభవారు కోరుచున్నారు.

2. మాజేరుగ్రామ రైతులను జమీందారు గారు అనేకవిధములైన దౌర్జన్యములు అనగా సాముదాయకభూములు, చెరువులు, ఆక్రమించుకొని నష్టములపాలు చేయుచున్నారు. గాన వారి దౌర్జన్యను ఖండించుచు సదరు విషయమై ప్రభుత్వమువారు తప్పక దర్యాప్తుచేసి రైతుల నుద్ధరించెదరని ఈసభవారు ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానించటమైనది.

3. ఆయిలంపులోని ఉల్లిపాలెం శివారు మతాల తిప్ప అను గ్రామమునుండి ఆటుగుల్లల మోదవరకు సముద్రమువెంట కట్టను వేయించి ఉప్పునీరు రాకుండచేసి రైతుల నుద్ధరించెదరని ప్రభుత్వమువారిని కోరటమైనది.

దివిసీమలో మండపాకలవద్దకు వచ్చిన రత్నకోడు అను కాలువను సముద్రములో కలియునట్లు చేసిన చాల రివెన్యూ పెరుగుటకు అవకాశము గలిగి రైతులపంటలు వగైరా సౌకర్యములు గల్గును గాన సదరు కాల్వను త్రవ్వించి దివి సీమలో మునుగుచే బాధపడు రైతుల నుద్ధరింతురని జిల్లా కలెక్టరుగారిని కోరుచు తీర్మానించటమైనది.

దివి సీమలోని మండపాకలనుంచి గొల్లపాలెం వగైరా గ్రామములవరకు లోగడ డిస్ట్రిక్టు బోర్డువారిచే వేయబడిన రోడ్డునుపూర్తి చేయించవలసినదని కోరుచు ఈసభవారు తీర్మానించటమైనది.

4. జమీందారీ యంక్వైరీ రిపోర్టును ఎస్టేటు లాంటు రివెన్యూ బిల్లును తయారుచేయుటలో తగిన శ్రద్ధతో పనిచేసిన శ్రీ ఆంధ్రకేసరిటంగుటూరి ప్రకాశం పంతులుగారికి యితర సభ్యులకున్నూ దివి తాలూకా రైతు సంఘమువారు హృదయపూర్వక అభినందనముల నర్పించుచు సదరు బిల్లుకి ఆంధ్రరాష్ట్ర రైతు సంఘమువారి సూచనలు చేర్పించి త్వరలో చట్టముగా జనవరిలో తయారు చేయించవలసినదిగా ఈసభవారు తీర్మానించటమైనది.

5. బొబ్బర్లంక గ్రామమునకు సంబంధించిన కృష్ణలంకలు విరిగి నదీగాత్రమైనను శిస్తువసూలు చేయుచూ తేలిన లంకలు గవర్నమెంటు వారిచే వేలం వేయించుచూ పన్ను వసూలు చేసుకొని శిస్తుకట్టే రైతులకు వారి భూములివ్వక పోవుటయేగాక అన్యాయ శిస్తు కూడ వసూలుచేసి రైతుల పీడించుట చాల అన్యాయమని ప్రభుత్వము వారికి విన్నవించుకొనుచు సదరుభూములు తిరిగి యిప్పించి సక్రమమవుశ్న వసూలు చేయించి రైతుల నుద్ధరించెదరని ప్రభుత్వము వారిని కోరుచూ ఈసభవారు తీర్మానించడమైనది.

యీతాలూకాలోని మట్టిరోడ్లను రాతిరోడ్లుగా మార్పించి రహదారీ సౌఖ్యములేని ఈతాలూకా నుద్ధరింతురని డిస్ట్రిక్టుబోర్డువారిని కోరడమైనది.

గుత్తికొండ కోదండరామయ్య,

ప్రధాన కార్యదర్శి.

చల్లపల్లి ఎస్టేటు దురంతాలు.

దివి తాలూకా రైతు సంఘాధ్యక్షులైన శ్రీ కాకర్ల చంద్రశేఖరరావుగారు, కార్యదర్శి శ్రీ గుత్తికొండ కోదండరామయ్య గార్లు యీ విధముగా వ్రాయుచున్నారు:

1. మాజేరు గ్రామ కాపురస్థుడయిన తక్కెళ్ళపల్లి మహలక్ష్మయ్య అనే చాకలివానికి చల్లపల్లి జమీందారుగారి దొడ్డికి సరిహద్దులో ఇంటిస్థలం గలదు. ఆస్థలములో రాజాగారి గోవధర్మశాల, పాక వేయుటకు రాజాగారి నౌకర్లు గుంజలు పాతుచుండగా, ఇది ఎల్లా అన్యాయమని

(మిగతా 18 వ పేజీలో)



బెంగాల్ రైతు సభ.

మునగాలలో జమీందారీ దుండగాలు మితిమీరాయి

కామ్రేడ్ నండూరి ప్రసాదరావు

మునగాల ఎస్టేటు వ్యవహారాల విషయమై శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఇటీవల ఒక కాంగ్రెసు ప్రముఖునితో చర్చిస్తూ, రైతుల ఆందోళనకు జిల్లా కాంగ్రెసు కమిటీయే కారణమనీ, రైతులు సత్యాగ్రహానికి పాల్పడుతున్నారనీ, పోలీసులు లా-ఆర్డర్ల పేరిట జోక్యం కల్గించుకోవచ్చుననీ, అన్నట్లు తెలుస్తుంది. ఏ అభిప్రాయంతో కాళేశ్వరరావుగారు ఆమాటలన్నా ఈనాటి పరిస్థితులు సరిగ్గా పంతులుగారు చెప్పినట్లే ఉన్నాయి. ప్రజలెప్పుడు బాధలనుభవిస్తూ ఉంటారో అప్పుడనే కాంగ్రెసు కృషిజేయాలి. వారి పోరాటాలకి నాయకత్వం వహించాలి; ప్రజల హక్కులను నిలబెట్టి దౌర్జన్యాన్ని, అక్రమాన్ని రూపుమాపాలి. మునగాల ఎస్టేటు వ్యవహారాలలో పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘము జేసింది సరీగ్గా ఇదే. ప్రజల కష్టాల్ని విచారించారు. అన్ని అక్రమాలు, దౌర్జన్యాలు చేయుటకు ఎస్టేటువారికి అధికారం లేదనీ, ప్రజలు స్వశక్తిని తెలుసుకొని దౌర్జన్య పరిపాలనను ఎదుర్కొంటానికి ఏకంగావాలని, చాటి జెప్పారు. కాంగ్రెసు ప్రచారకుల్ని పంపి ప్రజలలో చైతన్యాన్ని కల్గించారు. ఇప్పుడు ప్రజలు, జమీందారుకు మధ్య జరుగుతున్న సంఘర్షణలో న్యాయము, ధర్మము గల ప్రజలపక్షము వహించి వారిపోరాటానికి చేయూత నిచ్చారు. ఇందులకై ప॥ కృ॥ కాంగ్రెసుసంఘాన్ని, ప్రత్యేకంగా సంఘాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులగు పేట బాపయ్య, కాకాని వెంకటరత్నంగార్లను, కాట్రగడ్డ వెంకటనారాయణరావు, యం. యల్. ఏ., గార్ని ఎంతయు అభినందించవలసియున్నది.

రైతుల కృత నిశ్చయం.

పంతులుగారన్నట్లు ప్రజలు సత్యాగ్రహానికి తయారు కావలసివచ్చుట తప్పనిసరియైనది. ఎస్టేటు పరిపాలన సక్రమ పంథా నవలంబించునేమో యను ఆశలు నిరాశలు కాగా, ప్రభుత్వం జోక్యం కల్గించుకొని, పరిస్థితులను చక్కబర్చునని ఎదురుచూచి, హతాశులు కాగా జమీందారీ పక్షీయులే కాంగ్రెసు వ్యవహారాలలో జోక్యం కల్గించుకొనుటవల్ల మరింత అనుమానపడి ప్రజలు తమకష్టాలను పోగొట్టుకొనుటకై తమశక్తి మీదనే ఆధారపడి, ఇతర ప్రజాసానుభూతితో కృషి జేయ ప్రారంభించారు. వేరు వుపాయం గానక, అడియాసలకు పోక, గత్యంతరం లేక, వారు జమీందారీ దౌర్జన్యాలను ఎదుర్కొంటానికై ధైర్యంగానిలబడ్డారు. ప్రజలందరూ కాంగ్రెసులో సభ్యులుగా జేరారు. తమ జమీన్ రైతు సంఘాన్ని ఏర్పర్చుకొన్నారు. ఒక నిర్ణీత కార్యక్రమాన్ని ఏర్పర్చుకొని జమీందారీ దౌర్జన్యాలను రూపుమాపటానికై కృత నిశ్చయులైనారు. అంత చైతన్యం పొందిన ప్రజాసామాన్యం యొక్క ఉద్యమంలో పాల్గొనక ఏ కాంగ్రెసువాది ఊరకుండగలడు? ఏ కాంగ్రెసువాది ప్రస్తుత రాజ్యాంగ నిర్మాణంలోనే తప్పులు తడకయైన ప్రస్తుతపు ఎస్టేట్సులాండు అక్టు రెంటు రికవరీ అక్టు మొ॥ చట్టాల మూలకంగానే రైతుల బాధలన్నీ తీరుననీ, జమీందారీ విధానం అంతరించుననీ చెప్పగలడు? ఏ కాంగ్రెసువాది ప్రజా ఉద్యమాన్ని పెంపొందించక కోర్టులచుట్టూ ప్రభుత్వోద్యోగుల చుట్టూ తిర్గుతూ స్వాతంత్ర్యోద్యమాన్ని ముందుకు తీసుకు పోగలడు? కాబట్టే ప్రజలు జర్పుతూవున్న పోరాటానికి ప॥ కృ॥ జిల్లా కాంగ్రెసుసంఘం తక్షణం చేయూతనిచ్చింది. ఈవిధంగా ప్రజావుద్యమాలకు నాయకత్వం వహించి, ఈ ఉద్యమాలకు జాతీయోద్యమంతో ముడిపెట్టి, కాంగ్రెసును నిజమైన ప్రజాప్రతినిధి సంస్థగా జేయగల్గింది. కాబట్టి, ప్రజలకు తప్పనిసరిగా అవలంబించవలసిన పోరాట పద్ధతులకు కాంగ్రెసు సంఘం బలమిచ్చి, సక్రమ పద్ధతులపై ఆ పోరాట కార్యక్రమాన్ని సాగిస్తూవుంది.

అక్రమ పరిపాలన

కాబట్టి, ప్రజలు తప్పనిసరిగా పోరాటానికి దిగుటకు కాంగ్రెసు సంఘం జోక్యం కల్గించుకొని ప్రజాపోరాటానికి నాయకత్వం వహించుటకు; జమీందారీ దౌర్జన్యాలు అక్రమ పరిపాలన, ప్రభుత్వ ఉదాసీనత, ముఖ్య కారణాలు. "మునగాల జమీందారుగారి పరిపాలనలో అనేక అక్రమాలు, దౌర్జన్యాలు ఉన్నవి." అను అర్థమిచ్చునటుల పట్టాభిగారు ప్రధాని రాజాజీకి వ్రాసినట్లు వినికిడి. రాష్ట్రకాంగ్రెసు ప్రధానకార్యదర్శి బ్రహ్మయ్యగారే ఎస్టేటుపరిపాలనలో అనేక అక్రమాలు ఉన్నాయని ఒకప్పుడు స్టేటుమెంటు యిచ్చియున్నారు. ఒకప్పుడు జిల్లాకలెక్టరుగారి సమక్షాన 4000 మంది రైతులు తమ కష్టాల్నిగూర్చి మొరపెట్టుకొని మెమోరాండము దాఖలుచేసుకోగా, రైతులు చెప్పుకున్నదానిని తాను విశ్వసించినట్లు కలెక్టరుగారే అన్నారు. పదేపదే ప్రచురింపబడ్డ పత్రికా ప్రకటనలనుబట్టి, ప॥ కృ॥ జిల్లా కాంగ్రెసు విచారణసంఘం రిపోర్టునుబట్టి, ఈ అక్రమ పరిపాలననుగూర్చి కొంతవరకు తెలుసుకోవచ్చు. ఒకసారి పట్టాభిగారి సమక్షాన కృష్ణాజిల్లా రైతుసంఘాధ్యక్షులగు కామినేని వెంకటప్పయ్యగారు మునగాల రాజాగార్ని "మీ ఎస్టేటు పరిపాలనలో అనేక అక్రమాలు జరుగుతూవున్నవి. లేదని మీరు అనగలరా" అని సవాలుచేయగా, రాజాగారు సమాధానమీయలేకపోయారు. పోనీ, గతించినది మర్చిపోవచ్చు ప్రస్తుతం స్థితిగతులలో మార్పులేమైనా కల్గినాయా అంటే మార్పులేమి కల్గకపోగా అక్రమాలు మితిమీరినాయి. ఉదాహరణకు ఒకటి, రెండు జమీందారీ దౌర్జన్యాలగూర్చి విన్నవిస్తాను.

తప్పు లెక్కలు, తప్పు వివరాలు.

సన 1344 లో క్రొత్తపట్టాలు రిజిష్టరు కాబడ్డాయి. పాతపట్టాలలో లేని కొత్తషరతులు వీటిలో జేర్చబడ్డాయి. చెట్లుకూడా కొత్తవి, లేనివిజేర్చబడ్డాయి. లాండు అక్టుకు విరుద్ధమైన షరతులుకూడా జేర్చబడ్డాయి. అజ్ఞానులు, భీతులగు రైతులు ముచ్చిలికాలను వ్రాసియిచ్చిరే కాని, ఆ పట్టాలింతవరకు అనేకమంది రైతులకు జారీ కాబడలేదు. కాని, ఆపట్టా ప్రకారమైనా కొన్ని నిబంధనలకు లోబడి రైతులకు రిమీషన్ హక్కు వున్నది. నిరుటి వేసంగి సాగులు నీరులేక కాలేదు. పట్టాషరతుల ప్రకారం రిమీషన్ హక్కున్నది. కాని ఎస్టేటువారు వేసంగి శిస్తులనుకూడా డిమెండులలో జేర్చి జప్తులు ప్రారంభించారు. రైతులు ముందుగనే మేల్కొని, ఎస్టేటువారిని లెక్కల నడిగారు. కలెక్టరుగారు ఈకోర్కె న్యాయమైనదేనని అంగీకరించి, స్వయంగా లెక్కల నిప్పిస్తామన్నారు. కాని ఎస్టేటువారు లెక్కల వివరాలను చెప్పుటకు నిరాకరించారు. పిడుగుకీ, బియ్యానికీ ఒకటే మంత్రం అన్నట్లు రైతులు భూమివిస్తీర్ణం, సాగుబడి లెక్కలు, శిస్తు వివరాలు మొ॥ అడిగితే ఎస్టేటువారు సన 1344 లో అనగా 5 సం॥ల క్రింద రిజిష్టరు కాబడి ఇంతవరకు జారీకాబడనటువంటి పట్టాల నిచ్చుటకు సిద్ధమైనారు. రైతులా పట్టాలను తీసుకొనుటకు నిరాకరించారు. రైతుల అభ్యంతరం న్యాయమైనదేనని లెక్కల నిప్పించుటకై వచ్చిన తాశీల్దారుగారున్నూ అంగీకరించారు. ఈ విధంగా ఎస్టేటుల్యాండు అక్టు సె. 50 ప్రకారం రైతులకున్న హక్కునుకూడా ఎస్టేటువారు నిరాకరించి జప్తులు ప్రారంభించారు.

జమీందారీ దుండగాలు

రైతులు దౌర్జన్యాలు చేస్తారనే పుకారులు పుట్టించి, పోలీసుల సహాయాన్ని పొందారు. రైతు ఇంట్లో లేని సమయంజూసి ఇంటిపై బడటం, తలుపులు ఊడదీసి వీధిలో పడవెయ్యటం, డిమెండు నోటీసునైనా ఇవ్వకుండా ఆస్తిని జప్తుచెయ్యటం, ఇల్లూ, వాకిలీ, అన్నీ వుంటే చేలో డిమెండునోటీసుకట్టి వచ్చామనటం, ఇంట్లోవున్న స్త్రీలను బెదరించి డిమెండు మొత్తాన్ని వసూలుచేయటం సాగించారు. ఇచ్చిన డిమెండు నోటీసుల్ని తిరిగి లాక్కొనటం, ప్రొటెస్టుమీద చెల్లించినటుల వ్రాసుకొనుటకు నిరాకరించటం, స్త్రీల ఆభరణాలన్ని జప్తుచెయ్యటం మొ॥ అక్రమాలెన్నిటినో ఇదివరకు పత్రికలలో ప్రకటించుటవల్ల తిరిగి చెప్పుట చర్వితచర్వణం. కాని, ఎన్ని జప్తులుజరిగినా, ఎస్టేటువారు ఎంతహంగామచేసినా, రైతులు బెదరిపోలేదు, దౌర్జన్యానికి పూనుకోలేదు, కోర్టుకెక్కి రగడ పెట్టుదామనిగాని, అందువల్ల న్యాయం కల్గుతుందనిగాని ఆశించలేదు. తమకు హక్కున్నదని, న్యాయమనితోచి జమీందారుది అక్రమమని నమ్మి సాగుకాని రెండవ కారు శిస్తునిస్తానికి నిరాకరించారు.

కూలీల అగచాట్లు

రెండవది నడిగూడెమునకు 3 మైళ్ళ దూరమున నున్న కలకోవగ్రామంలో ఎస్టేటువారి స్వంతకమతం భూమి 22 ఎకరములు ఉన్నది. ఎస్టేటు సేరీదారుడగు రాములుగారు రైతులిచ్చు కూలిని ఇచ్చెదనని ఒప్పించి 72 రు ఆడకూలీలచే 14 రోజులలో కోతకోయించెను. కోతలు పూర్తి అయిన పిమ్మట ఈ ఆడకూలీలందరు 3 మైళ్ళు నడచి దివాణానికిపోయి, కూలియడుగగా ఎ 1 కి రైతులిచ్చు 4 కుండల చొ॥ ఇచ్చు కూలికి బదులు 3 కుండల చొ॥ ఇచ్చెదమన్నారు. కూలీలు ఆతగ్గింపు కూలిని తీసుకొనుటకు నిరాకరించి, తిర్గి ఆశతోమరునాడు వెళ్ళినారు. కూలీల పట్టుదలకు ఎస్టేటువారు ఆగ్రహం చెంది, తాము ఇచ్చే ముక్కవడ్లు 2½ కుండల చొ॥ తీసుకొని వెళ్ళితే సరే, లేదా కోటకు దణ్ణంపెట్టి పోవలసిందని బెదరించారు. కూలీలుతమకు ప్రారంభంలో ఇస్తామని వాగ్దానంచేసినట్టి, రైతులు ఇస్తున్నట్టి న్యాయంగా రావలసినట్టి 4 కుండల కూలి ధాన్యం ఇస్తేనే తీసుకుంటాము; లేదా మేము ఎస్టేటు

(మిగతా 17 వ పేజీలో)

"మిత్రుల నుండి మమ్ము రక్షించండి."

కాంగ్రెసు పెద్దలకు సంస్థాన ప్రజల మనవి

తిరువాన్కూరు స్టేట్ కౌన్సిలులో కాంగ్రెసు పార్టీ డిప్యూటీ లీడర్ అయిన శ్రీ. పి. బాలకృష్ణ తాంపీ, బి. ఏ. బి. యల్. గారు ఈ దిగువ ప్రకటన చేశారు.

"తిరువాన్కూరు ప్రజలు శాంతియుతంగా, అహింసాత్మకంగా బాధ్యతాయుత ప్రభుత్వం కోసం సాగిస్తున్న పోరాటం స్టేట్ కాంగ్రెసులో మూర్తీభవించి ఉంది.

"ఒకవైపు నుండి విరోధులు, మరోవైపు నుండి ఆప్తులవలె వర్తించేవారు. ఎంతో దుష్ప్రచారాన్ని సాగిస్తున్నారు. అయినా తిరువాన్కూరు ప్రజల పోరాటం సన్నగిలకాలదని నేను నొక్కి వక్కాణిస్తున్నాను. తిరువాన్కూరును గూర్చి డాక్టరు పట్టాభిగారు పత్రికలలో వ్రాసిన వ్యాసం ప్రతివాడినీ కోపోద్దీపితుని చేస్తుంది. ఒక సంస్థానంలో ప్రజా సానుభూతిని చూరగొన్న ఒక మహోద్యమానికి యిల్లా అజ్ఞాపించడానికి డాక్టరు పట్టాభిగారికేమి అధికారమున్నది? ఈ సంస్థాన వ్యవహారాలు తనకేమైన బాగుగా తెలుసుననియా? లేక సర్. సి. పి. గారియెడల ఆయనకున్న వ్యక్తిగత అభిమానము సదసద్వివేకములను మరపించిందా?

తిరువాన్కూరు సమస్యలను మాకు కరతలామలకమొనరించినందుకు డాక్టరు పట్టాభిగారికెంతో కృతజ్ఞులము. సర్ సి. పి. గారు తమ పదవిని వదిలిపోవాలని మేము కోరుతున్నామన్న మాట నిజమే నని అంగీకరిస్తాం. అయితే ఇది, బాధ్యతాయుత ప్రభుత్వం కోసం సాగించే పోరాటానికెల్లా వ్యతిరేకమయిందని పట్టాభిగారి నడుగుతున్నాను. అతిమూత్రవ్యాధితో బాధపడేవాడికి వైద్యం చేస్తూ, అతిమూత్రం తగ్గిపోతే రాచపుండుదానిఅంతటఅదే తగ్గిపోతుందని రోగి రాచపుండు జోలికి పోని వైద్యమంటాడా? అతిమూత్ర వ్యాధికి మందిస్తూనే రోగిని బాధపెడుతూన్న రాచపుండు ఆపరేట్ చేయడా? సామెతలకేంగాని సమస్యలకి వద్దాం. ఎప్పటికప్పుడు అనుదినమూ తటస్థపడే రాజకీయ సమస్యలు వ్యక్తుల కంటకుండా ఎల్లాగుంటాయి? వ్యక్తి దూషణ పనికిరాదని నేనూ అంగీకరిస్తాను. దివాన్ పరిపాలన తప్పు అనకూడదా? అతనిని తొలగించమని కోరకూడదా? అది ప్రజల సక్రమమైన హక్కు; అంతే గాదు ప్రజల కర్తవ్యం అంటాను.

ఒకమూల తిరువాన్కూరు నాయకులను ఖైదులో పెట్టుతోంది ప్రభుత్వం. శాసనసభను యీ సంవత్సరారంభం నుండి సమావేశం చేయనేలేదు. యీ మధ్యకాలంలో దివాన్ సలహాపై మహారాజా రెండు క్రిమినల్ లా రెగ్యులేషన్లు, ఒక ప్రకటన ప్రయోగించాడు. ఇవన్నీ శాసనసభ అనుమతి లేకుండా చేసినవే, సర్ సి. పి. దుష్పరిపాలనను ఖండించి వారిపై నేరములనారోపించిన వారిని విచారణ చేయడానికి ఒక ప్రత్యేక కోర్టు ఏర్పాటుచేస్తూ ఆఖరిసారి ప్రకటన వచ్చింది. నవీన న్యాయశాస్త్రం ఏపాటి తెలిసున్నవాడైనా యీకోర్టు అధికారంచూసి నిర్ఘాంతపోతాడు. దీని తీర్పుపై అప్పీలుకుగాని, దీన్ని మార్పుచేసేందుకుగాని ఏకోర్టుకీ హక్కులేదట. విచారణకై ప్రశ్నలంపవచ్చు. లేకపోతే కమీషనరును పంపవచ్చు. విచారణ బహిరంగంగా జరగవలసిన అవసరమేలేదు. వచ్చే వారంలో జరుగబోయే అఖిల తిరువాన్కూరు స్టేట్ కాంగ్రెసును మెజస్ట్రేటు నిషేధించడం వీటినన్నిటినీ తలదన్నుతోంది.

ఈ క్లిష్టపరిస్థితులలో కుహనా మిత్రులుచేసే ప్రకటనలు, కసాయివానిచేతి కత్తికంటె హానికరములైనవి. పట్టాభి కమ్ముని మాపై ప్రయోగిస్తున్నట్లు మాట్లాడారు. ఈవైఖరి మహాత్మునికి స్టేట్ కాంగ్రెసుకీ కూడ చాలా హానికరమైనది. దివాన్పై వ్యక్తిగత ఆరోపణలని ఉపసంహరించుకుంటే బాధ్యతాయుత ప్రభుత్వానికై సాగించే పోరాటానికి బలం ఎక్కువ వస్తుందనీ, యీ పెద్ద ప్రజాపోరాటంలో దౌర్జన్యము రాకుండా అప్రమత్తులై వుండాలనీ మహాత్ముడు సలహాయిచ్చాడు. బాధ్యతాయుత ప్రభుత్వమును ప్రధాన విషయము పరిష్కారం గాకుండా, ఒక వ్యక్తికి వ్యతిరేకంగా ఇంత ప్రజాశక్తి వృధాచేయడం మంచిదిగాదని మహాత్ముడి అభిప్రాయం. అంతేగాని, ఎంతటైనా సమష్టిశక్తియున ఒక వ్యక్తికి దూరమయిపోతామనే భయము ఆయనకెప్పుడూ లేదు. కాని పట్టాభిగారు మాత్రము స్టేట్ కాంగ్రెసు చాలా దౌర్జన్యం చేసిందని దాని నాయకులిప్పుడు దారీ తెన్నూ తెలియక అయోమయంలో పడిపోయారనీ బుద్ధులు చెప్పారు.

అనాగరిక ఆఫ్రికాలోని పాపులకు క్రైస్తవ మిషనరీలు బోధించినట్లు, "నిర్మాణ కార్యక్రమానికి తలపడండి" అని పట్టాభిగారన్నారు. వంటచేయమని గాని, కోడిగుడ్లు పొదగమని గాని చెప్పలేదు; ఇంతటితో సరిపెట్టారు. పట్టాభిగారు అఖిలభారత కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యుడు కాబోలు! వీరు హరిపుర తీర్మానాన్ని అక్షరాల ఆచరిస్తే బతుకుతాం. తమ దారిని తాము బాధ్యతాయుత ప్రభుత్వం కోసం సంస్థానాలలో పోట్లాడే ప్రజలకు అడ్డుపుల్లలు వేస్తూ పత్రికలలో వ్యాసాలు రాయమనలేదు హరిపురా తీర్మానం. దక్షిణప్రాంతంలో సంస్థాన ప్రజా పోరాటంలో ఏమీ సంబంధం పెట్టుకొనకపోయినా, అఖిల భారత సంస్థాన ప్రజల మహాసభాధ్యక్షుడనని మీసాలు సవరించుకొంటూ కూచుంటే డాక్టరు పట్టాభికీ మాకూ ఏమీ పేచీ లేదు. ఆయన కటాక్షవీక్షణాలు మాపై వ్యాపింపకుండు చేయుటే మాకు చేయవలసిన సాయమని ఆంధ్ర నాయకునికి మనవి చేయుచున్నాము. అదే పదివేలు."

తిరువాన్కూరు స్టేట్ కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులందరూ ఖైదులో నుంచబడ్డారు, ఎ. నారాయణపిళ్ళెగారు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమింపబడ్డారు. ప్రభుత్వ నిషేధాజ్ఞను లెక్కచేయకుండ స్టేట్ కాంగ్రెసు మహాసభ వట్టియూర్కావు వద్ద 22వ తేదీని జరుగుతుందని ప్రకటించారు. తదనుసారంగా 22 వ తేదీని అధ్యక్షులు ఎ. నారాయణపిళ్ళెగారు త్రివేండ్రం రైలు స్టేషన్లో రైలు దిగగానే చాలమంది వలంటీర్లు ప్రజలు ఆయనకు ఆహ్వానమిచ్చి వట్టియూర్కావుకు బయలుదేరగా పోలీసులు వారి నాటంక పరచారు. అందుచే త్రివేండ్రం రైల్వే మైదానంవద్దనే మహాసభ జరిపి అందీ దిగువ పోరాట కార్యక్రమం ప్రజలకీయబడింది. వట్టియూర్కావు వద్దకూడ వలంటీరు ప్రదర్శనము సాగించి దిగువ తీర్మానములనే ఆమోదించారు.

(1) ప్రభుత్వ ఆజ్ఞలను ఉల్లంఘిస్తూ సభలు, ప్రదర్శనాలు, ఊరేగింపులు జరుపుట (2) నిషిద్ధవాఙ్మయం బహిరంగంగా పంచుట (3) కల్లు పికెటింగు (4) మహారాజా భవనం ఎదుట సత్యాగ్రహం (5) సేవింగ్సు బ్యాంకిలలో డబ్బు తీసివేయుట (6) ప్రభుత్వమునకు చెల్లించవలసిన పన్నులు మొదలగున వన్నియు నిరాకరించుట. దీని నేకగ్రీవంగా మహాసభ ఆమోదించింది.

హైదరాబాద్

హైదరాబాదులో స్టేట్ కాంగ్రెసు తరఫున జరిగే సత్యాగ్రహం గాంధీగారి సలహాపై ఆపుచేయబడింది. మత సంస్థల తరఫున యీ సంస్థానంలో సత్యాగ్రహం సాగుతూన్నంతకాలం స్టేట్కాంగ్రెస్ సత్యాగ్రహాన్ని సాగించవద్దని మహాత్ముని సలహా.

సంస్థానములో రాజకీయ పోరాటంయొక్క రెండు నెలల జీవితంలోనూ, రియాక్షనరీలు ఎంత ప్రయత్నించినా ప్రజలలో మతప్రకోపాన్ని రెచ్చగొట్టలేకపోయారు. ప్రజలలో రాజకీయ చైతన్యం వృద్ధి అయిన కొలదీ, మతసంస్థల పేర జరిగే సత్యాగ్రహం కూడ ఆగిపోయి ప్రజల నందరిని రాజకీయ పోరాటములోకి తీసుకొని వచ్చి యుండేది. మతప్రకోపాన్ని అణచగలిగినది ప్రజలలో రాజకీయ పోరాటము, చైతన్యమే. ఇట్టి స్థితిలో రాజకీయ పోరాటము ఆగిపోవుటచే రియాక్షనరీలు ప్రజలలో మతప్రకోపాన్ని వృద్ధి చేయుట కెక్కువ అవకాశము కలిగింది. ఇంతవరకు విద్యాలయాధికారుల నిరంకుశత్వాన్ని ఎదిరించి పోరాడుతూన్న విద్యార్థులను స్టేట్ కాంగ్రెసు ఆకర్షించింది. ఇప్పుడు రాజకీయ పోరాటము ఆపివేయుటవల్ల యీ విద్యార్థులు మత సంస్థల పలుకుబడిలోకి పోయేటందు కెంతో అవకాశమిచ్చింది.

ఈ రెండు నెలలలోపున స్టేట్కాంగ్రెసు ఉద్యమం గ్రామాలలోకికూడ వ్యాపించింది. మీటింగులపైనున్న నిషేధాజ్ఞను ప్రజలు లెక్కచేయక సమావేశము కాసాగారు. నైజాం ప్రభువుకు అండగానుండే జాగీర్దారుల జాగీరులలోకూడ సత్యాగ్రహము సాగింది. దీనిని అణచడానికి అరబ్బు ఆశ్వికుల నంపింది ప్రభుత్వం. స్టేట్ కాంగ్రెసు సత్యాగ్రహములో అప్పుడే 600 లకు పైగా అరెస్టయారు. బిదార్ జైలులో విచారణ క్రింద నున్న శామ్లాల్ అను సత్యాగ్రహి మరణించాడు. రాజకీయ పోరాటము ఈవిధముగా శక్తివంతమయింది.

ఇంకా ఎక్కువమంది ప్రజల్ని పోరాటంలోకితెచ్చేటట్లు కార్యక్రమాన్ని విశాలమొనర్చి దీనిని మరింత శక్తివంతము చేయడానికి బదులు దీని నాపుచేయుట రాజనీతి కాదు.

రాను రాను మత సంస్థలకు సంబంధించిన ఉద్యమాలు ఆగిపోయి ప్రధాన రాజకీయపోరాటములో కలిసిపోయేవి. కాని గాంధీగారు పీడిత ప్రజా ఉద్యమాన్ని ఆపివేయమని సలహా యిచ్చి పుణ్యం కట్టుకున్నారు. స్టేట్ కాంగ్రెసు నాయకులు పోరుబడి ఉద్యమాన్ని ఆపి తమ కర్తవ్యాన్ని వదిలారు.

జమీందారుల పుట్టుపూర్వోత్తరాలు

శ్రీ నంతదారు బలరామయ్య

భారత జాతీయతకే ప్రతిబంధకరమగు యీ జమీందారీ పద్ధతి నామమాత్రాలతో నశిస్తే,గాని రైతులకు నిజమైన విముక్తిలేదు.

జమీందారీ కమిటీ నివేదిక రైతులకష్టాన్ని శాశ్వతంగా తొలగించలేదు,

జమీందారీ రైతు కమిటీ నివేదిక వెలువడింది. మెజారిటీ కమిటీవారు కొన్ని సూచనల్ని చేసారు. మైనారిటీ సభ్యులు కొన్ని సూచనల్ని చేశారు. మీర్జాపురం జమీందారుగారు మిగతా సభ్యుల సూచన లన్నిటికి విరుద్ధంగా అసలు భూమియందు జమీందారే అని, రైతు సాగు చేయు హక్కు మాత్రమే కలిగి వున్నాడనీ, జమీందారుకు శిస్తు హెచ్చించటానికి హక్కు వుందనీ ప్రత్యేక రిపోర్టు యిచ్చారు. అసలు కమిటీవారి సూచనలే విప్లవకరమైనవి కావు. ఏదో ప్రస్తుత రాజ్యాంగంలో రైతులకు సాధ్యమైనంత వరకు సహాయాన్ని శాసన రూపకంగా చేయటానికి మన కాంగ్రెసు మంత్రులు చేసిన్న ప్రయత్నమిది. అంతేకాని అసలు జమీందారీ పద్ధతిని పూర్తిగా నాశనం చేస్తేగాని జమీన్‌రైతుల కష్టాలు శాశ్వతంగా తొలగవు. ప్రకారం కమిటీవారు జమీన్ రైతులు చెల్లించవలసిన శిస్తులు 1802 వ సంవత్సరములో అసలు చేయబడిన పర్మనెంటు సెటిల్‌మెంటుకు ముందు సంవత్సరపు శిస్తులతో సమానంగా వుండాలని సూచించారు. యీ సూచన బాగానే వుంది. అయితే జమీందారు శిస్తు వసూలుచేసే యేజంటుగా వుండాలని అన్నారు. కాని ప్రభుత్వానికి రైతుకుమధ్య యీ యేజంట్లు ప్రస్తుతము అవసరమా లేదా అన్న విషయమే చర్చించలేదు.

ఎప్పుడో 136 సంవత్సరాల క్రితము చేయబడ్డ యీ పర్మనెంట్ సెటిల్‌మెంటు బ్రిటిషువారిచే మన దేశములో కొన్నికొన్ని ప్రాంతాలలో ప్రవేశ పెట్టబడినది. అప్పటి దేశ కాల పరిస్థితులను బ్రిటిషువారికి అనుకూలంగా చేసుకోడానికి మాత్రమే భారతజాతీయతకు, రైతు అభివృద్ధికి భంగకరమగు యీ జమీందారీ పద్ధతి స్థాపించి వీరిద్వారా పర్మనెంటు సెటిల్‌మెంటు చేశారు. 1802 కు పూర్వము బ్రిటిషువారు మనదేశంలో శిస్తువసూలు పని యేటేటా వేలంవేసి పెద్ద పాటదారునకు కొట్టివేస్తూ వుండేవారు. అప్పుడు ఆ పాటదారులు రైతుల నుండి వసూలుచేసిన మొత్తం నిర్ణయింపబడనందున వారు వసూలు చేయగలిగినంత పన్ను రైతుల నుండి గుంజి వారిని పీడిస్తూ వుండేవారు. యీ పద్ధతి సరిగాలేదని తలచి అప్పటి గవర్నర్ జనరల్, లార్డు కారన్‌వాలీస్ యీ పర్మనెంటు రెవెన్యూ సెటిల్‌మెంటు కనిపెట్టాడు. యిది పెట్టడానికి యింకో కారణము కూడా వుంది. అప్పట్లో బ్రిటిషువారి అధికారం మన దేశంలో యింకనూ బాగుగా సుస్థాపితమవలేదు. దేశంలో స్వదేశ సంస్థానాధీశులకు బ్రిటిషువారికి యింకనూ యుద్ధాలు జరుగుతూనే యున్నాయి. వీలుచిక్కినచో యింగ్లీషువారిని పూర్తిగా దేశము నుండి తరిమివేయడానికి కూడా ప్రయత్నించుచున్న రోజులవి. భారత ప్రజలుకూడా బ్రిటిషు వారితో సహకారాన్ని చూపటంలేదు. యిట్టి స్థితిలో విదేశస్తులగు బ్రిటిషువారు మన దేశీయుల సహకారంలేనిదే పన్ను వసూలు చేయటం జయప్రదంగా నిర్వహించలేరని దూరదృష్టిగల కారన్ వాలీస్ కనిపెట్టెను. భారత సామ్రాజ్య స్థాపనా కరమైన కూట రాజనీతియే మరియొక పర్యాయం బ్రిటిష్‌వారికి శరణ్యమైంది. వెంటనే జాతీయవిద్రోహులును, స్వార్థపరులునులగు కొంతమంది హైందవులను చేరదీసి యీ జమీందారీపద్ధతిని సృష్టించారు. 1793 లో కారన్‌వాలీస్, ఆంగ్లేయమంత్రి వర్గముయొక్కయు, యీస్టుయిండియా కంపెనీ కార్యనిర్వాహక వర్గముయొక్కయు ఆమోదమును పొంది. యీ శాశ్వతపన్ను వసూలుపద్ధతిద్వారా జమీందారీపద్ధతికూడా ప్రవేశపెట్టాడు. యీ శాశ్వతపన్ను వసూలుపద్ధతి జమీందారుల మధ్యను ప్రభుత్వముమధ్యను జరిగిన ఒడంబడికయేకాని యీ ఒడంబడికతో రైతుల కెట్టి సంబంధములేదు. యీ శాశ్వతపన్ను వసూలు పద్ధతి మూలమున జమీందారులకు శిస్తువసూలు పని మాత్రం శాశ్వతంగా నిర్ణయించడమైనది. యేటేటా ఎగుడు దిగుడులులేక జమీందారు ప్రభుత్వానికి కట్టవలసిన పేష్కసు నిర్ణయించడమైనది. అయితే రైతులుమాత్రం జమీందారుకు చెల్లించవలసిన శిస్తు అందులో నిర్ణయించబడలేదు. అది అప్పట్లో జమీందారులకరుణాకటాక్షవీక్షణాలకుమాత్రమే వదిలివేయబడింది. దీని మూలాన యీ జమీందారులు బ్రిటిష్‌ప్రభుత్వము ఎడల ఒకవిధ రకానికి చెందిన రాజభక్తిపరులై పరిపాలనా నిర్వహణంలో ప్రభుత్వానికి అండగా నిలిచారు. కోట్లకొలది భారతీయుల స్వాతంత్ర్యాన్ని బ్రిటిషువారు హరించడానికిసహకారం చేశారు. దీని మూలంగా బ్రిటిష్‌వారికి పరాయ దేశంలో పన్ను వసూలు చేయడమూ సులభమార్గమైంది. భారతజాతీయతకు ప్రతిబంధకరమగు యీ జమీందారీ పద్ధతి ఏర్పరచబడింది యిట్టి కుటిల రాజనీతిజ్ఞత బ్రిటిష్‌వారికి క్రొత్త కాదు. అయితే కారన్‌వాలీస్‌యొక్క యీపద్ధతి అప్పటి పరిస్థితులలో బ్రిటిష్‌వారికి సాయపడినా తర్వాత, అనగా బ్రిటిష్ ప్రభుత్వం మనదేశంలో స్థిరపడినపిమ్మట, యీ పద్ధతిమూలంగా భారతదేశ ప్రభుత్వానికి ఆర్థికంగా తీరని నష్టమనియీ పద్ధతిని రద్దుచేస్తే ప్రభుత్వ రాబడి ఎక్కువౌతుందని కొంతమంది ప్రముఖ బ్రిటిష్ చరిత్రకారుల అభిప్రాయం.

యీ విధానం మూలమున భారత ప్రభుత్వానికి కూడా ఆర్థికంగా నష్టమే. అయితే యింతవరకు ప్రభుత్వంవారు యీపద్ధతిని ఎందుకు నశింపజేయలేదు? యిదియే గమనింపతగ్గ విషయం. నశింపజేయక పోవడమే కాకుండా యీ పద్ధతిని బలపర్చడానికి ప్రభుత్వానికి జమీందారులమధ్య కొన్ని యేర్పాట్లు కూడా జరిగాయి. యిందుకు ప్రబలమైన కారణాలున్నవి. రైతులవద్దనుండి తాము యిష్టమువచ్చినట్లు పన్నులు వసూలుచేసి జమీందారులు యథేచ్ఛగా సంచరించుచున్నారు. యీ జమీందారులయొక్కయు, వీరలపరివారముయొక్కయు బాధలు మన రైతులు భరింపలేక తిరుగుబాటుచేసేసమయంలో తిరుగుబాటులు అణచడానికి వీరికి ప్రభుత్వం అండగా నిలిచి జమీందారుల హక్కులను కాపాడుతూంది. యిందుకు ప్రతిఫలంగా జమీందారులు భారత జాతీయ సమరంలో జాతీయవిద్రోహులై బ్రిటిష్ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం చేస్తున్నారు. ఒకవేళ రైతులుశాసన సభలద్వారా తమ హక్కులను నిలబెట్టుకొననికి ప్రయత్నించినా సంపాయిలీచోస్తు మొదలు కొన్ని శాసనసభలద్వారు నిన్న మొన్నటినాకా జమీందార్ల స్వాధీనమేకదా. ధనవంతులైన జమీందారులను సంతృప్తిపరచుటే ప్రభుత్వ ధర్మమైనందున యిక రైతులగతి చూచేవారు లేరు. పోనీ జమీందారులైనా రైతులను పీల్చి పిప్పిచేసి వసూలుచేసిన ఆదాయాన్ని ప్రజోపయోగానికి వెచ్చిస్తున్నారంటే అదీ లేదు. రైతు రక్తం పిండి వసూలుచేసిన యీ ద్రవ్యమంతా యే దర్పే గుఱ్ఱపు పందాలకో విదేశాలలోని యే జూదపు శాలలకో లేక అమెరికా మోటారు కంపెనీలకో, బొంబాయి, మద్రాసు మొదలగు పట్టణాలలోని యే నాట్యకత్తెలకో చేరుచున్నవే కాని పైసాకూడా రైతుకుముట్టడంలేదు. రైతులు అహోరాత్రులు చెమటోడ్చి కష్టించి ఆహారపదార్థాల్ని ఉత్పత్తి చేయుచుండేనేగాని రైతు కుటుంబానికి మాత్రం వేళకు కడుపు నిండు మెతుకులు దొరుకుట దుర్లభమౌతుంది. యీ దినాల్లో పోనీ యీ జమీందారులు గవర్నమెంటుకు చెల్లించు పేష్కసు యేమైనా పెరిగిందాంటే లేదు. రైతు చెల్లించు శిస్తుమాత్రం తొమ్మిది, పది, రెట్లు పెరిగింది.

ఈ జమీందారీ పద్ధతి మన దేశంలో సంవత్సరానికి 54 కోట్లు రూప్యముల పన్నును దిగమ్రింగుచుంది. కొన్ని వేల మంది నీతిహీన, నిర్వ్యాపార జమీందారు లీ సొమ్ముతో ఉన్నతమైన విలాసయుత జీవితము గడుపుచున్నారు. మన భారత దేశం దుర్భర దాస్యముతో పీడింపబడుచున్నపుడు భారత రైతు దుర్భర ఋణభారంలో కృంగి కుమిలిపోతున్న యీ దినాల్లో 54 కోట్లు రూప్యముల యీ నిరర్థక, నిష్ప్రయోజనపు పన్నును రైతులేనిదంగా, ప్రతిఫల శూన్యంగా భరిస్తున్నారో కొంచెం కండ్లు తెరచి చూడండి. ఒక్క మన యీ చెన్నరాజధానిలోనే నాలుగు 274 లక్షల రూప్యములు తమ పేర రైతులవద్దనుండి వసూలు చేసి 50 లక్షలు మాత్రమే చెల్లించి, సాలీనా 224 లక్షలు మన జమీందారు లనుభవించుచున్నారంటే ఎంత దారుణమో, ఎంత అన్యాయమో గమనించండి, కోట్లకొలది కష్టజీవులైన పేద రైతుల నుండి వసూలుచేసిన యీసొమ్మును యే కొలదిమంది జమీందారులో స్వార్థపరులై తమతాతముత్తాతలు కష్టించి ఆర్జించిన ముల్లెవలె అనుభవించుట ఎట్టి న్యాయమూ? పేరే నిజమైన ప్రజాహితులైతే వీరు ఎలక్షన్లలో ఖర్చుపెట్టే ద్రవ్యమైనా తమ రైతుల సదుపాయాలకు వినియోగిస్తే ఎంతైనా మేలుంది. యే ఒక్క సదుపాయము కూడా జమీందారులనుండి పొందక ప్రతిఫల శూన్యంగా రైతు లీ సొమ్మును జమీందారుకు చెల్లించుటకంటె ప్రభుత్వానికి చెల్లిస్తే కొంతైనా లాభం ఉంది. పైగా యీ జమీందార్లు తమ హక్కు నిల్పుకోడానికి బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు అండగా నిలుస్తారేగాని జాతీయ సమరంలో చేరరు.

ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వంవారు రైతులకు ఎన్ని సదుపాయాలు చేసినా రైతుకు ప్రభుత్వానికి మధ్య యీ జమీందారీ ఏజంట్ల పద్ధతి వున్నంతవరకూ రైతులకు జమీందార్లకు సంఘర్షణ తప్పదు. యీ సంఘర్షణ వివాదాలు తీర్చుకోడానికి న్యాయస్థానాల్లో రైతుకు ధనవంతులైన జమీందారుతో సమానంగా న్యాయం జరుగదు. ఎప్పటికయినా రైతులకు తమ సంఘశక్తియే శరణ్యమౌతుంది. కాబట్టి రైతుసోదరులెల్లరును ఐక్యమత్యంతో రైతు హక్కులు కూర్చే యీ జమీందారిపద్ధతి నశిస్తేగాని తమ పూర్తి కష్టాలు తొలగవని ఎలుగెత్తి చాటాలి. పేదలైన రైతులు ధనవంతులైన జమీందారులను నెమ్మోడిని జయించగలరా అను సంశయమునకు తావు లేదు. ఫ్రెంచి, రష్యా విప్లవచరిత్రలను గమనిస్తే మన కీసందేహం నశించగలదు. ఫ్యూడలిజమైన జమీందారులకు ఎంతధనమున్నను, ప్రభుత్వంలో వారి కెంత పలుకుబడి ఉన్న, రైతుల్లో కలిగే చైతన్యానికి సరిపోలవు. కాబట్టి రైతు సోదరులు యేదో ఈ జమీందారీ కమిటీ రిపోర్టు మూలమున మన కష్టాలు తొలగాయని చూచుకోరాదు. ఎన్నికల్లో ఈ బిల్లు ప్యాసవడానికికూడా జమీందారుల ప్రతిఘటన వుండి తీరుతుంది. కాబట్టి రైతు సోదరులెల్లరు పార్టీలు, కులకక్షలు మాని కాంగ్రెసు ప్రభుత్వాన్ని బలపరుస్తూ రైతుసంఘాల ద్వారా ఆందోళన సాగించాలి.

35372 సభ్యత్వ రద్దుకు నిజమైన కారణాలు!

శ్రీ పేట బాపయ్యగారు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధికారులు ఒక కలంపోటుతో పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘము ద్వారా చేరిన 35,372 మంది సభ్యత్వాలను రద్దుచేసారు. ఈ గాథకు సంబంధించిన వివరాలను వెల్లడించవలసిన బాధ్యత జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడనైన నాయందున్నది.

పూర్వగాథ

గత సంవత్సరము రాష్ట్ర కాంగ్రెసు సంఘ సభ్యుల యెన్నికలలో యీ జిల్లాలో జరిగిన బ్యాలటు పెట్టెలు బద్దలుగొట్టుట, పెట్టెలలోని ఓట్లు పెరుగుట, పోటీ లేకుండ యెన్నుకోబడిన 20 ప్రతినిధుల ఎన్నికను రద్దుచేసి తర్వాత రాష్ట్ర సంఘాధికారులు తప్పును సర్దుకొనుట అందరెరిగిన విషయమే. రాష్ట్ర కాంగ్రెసు సంఘ ఎన్నికలలో యీ జిల్లా ప్రతినిధులలో ఎక్కువ మంది పట్టాభి, బ్రహ్మయ్యగార్లతో పోటీచేసిన రంగా, సుందరయ్యగార్లకు ఓటు చేసారు. అది కక్షగా పెట్టుకొని రాష్ట్ర సంఘాధికారులు జిల్లా కాంగ్రెసు ఎన్నికలలో తమ అనుచరులను గెలిపించుటకు విశ్వప్రయత్నాలు చేసినా అధ్యక్ష కార్యదర్శులకు వారి అభ్యర్థులగు కాకుమాను లక్ష్మయ్య, పెదర్ల వెంకట సుబ్బయ్యగార్లు ఓడిపోయారు.

నాటినుండి రాష్ట్రసంఘ అధ్యక్ష, కార్యదర్శులైన పట్టాభి, బ్రహ్మయ్యగార్లు మా జిల్లా కాంగ్రెసు సంఘము అధికారమును గుర్తించినట్లే కాన్పించదు. ఉదాహరణకు బెజవాడ మునిసిపలు ఎన్నికలకు అభ్యర్థుల నియమాధికారము జిల్లాసంఘానిదే అయినా మా నిర్ణయాలకు సంపూర్ణంగా వ్యతిరేకంగా అభ్యర్థులను నిలిపారు.

కుట్ర ప్రారంభం

ఈ యేడాది ప్రాథమిక కాంగ్రెసు సభ్యులను చేర్పించుట ప్రారంభమైనప్పటినుండి జిల్లా సంఘముపై కుట్ర మొదలు. అకస్మాత్తుగా ది 7-8-38 తేదీన రాష్ట్రసంఘ ఆఫీసు నుండి తమకు శ్రీ జయంతిపురం రాజాగారు సభ్యత్వ పుస్తకము లివ్వుటలేదని కంప్లయింటుచేసారని మందలింపు. గత సంవత్సరము యిట్టి ఆక్షేపణే శ్రీ రాజాగారు చేసారు. అపుడు నిజానిజముల విచారించమని కోరాము, కాని విచారణ జరుగలేదు. తర్వాత రాష్ట్రసంఘమువారు నందిగామ తాలూకానుండి నాలుగు యిట్టి ఆక్షేపణలే వచ్చాయని సమాధానమడిగారు. నందిగామ తాలూకావారికి పుస్తకాలు అందుబాటులో వుండుటకు చేసిన యేర్పాటుల గురించి తెలియజేస్తూ యీ ఆరోపణలన్నియు నిరాధారములని ది 17-8-38 తేదీన తెలియజేసాము.

ది 30-8-38 తేదీన రాష్ట్రసంఘమునుండి శ్రీ కొన్నవిత్తుల కుటుంబ సుబ్బారావు, కాకుమాను లక్ష్మయ్యగార్లకూడ తమకు పుస్తకాలివ్వడము లేదని నివేదించారనియు తామే యివ్వవలసివస్తుందనియు హెచ్చరిక వచ్చింది. పై ఆరోపకులు సభ్యులైన బెజవాడ నగర సంఘమునకు 100పుస్తకాలిచ్చామనియు,తమ్ము కావాలని అడుగకయే యిట్టి నిరాధారపు ఆక్షేపణలు చేయుచున్నారనియు, విచారణ జరుపవలసినదనియు 1-9-38 తేదీన రాష్ట్రసంఘానికి వ్రాసాము. అందుపై విచారణ జరుపుటకు 9.9.38 తేదీ వస్తామని రాష్ట్రసంఘ కార్యదర్శి బిందా వియ్యన్నగారు వ్రాసారు కాని రాలేదు.

జిల్లా సంఘములో పుస్తకములు నిల్వవున్నవని 15-9-38 తేదీన రాష్ట్రసంఘానికి తెలియజేసి, మేము యివ్వలేదని కంప్లయింటు చేసినవారి కిచ్చుటకు 400 పుస్తకాలు (10 వేల ఫారాలు) కార్యదర్శిగారికి యిచ్చాము. కాని యీ పుస్తకములు ఎవరెవరి కిచ్చినది మేము తెలియజేయవలసినదని 9-10-38 తేదీనకోరగా 22-10-38 తేదీన పుస్తకములన్నియు పెదర్ల వెంకటసుబ్బయ్యగారికిచ్చామనిమాత్రంవ్రాసారు. చేర్పించిన సభ్యుల సంఖ్యను బట్టిచూస్తే సుమారు 40 వేల ఫారములు, కంప్లెయింటు చేసినారను అనేకమందికిగాక, ఒకే వ్యక్తికిచ్చి వారిచే ఒక మధ్యంతర కార్యాలయం తెరపించి, ఆయనద్వారా జిల్లాలో వివిధవ్యక్తులచేత సభ్యులను చేర్పించినట్లు కాన్పించుతూంది. వారు జమీందారులవద్ద సొమ్ము తీసుకొని, సభ్యుల చేర్పించారని అనేక వదంతు లున్నాయి.

అవక తవకలు

సభ్యులను చేర్పించు గడవు ది 31-10-38 తో సరి. రాష్ట్రసంఘ సర్క్యులర్ ప్రకారం వ్యక్తులు చేర్పించిన సభ్యత్వ ఫారములు 2-11-38 తేదీన, ఆధీనసంఘములు 3-11-38 తేదీన జిల్లా సంఘమునకు చేర్చవలయును.జిల్లా సంఘాలు 5-11-38 తేదీన జిల్లా సంఘమునకు చేర్చవలయును. జిల్లాసంఘాలు 5-11-38 తేదీ తంతిద్వారా జిల్లా సభ్యత్వ సంఖ్యను తెలుపవలెను.

ది 2-11-38 తేదీన రాష్ట్రసంఘము పుస్తకమురిచ్చిన వ్యక్తులెవ్వరూ జిల్లా సంఘకార్యాలయమునకు సభ్యత్వఫారములు చేర్పలేదు. రాష్ట్రసంఘ సర్క్యులర్ ప్రకారం జిల్లా సంఘ కార్యదర్శి ద్వారానే సభ్యత్వఫారములన్నీ రాష్ట్ర సంఘానికి చేరవలయును. కాని రాష్ట్రసంఘమే దాన్ని గౌరవించలేదు.

ది 3-11-38 వ తేదీన వ్యక్తు లెవరయిన రాష్ట్రసంఘమునకు మాజిల్లానుండి సభ్యత్వఫారములు పంపినయెడల వానిని సొమ్ముతో సహా ఆఖరుతేదీ యగు ఆ రోజునే జిల్లా సంఘమునకు చేర్పాలని, జిల్లా ఆఫీసు మానేజరు గారిని రాష్ట్ర కార్యాలయమునకు పంపాము. "డబ్బు పుస్తకాలు తర్వాత పంపుతాము. జిల్లా ఆఫీసుకు వచ్చిన డబ్బు, పుస్తకాలు నకలములో రాష్ట్రానికి పంపాలని జాబు యిచ్చి తిరిగి పంపారు. ఆ సాయంకాలమే రాష్ట్ర సంఘ ఆడిటరును, జిల్లాసంఘ లెక్కలు తనిఖీచేయుటకు పంపారు. 4 వ తేదీ ఆడిటరుగారు తనిఖీ ప్రారంభించి సంఖ్య మార్పు చేయుటకు అవకాశము లేకుండులాగున తనిఖీ చేయించి, క్యాషు సరి చూపించినాము.

5 వ తేదీ రాష్ట్ర సంఘానికి సభ్యత్వపు మొత్తం సంఖ్య తెలుపాలి గాన, రాష్ట్ర సంఘానికి నేరుగా వచ్చిన ఫారముల సొమ్ముతోకూడ యివ్వాలని, జిల్లా సంఘ మేనేజరును పంపాం. జవాబుగా రాష్ట్ర కార్యాలయంవారు "మావద్దకు వచ్చిన జాబితాలను గ్రామములవారిగా విడదీసి పెట్టించుచున్నాము. ఈరోజు సాయంకాలము 8 గంటలలోపుగా మీకు చేరులాగున టెలిగ్రాం ద్వారా సదరు సంఖ్యను తెలియపరచెదము. ఈ లోపుగ మీవద్దకు వచ్చిన సంఖ్యను తంతిద్వారా మాకు తెలియపరచ కోరెదను" అని వ్రాసారు. 2 వ తేదీ వచ్చిన సభ్యుల సంఖ్యను 5 వ తేదీ కూడ ఎందులకు తెలుపు అవకాశము లేదు? జాబితాలు విడదీయుటకు సంఖ్య చెప్పడానికి సంబంధ మేమిటి? "కొబ్బరి చెట్టు ఎందుకు ఎక్కావంటే—దూడ మేత కోసము" అన్న అవక తవక జవాబువంటిది కాదా యీ సమాధానం?

5 వ తేదీనే బెజవాడ తాలూకా కాంగ్రెసు సంఘవారు బెజవాడలో ఆరోజున కో॥ యూనియన్ ఆఫీసులో వ్రేలిముద్రలు వేసి కొత్తగా ఫారాలు నింపుతున్నారని రాష్ట్రసంఘానికి టెలిగ్రామిచ్చాము. జిల్లాసంఘము తెల్పిన సంఖ్యను బట్టి తాము నిర్మించిన మధ్యంతర సంఘంవారికి సభ్యత్వము పెంచుటకు కాబోలు ఈ అవకాశం! అందుకే ఆడిటరును 4 వ తేదీనే పంపుటకూడ!

5 వ తేదీ సాయంకాలము 6 గంటలకు జిల్లా సంఘమునకు వచ్చిన సంఖ్య 35372 అని రాష్ట్రసంఘానికి తెలియజేశాము. వారు తమకు 25340 సభ్యత్వాలు చేరాయని తెలియజేసారు. 7-11-38 తేదీ పైసభ్యత్వాల జాబితా పంపుతూ, 5వ తేదీ రాత్రి 9 గంటలకు 1412 గురు సభ్యులజాబితా వచ్చిందనీ, ఫారములు మరునాడు చేరాయనీ, రాష్ట్ర కార్యసంఘ అనుమతికి నివేదించబడునని తెలియజేసారు. కాని రూల్సు ప్రకారము జిల్లా సంఘములో ఉండాల్సిన ఫారములు మాత్రం యింతవరకు పంపియుండలేదు. చివరకు 7-12-38తేదీన కాకుమాను లక్ష్మయ్య గారి సంతకములుగల జాబితాలు పంపారు. ఈ జాబితాలు రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయములో తయారుచేయబడినవని వ్రాస్తూ, యీలక్ష్మయ్య గారి సంతకము లెందుకున్నవో తెలుపలేదు. సర్క్యులరు ప్రకారం జిల్లాసంఘమునుండియే జాబితాలు రాష్ట్రసంఘానికి చేరాలి. విచిత్రమేమిటంటే కార్యాలయమునుండి యేవిధంగా కార్యదర్శి సంతకముతో జాబితాలు వస్తున్నవో ఆటులే ఎన్నికలలో ఓడిపోయిన కార్యదర్శిగార్కి పుస్తకాలిచ్చి, ఓడిపోయిన అధ్యక్షులద్వారా పుస్తకములు తీసికొన్నారన్నమాట. దీనినిబట్టి రాష్ట్రసంఘము గుర్తించిన ఎన్నికలలో ఓడిపోయినవారితోకూడిన, వేరొక జిల్లా సంఘము పశ్చిమ కృష్ణాలోనే పనిచేస్తూందనటానికి సందేహమేమిటి?

విశ్వామిత్ర సృష్టి

రాష్ట్ర సంఘము నుండి వచ్చిన మొదటి జాబితాలో 26852 సభ్యులున్నారు. 9-11-38 తేదీవచ్చిన వర్కింగు కమిటీ ఆమోదించారని 3020 తర్వాత పంపారు. 8 వ తేదీ వచ్చినవని వర్కింగు కమిటీ ముందు పెడతామనిగాని మాకు తెలిపియుండలేదు. ఇక సంఖ్యల పెరుగుదల గమనించండి. 5 వ తేదీ తంతి ద్వారా తెల్పిన సంఖ్య 25340 లెక్క ఫారాలు కలుపుకోమని వ్రాసిన ది 5. మొత్తం 26346, వర్కింగు కమిటీ ముందు పెడతామన్నది 1412. ఇవి గడవుదాటిన తర్వాత వచ్చిన వగుటచే అనుమతించరాదని మేము ఆక్షేపణ తెల్పినా, వర్కింగుకమిటీ అనుమతి అడుగకయే అసలు జాబితాలో కలిపివేసారు. అప్పటికి కూడ మొత్తం 26757 లో ఆగవలసింది, కాని 26852 కు పెరిగింది. ఇంతేగాక 3020 గల కొత్త జాబితా వర్కింగుకమిటీ ఆమోదం పొంది మొత్తం 29872 అయినది. ఇప్పటికి కూడ వీనిలో వేనికికూడ సభ్యత్వ ఫారములు రాలేదు. నిబంధనల ప్రకారం ఉండాల్సినది జిల్లా సంఘములో ఉండాలి. ఈవ్యవహారమంతయు, రాష్ట్రసంఘ కార్యాలయము వారి ఆమోదము, పోషణ క్రిందనే జరుగుతోంది.

క్లైమాక్సు — చివరిమెట్టు

డిసెంబరు 4 వ తేదీనుండి 20 తేదీ వరకు రాష్ట్రసంఘ ఆడిటరు మూడుసార్లు లెక్కలు తనిఖీచేయుట, ఖాతా నిల్వ, క్యాషు సరిచూచి సంతకం చేసారు, రాష్ట్రసంఘ ఆఫీసు వారు మాత్రం, తమకు వ్యక్తులనుండి వచ్చిన 29872 ఫారములు, సొమ్ము, పంపకపోవుటమే గాక యెన్నిసారులు వ్రాసినా చివరకు తమకెంత సొమ్ము వచ్చినదో ఎడ్జస్టిమెంటు యెంత చేసికోవాలో అయినా తెలియజేయకయే ఆ 29872 ను ఎన్నికల వ్యవహారములోనికి తెచ్చారు.

రాష్ట్రసంఘ ఆఫీసు యిటుల జిల్లాసంఘమునకు వ్యతిరేకంగా ప్రవర్తించు చుండుటచే మా జిల్లా కార్యసంఘము, రాష్ట్ర సంఘము నుండి సొమ్ము వచ్చిన తర్వాతనే బ్యాంకులో వేయ్యాలని తీర్మానించింది.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారు సొమ్ము అంతయు బ్యాంకులో వేసి తెల్పాలనియు, లేనిచో సభ్యత్వము రద్దు చేస్తామని, జాబు వ్రాసారు. ఈ ఉత్తరవు అమలు చేసే దెలా? మొత్తం సొమ్ము అంటే 65251 సభ్యత్వపు సొమ్ముగదా! అందులో 29872 సభ్యత్వాలకు రాష్ట్రసంఘం యింతవరకు జవాబుచెప్పనేలేదు. జిల్లా కార్యసంఘము సమావేశమయి రాష్ట్ర సంఘమునుండి రావలసిన సొమ్ము రాబట్టి మొత్తం కలిపి బ్యాంకులో వేయమని తీర్మానించింది. ఈ తీర్మానంలోని సబబు చూడకయే పట్టాభిగారు వార్ధానుండి 15 వ తేదీకి గడువు యిస్తూ తంతి యిచ్చారు. ఆ రోజుననే బందరు నుండి బ్రహ్మయ్యగారు తంతి యిచ్చారు. మరల వర్కింగు కమిటీని సమావేశపరచెదమని తెల్పియజేశాము. 15 వ తేది కాంగ్రెసు అధ్యక్షుని కలసికొని, కంప్లయింటు దాఖలు చేయుటకు బొంబాయి వెళ్ళాము. 17వ తేదీ మద్రాసునుండి 35372 సభ్యత్వాన్ని రద్దుచేసినట్లు తంతినిచ్చారు. ఈవిషయముకూడ బోసుగారికి తెలియపరచాము.

ఎన్నికలు జరుగబోయే సమయాన తాము అంగీకరించిన 29872 సభ్యుల సొమ్ము జిల్లా సంఘానికి చేర్పక మొత్తం సొమ్ము బ్యాంకులో వేయుటకు జిల్లా సంఘానికి అవకాశం లేకుండా చేసారు. దీనిలో సబబు పాఠకులే నిర్ణయించాలి.

(మిగతా 22 వ పేజీలో)

మార్చి నెలలో ప్రపంచ యుద్ధమా?

యుక్రైను పై దాడికి జర్మనీ సన్నాహము

ఈవారం జరిగిన విషయాలను చూస్తే ...గి జర్మనీ వచ్చే మార్చినెలలోపల మరేదో ...ద్రవము తెచ్చేటట్లుఉంది. సోవియటుయూని ...నుపై దాడికి సన్నాహాలు చేస్తుఉంది. ...మేనియాద్వారా ఒడిస్సాపైకిని, పోలంపు ...ద్వారా మాస్కోపైకి, లిథూనియాద్వారా లెనిన్ ...గ్రాడ్ పైకి పోవడానికి తన పూర్వపు యుద్ధ ...వ్యూహాన్ని కొనసాగించవచ్చును. దీనికి దారి ...సే విషయాలేమిటో చూద్దాం.

పోలందుకు రష్యాకుమధ్య వర్తకపు ఒడంబడిక కుదిరింది. దీని ఫలితంగా రెండుదేశాల మధ్యఉన్న వర్తకము 20 రెట్లు వృద్ధిపొందు తుంది. రష్యాకూడ జెకోస్లోవేకియా ప్రభుత్వానికి, పోలండు గతవారము తెలియజేసినట్లే జెకోస్లోవేకియా పత్రికలలో ప్రత్యేక యుక్రైయను ఏర్పడాలని జర్మనీ ఆందోళననుగూర్చి అసమ్మతిని తెలియజేసింది.

జర్మనీ : స్విట్జర్లండు

గతవారము నాజీ ఆందోళన నణచడానికి, ...ట్జర్లండు ప్రభుత్వము కొన్ని శాసనాలు చేసిం...ని చూచాము. దీనితో జర్మనీపత్రికలు స్విట్జ...ర్లండుపై విరగబడ్డాయి. "జర్మనీకి అనుకూ...లంగా ప్రచారంచేసేవారిని దారుణంగా శిక్షించి ...ర్భంధిస్తూఉన్నారు. కాని జర్మనీకి వ్యతి...రేకంగా నిర్భయంగా ప్రచారం చేసుకోనిస్తు...న్నారు. ఇది స్విట్జర్లండుయొక్క తటస్థ

అయితేకేవలము జర్మనీ పలుకుబడిలోఉండే జెకోస్లోవేకియా దీనిని లక్ష్యముచేయదు. జర్మనీ దేశములోని కాన్సెంట్రేషను కాంపుల (హిట్లరు యొక్క జెయిళ్లు) నుండి వీలయ పారిపోయిన సోషలిస్టు కొంతకాలముక్రితం తప్పించుకొని పోయి జెకోస్లోవేకియాలో నాగుగానిఉన్నారు. రాజకీయనేరముచేసి తలదాచుకోడానికి వెళ్లిన వారిని అంతర్జాతీయ న్యాయసూత్రాల ననుసరించి తిరిగి వారి దేశాధిపతులకు అప్పజెప్ప కూడదు. కాని నూతన జెకోస్లోవేకియా జర్మనీ అడుగగానే ఇచ్చివేసింది. వీరును పారిపోయిన తలను నాజీలు గొడ్డలితో నరికేశారు. ఇంత



తూర్పు యూరపు

...ధానానికి పూర్తిగా భిన్నమంటున్నాయి ...ర్మనీ పత్రికలు. ఒకప్రక్క జర్మనీ యొక్క ...క్క హిట్లరు స్నేహితుడు ముస్సోలినీ ...ాంసు దేశంలోని భూభాగాలనే ఇమ్మని కోరు ...ఉంటే ముందుముందు స్విట్జర్లండులో ఇటాలి ...ను భాష మాట్లాడే స్థలాల నన్నింటిని ఇచ్చి ...యమని అడిగితే ఈభయంలో స్విట్జర్లండు ...ప్రాణము ఉక్కిరి బిక్కిరి అవుతూఉంది ఇటలీ ...ంద దావలను ప్రాంసు సరిహద్దున అరెస్టు ...సింది.

జర్మనీ : మధ్యయూరపు

మెమెలులో జర్మనీ కోర్కెలేమిటో తెలిసి ...ని బాధాలకు నష్టమురాని రీతిగా పనిచేస్తా ...ని లిథూనియా ప్రధాని ప్రకటించాడు. తాము ...లండుతో చేసికొనిన వర్తకపు ఒడంబడిక ...మెమెలు రేవు పట్టణానికి చాల అనుకూలిస్తుం ...కూడ ప్రకటించాడు. కాని హిట్లరు జర్మ...కి కావలసినది కొద్ది సౌకర్యాలుగావు. లిథూ...యా తన పెప్పుచేతులలో ఉండి, సోవియటు ...పై దాడి వెడలడానికి కావలసిన యుద్ధ ...గా ఉండాలని. అంటే లిథూనియా స్వా...తంత్ర్యాన్ని గోల్పోవడమన్నమాట. అందుచే ...లండు, రుమేనియాతో కలిసి జర్మనీని ...తిఘటిస్తుంనా?

కంటె జెకోస్లోవేకియా పరతంత్రతను చాట డానికి వేరే ఉదాహరణ అవసరములేదు. ఇవి చాలదనుకుంటే, యూదు జాతికి చెందిన ప్రొఫెసర్లనందరిని డిస్మిసుచేసింది.

జెకోస్లోవేకియాలో ఒకభాగమైన స్లోవేకియా ప్రభుత్వము గతవారము ఎన్నికలు జరిపింది. ఒకే అభ్యర్థుల జాబితా. నూతన విధానాన్ని అంగీకరిస్తారా లేదా అనే ప్రశ్నకు అవునని జవాబు వ్రాయడం ఓటర్లపని అయింది స్లోవేకియా ఈవిధంగా ఫాసిస్టు రాజ్యాంగంగామారినా తనకు దక్షిణానున్న హంగరీబారను మాత్రము తప్పించుకోలేకుండావుంది. మొన్ననే 4 గ్రామాలను హంగరీసైన్యము ఆక్రమించుకుంది. ఈ పరిస్థితులలో సరిహద్దు నిర్ణయము లాభంలేదు. తీసివేయమని స్లోవేకియా ప్రధానిఆజ్ఞాపించాడు.

ఇటలీ విదేశాంగ మంత్రి కేంటునియానో ఈవారము హంగరీకి బయలుదేరాడు. నాలుగు రోజుల సంప్రదింపుల ఫలితముగా హంగరీ జర్మనీ ఇటలీ సమ్మేళనము ననుసరించియే పని చేస్తానని ప్రకటించింది కమ్యూనిస్టు అంతర్జాతీయ సభకు వ్యతిరేక ఒడంబడికలో తాను కూడ చేరుతుందట. నానాజాతి సమితిని వదలి వేస్తుందట. దేశములో యూదులను చెండాడు తుందట. ఈప్రకటన చేసిన మరునాడే యూదులపై నిర్బంధాలను సాగించింది. ఇకముందు

యూదులు హంగేరీలో పార్లమెంటులోను, మునిసిపాలిటీలలోను నూటికి 6 మందికన్న ఎక్కువ సభ్యులుగా ఉండరాదు. వైద్యులలోను లాయర్లలోను కూడ 6 మందికన్న ఎక్కువగా ఉండరాదు. పత్రికా సంపాదకులుగాగాని, ప్రచురణ కర్తలుగాగాని, సినిమాలను, నాటకాలను తయారుచేసే వారుగాగాని అసలే ఉండరాదు. హంగరీ శాసనసభలో కూడ అసలే ఉండరాదు.

ఈ హంగరీచేత రుమేనియాకు యుద్ధానంతరం ఇవ్వబడిన ట్రాన్సిల్వేనియాను తిరిగి ఇవ్వమని అడిగించి ఇవ్వనిచో రుమేనియాపై యుద్ధము ప్రకటిస్తుంట జర్మనీ అని మాంచెస్టరు గార్డియను అను లండను పత్రిక వ్రాస్తూఉంది. రుమేనియా ఈవారము బ్రిటను పక్షపాతి అయిన గాపూనోను విదేశాంగ మంత్రిగా కూడ చేసింది.

కాని సోవియటు యూనియనుపై దండెత్తడానికి జర్మనీ పూనుకొనినపుడు ప్రస్తుతము లిథూనియా, పోలండు, రుమేనియాలలోని బూర్జువా నిరంకుశ ప్రభుత్వాలు ఎంతవరకు వ్యతిరేకంగా నిలబడతాయో సందేహము.

జర్మనీ : అమెరికా

ఇంగ్లండులో అమెరికా రాయబారిగా ఉండిన కెన్నడీ అమెరికాకు ఈ మధ్య వెళ్ళాడు. జర్మనీలో జరిగే యూదుల మారణను తీవ్రంగా నిరసించాడు. మరుసటి రోజున అమెరికను దేశీయ మంత్రి ఇక్స్ యూదులపై హిట్లరు గావించే అమానుషకృత్యాలను గూర్చి ఉపన్యసించాడు. "జర్మనీలో జరిగే అమానుష కృత్యాలు మధ్య యుగములో జరిగినవానిని పోలియున్నాయిఅని ఎవరయినా అంటే, మధ్యయుగాన్ని అవమాన పరచినట్లు. ఎందుకంటే ఈ కృత్యాలు మధ్య యుగములో జరిగిన అమానుష కృత్యాలను మించిపోయాయి. మానవ జాతి, ఆరంభంలో ఎలా ఉండినదీ పరిశోధన చేసేవారు ఎముక పట్టుకొని ఊహతో ఒక ప్రపంచాన్ని సృష్టిస్తారు. వారు నేడు అట్టి బాధలేకుండా తాము ఊహించిన పరిస్థితులను జర్మనీలో కండ్లార చూడవచ్చును. ఒకప్పుడు మానవజాతికి అలంకారమైన జర్మనుజాతియొక్క విజ్ఞానం, తెలివితేటలు నాశనము చేయబడ్డాయి. ప్రాతయుక తెగలలోవలె మూఢ నమ్మకాల రాజ్యం స్థాపించబడింది ఈ వెర్రి రాజ్యం, ఈ వెర్రి మతము యొక్క ప్రధానాచార్యుడు (హిట్లరు)తన అమానుష కృత్యాన్ని చూచి మురిసిపోతున్నాడు."

జర్మనీ పత్రికలు "నోరు ముయ్యి" అనే ధోరణిలో జవాబు చెప్పాయి. మమ్ము విమర్శించడానికి పూనుకొనే ముందు అమెరికాలో జరిగే నీగ్రోలను న్యాయవిచారణ లేకయే పట్టపగలు నడిబజారున తగులబెట్టడమును మాన్పించ మన్నాయి. అసలు అమెరికను

నివాసస్థలములయిన రెడ్ ఇండియనులను ఏవిధముగా కొన్ని ప్రత్యేక స్థలాలలో నిర్బంధించి క్రమేణ నాశనము గావించిందీ జ్ఞాపకం చేసుకో మన్నాయి. ఈవరకు అమెరికాలో అన్యాయాలు జరిగాయని తాము అన్యాయాలు చేయవచ్చు ననుకుంటున్నాయి కాబోలు ఈ జర్మనీ పత్రికలు!

జర్మను ప్రభుత్వం, ఇక్సు ఉపన్యాసానికి అమెరికను ప్రభుత్వం క్షమార్పణ చెప్పుకోవాలని కోరింది. కాని దీనికి "సూమ్నెల్లు, అమెరికను కాబినెటు మంత్రులు, 1914-20 వరకు అమెరికను అధ్యక్షుడైన విల్సనును, జర్మనీ ప్రభుత్వము చేతిలో కీలుబొమ్మలుగా ఉండే జర్మను పత్రికలలో నిందిస్తూ, ఇప్పుడు ఒక అమెరికను మంత్రి జర్మనీని విమర్శిస్తే క్షమాపణ ఇవ్వమని కోరడము ఏమాత్రము తగదు. అది కేవలము క్షుద్రతను తెలియజేస్తూ ఉంది. ఇక్సు ఉపన్యాసము అమెరికను ప్రజా సామాన్యము యొక్క అభిప్రాయాన్ని వెల్లడిస్తూ ఉంది. అందుచే ఎట్టి క్షమాపణ ఇవ్వనవసరము లేదు" అని జవాబు చెప్పారు.

అమెరికను శాసనసభ యొక్క విదేశ వ్యవహారాల కమిటీ అధ్యక్షుడు పిట్మను ఒక ప్రకటన గావించాడు: "అమెరికను ప్రజలు జపాను ప్రభుత్వాన్ని ద్వేషిస్తున్నారు, జర్మనీ ప్రభుత్వాన్ని ద్వేషిస్తున్నారు. ఎట్టి నిరంకుశ ప్రభుత్వ విధానానికైనా వ్యతిరేకులు. నీతిని న్యాయాన్ని శాంతి ఒడంబడికల ననుసరించి, నెలకొల్పడానికి పూనుకుంటారు. మామూలుగా యుద్ధము చేయడానికి ఒప్పుకొనక పోయినా అవసరమయితే వెనుదీయరు".

ఈవిషయమై జర్మనీ అమెరికను దేశాల మధ్య రాయబారములులేకుండ జేసుకుంటారని తెలుస్తూఉంది అమెరికాలో లీమా అనే నగరములో, ఉత్తరదక్షిణ అమెరికాలలోని 21 రిపబ్లిక్కులు సమావేశమైనవను ఈక్రింది ప్రకటన గావించాయి.

1. అమెరికా ఖండమంతయు ఒకటే. ఆ ఖండములోనే పనులలోని సిద్ధాంతాలను కొనసాగిస్తాయి.

2. తమ పూర్ణ అధికారానికి భంగకరమైన పనులనుగాని, విదేశ ప్రభుత్వాల జోక్యాన్నిగాని ఎదుర్కొంటాయి.

3. అమెరికను రిపబ్లిక్కుల శాంతిభద్రతలు నష్టమయ్యేటట్లుండినా, లేక తమ రాజ్య భాగాలను ఇతరులు లాగుకొనేటట్లుండినా, అమెరికను రిపబ్లిక్కులన్నీ కలిసి, చర్చిస్తాయి, ఒడంబడికలు చేసుకొంటాయి. ఇంకను అవసరమైన చర్య తీసుకుంటారు.

4. ఈ రిపబ్లిక్కుల విదేశాంగ మంత్రులు అట్టి సంప్రదింపులకు అవసరమైనపుడల్లాకలుసుకుంటాయి.

5. అమెరికను రిపబ్లిక్కుల ఐక్యతకొన్ని సిద్ధాంతాలపై ఆధారపడిఉంది. శాంతిని కోరడం అంతర్జాతీయ నియమాలకు కట్టుబడి ఉండడం వివిధ రాజ్యాలకు సమాన రాజ్యాధికారము జాతి మత వివక్షతలేక వ్యక్తి స్వాతంత్ర్యము నంగీకరించుట.

అమెరికను రిపబ్లిక్కులతో జర్మనీ, ఇటలీ, జపానుల వర్తకము వ్యాపిస్తుందనీ, దీనివలన అమెరికా, ఇంగ్లండుల వర్తకానికి చాలాదెబ్బ గాన వానినుంచి రక్షించుకోవడానికే ఈ కాన్ఫరెన్సులో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ప్రయత్నించిందని గతవారము చూచాము. దానిఫలితమే పైతీర్మానము.

జర్మనీ : ఇంగ్లండు

జర్మనీలో ఆర్థిక పరిస్థితి చాల హీనంగా ఉందనీ, జర్మనీ ప్రజలలో అశాంతి ఎక్కువగా ఉందనీ, ఈ అశాంతి ...మార్గాన పెట్టడానికి మార్చినెలలోపల యుద్ధానికి హిట్లరు పూనుకుంటాడని మాంచెస్టరు గార్డియను పత్రిక వ్రాస్తూ ఉంది. విదేశాలతో వర్తకము సాగించడానికి కావలసిన విదేశీ నాణెము జర్మనీకి చాల తక్కువగా ఉంది. ఈవిషమస్థితినుంచి తప్పించుకోడానికి యూదుల ఆస్తిని లాగుకొంటున్నారు. కాని లక్ష్య యుదజనసంఘము ఆస్తిని మరపవ్వుచున్నారు. త్వరలో కాథలిక్కుల ఆస్తి పైకి కూడ పోతారు. అందుచేనే గత వారము జర్మను ప్యాంయ వైస్టరు లె... (గతవారము స్నాచ్ అని పడింది) యూదులకు ఏ దేశాలు నివాస



స్థలము ఇవ్వదలచి ఉన్నవో వానికి ఆయూదుల ఆస్తిని కొంతవరకు ఇస్తాననియు, కాని దానికి ప్రతిఫలముగా వర్తక వ్యాపార సౌకర్యాలు కలిగించాలనియు లండను, ప్రాంసులలో సూచించాడు. అతని సూచనలు సంతృప్తికరముగా లేవని నిరాకరించారు. అందుచే బెర్లినుకు తిరిగి పోయిన షాక్ట్ మరికొన్ని సౌకర్యాలు ఇస్తానని ప్రకటించాడు. అతనితో రాయబారాలు సాగించడానికి, యూదులకు నివాస స్థలము నేర్పరచడానికి ఏర్పడిన ఈవియను కమిటీ డైరెక్టరు త్వరలో జర్మనీకి పోనున్నాడు. జర్మనీ కూడ మిగిలిన దేశములతో వర్తక వ్యాపారాలకు సంప్రదింపు సాగిస్తూ ఉంది. ఇంగ్లండు పారిశ్రామికుల మధ్య జర్మనీ పారిశ్రామికుల సంప్రదింపులు అప్పుడే ఆరంభమయ్యాయి. విదేశస్థులు ఇంగ్లండులో అప్పులుతీయడానికి మునువున్న సౌకర్యములను చాలవరకు తగ్గించి వేసింది. ఈవిధంగా ప్రపంచాన్నంతా ఆవరిస్తూవున్న ఆర్థిక క్షోభఫలితంగా జర్మనీ, ఇటలీ నౌకాధిపతులు, సూయజుకాలువ రేట్లు తగ్గించవలసిందని మొరపెట్టుకున్నారు.

ఇంగ్లండు, జర్మనీకి ఉన్న వర్తకపుపోటీ చాంబర్లేను మొన్న తన విదేశాంగ నీతిని సమర్థించుకొన్నప్పుడు తెలియజేసిన అసంతృప్తికి

కూడ కారణము. జర్మనీ సామరస్యము, కోసం ఏమాత్రము ముందుకు రావడము లేదట! అయినా తన విధానాన్ని మానుకోనన్నాడు. ఇటలీ, స్పెయినుకు కేవలము 200 మందికే గత రెండుమాసాలలోను పంపినదట! అందుచే ఇటలీ ఎన వాగ్దానాలను భగ్నముగావించలేదట! అందుచే ఇటలీకి తాను చెప్పినప్పుడు బ్రిటిషుసోమాలిలాండును ఇవ్వననిగాని, స్పెయిను విద్రోహులకు బెలిజిరెంటు హక్కులను ఇవ్వననిగాని, ముందుగా వాగ్దానము చేయడట! అలాచేయడం అవమానకరముట!

కాని, చాంబర్లేను జనవరి మొదటివారములో ఇటలీకి వెళ్ళినపుడు ఇటలీ తన కనీసపు కోర్కెలు తెలియజేస్తుంది. (1) స్పెయిన్ ప్రభుత్వాన్ని నాశనము గావించడానికి ఫ్రాంకోకు బెలిజిరెంటు హక్కులను ఇచ్చి ఫ్రాన్సునుండి స్పెయిను ప్రభుత్వానికి ఎట్టి ఆహారము రానివ్వకుండా ఉండాలి. (2) సూయజుకాలువ రేట్లు తగ్గించి దానిని ఒక పబ్లిక్ యుటిలిటీ కంపెనీగా మార్చాలి. (3) జిబోతి-అడిస్ అబాబా రైలు మార్గాన్ని, ఫ్రెంచి సోమాలిలాండును తనకు ఇచ్చివేయాలి.

వీనిని ఇప్పించడానికి ఇంగ్లండును ప్రయత్నించమని ఇటలీ కోరుతుంది. కొంతగడువుకూడ ఏర్పరుస్తుంది. ఈ గడువులోపల ఫ్రాంసు అంగీకరించక పోతే ఇటలీ ఒక అంత్య సందేశాన్ని పంపి యుద్ధానికి పూనుకుంటుందని విదేశ పత్రికలు వ్రాస్తున్నాయి. అప్పుడు జర్మనీ కూడ ఫ్రాంసులో ఉత్తరభాగమున నున్న ఆలెయిన్ ప్రాంతాన్ని తనకిచ్చివేయ వలసినదని కోరుతూ ఫ్రాంసుపై దండెత్తడానికి పూనుకుంటుంది. బహిరంగంగా ఫ్రాన్సుపై దండెత్తకపోయినా, ఫ్రాంసులో అంతర్యుద్ధాన్ని రగుల్కొల్పడానికి పూనుకుంటాయి.

పరిస్థితులింత విషమముగనున్నా, ఫ్రాంసు విదేశాంగమంత్రి బోనెట్ చాంబర్లేను ప్రకటన సంతృప్తికరంగా ఉన్నదంటున్నాడు. ఫ్రెంచి రాజ్యానికి చెందిన ఒక అంగుళం స్థలమును కూడా ఇవ్వడట! టునీసియా (ట్యూనిస్)ను గాని, కార్సికానుగాని, నైస్‌గాని, లేక సోమాలిలాండు తీరమున ఉన్న ఫ్రెంచి ప్రాంతాలను గాని జిబోతినిగాని ఇవ్వడట! వానిని సంపాదించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే యుద్ధము తప్పదన్నాడు. అసమయములో ఇంగ్లండు తనకు

పూర్తిగా సాయము చేస్తుందని ఆశిస్తున్నాడు.

ఇటలీ ఈమాటలను ఏమీ లక్ష్యము చేయలేదు. 1935లో అప్పటి ఫ్రెంచి ప్రధాని లావెలోకు, ముస్సోలినీకి జరిగిన ఒడంబడికను రద్దు చేసింది. తనకు ఇంకను ఎక్కువ కాలనీలు ఫ్రెంచి ప్రభుత్వము ఇవ్వవలయునని ప్రకటించారు.

అయినా బోనెట్ ఇంగ్లండు మీదనే ఆధారపడి ఉన్నాడు. వెనుక జెకోస్లోవేకియా అధ్యక్షుడు బినిస్ ఆధారపడినట్లే. ఫ్రెంచి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తూనే ఉంది. ఫ్రెంచి పార్లమెంటులో కార్మికుల సౌకర్యాలను తగ్గించే డిక్రీలపై ఓటు తీసుకున్నారు. ఈడిక్రీలకు అనుకూలుర 291, వ్యతిరేకులు 284. 34 మంది తటస్థంగా ఉండినారు. మరి 80 మంది అసలు హాజరు కాకుండా తప్పుకున్నారు ఇంత తక్కువ మెజారిటీఉన్నా, దలదీర్ బోనెట్ మంత్రాంగము, ఫ్రాంసును ఫాసిస్టు రాజ్యంగా మార్చే తమ ప్రయత్నాలను కొనసాగిస్తు అధికారములోనే ఉన్నారు. ఫ్రెంచి బడ్జెటు ప్యాసుకావడానికి ఫ్రెంచి ధనికులు విదేశాలకు పంపించివేసిన బంగారాన్ని తిరిగి తెప్పించి ఫ్రెంచి ఆర్థిక స్థితి బోనెట్‌విధానాన్ని అవలంబిస్తే బాగుపడుతుందనే అభిప్రాయాన్నే కలిగించడానికి శక్తికొలది ప్రయత్నించారు.

పీస్‌ఫ్రంటు : శాంతి శక్తులు

ఈ ప్రయత్నాలను అరికట్టడానికి ఫ్రెంచి కార్మికులు తిరుగుబాటు చేస్తారో లేదోచూడాలి. బ్రిటిషు పార్లమెంటు జనవరి నెలాఖరు వరకు సమావేశము కాదు. మ్యూనిక్‌లోవలె, చాంబర్లేను ఈపర్యాయము ఇటలీకి స్పెయినును, జిబోతిని ఇచ్చివేయడానికి పూనుకోవచ్చు. బోనెట్ దానికి సరేనని తల ఊపితే, ఫ్రెంచి కార్మికులు తిరుగుబాటు చేయవచ్చు. ఈ అంతర్యుద్ధం చాల ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనవలసి ఉంటుంది. జర్మనీ ఇటలీ దాడులను ఎదుర్కొనవలసి ఉంటుంది. అప్పుడుఇంగ్లండు తన తాటస్థ్యాన్ని వదులుకొనక, వెనుకనుండి ఇటలీ జర్మనీలను రెచ్చగొట్టుతూ ఉండవచ్చు.

బ్రిటనులో మాత్రము చాంబర్లేను ప్రభుత్వం త్వరలో నాశనమయ్యే సూచనలేమీ కనబడడం లేదు. చాంబర్లేను విదేశాంగ నీతితో ఏకీభవించక రాజీనామా ఇచ్చి తిరిగి పోటీచేసిన అథోల్ డచ్చెస్సు ఓడిపోయింది. ఈమెకు ఓటు చేయవద్దని కార్మిక నాయకులు, లిబరలు పార్టీ నాయకులు ప్రకటించారు. ఈ సంకుచిత్వమే ఆమె ఓటమికి కారణము. ఓటర్లు చాలతక్కువ మంది పాల్గొన్నారు. కేవలము కన్సర్వేటివు ఓటర్లే పాల్గొన్నారని చెప్పవచ్చు. వారిలో దాదాపు సగము మంది ఈమెకు ఓటుచేసి చాంబర్లేను విధానాన్ని నిరాకరించారు. కాని, లేబరు పార్టీ తన సంకుచితత్వాన్ని వదిలి, వీరి కందరికి నాయకత్వము వహించడానికి ముందుకు రానంతకాలము ఇంగ్లండులో చాంబర్లేను విధానము పోతుందనుకోవడము వెర్రితనము.

కాని హిట్లరు ముస్సోలినీ చాంబర్లేను ఎత్తులు సాగనివ్వకుండ చేస్తున్నాయి మరి రెండు దేశాలు స్పెయిను, చైనా, వానిని బలపరుస్తుంది రష్యా.

స్పెయిను

విద్రోహి ఫ్రాంకో రాజ్యంలో అనేక తిరుగుబాటులు జరిగాయి. దాని నణచడానికి సైన్యాన్ని పంపాడు. అంతేగాక ఫ్రాంకోయొక్క యుద్ధ ప్లానులనన్నీ ఎప్పటి కప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ వచ్చారు గూఢచారులు. కాని ఈ వారము, అట్టి ప్లానులు, మునుపటివలె సాన్ సబేషియను పట్టణాన నుండి ఫ్రాంసులోకి వెళ్ళి వస్తూ ఉండు బ్రిటిషు రాయబారి సంచిలో దాచి ఉంచినవి ప్రమాదవశాత్తు బయట పడినాయి. బ్రిటిషు రాయబారికి తెలియకనే అతని సంచిలో ఈ ప్లానులు గూఢచారులు స్పెయిను ప్రభుత్వానికి అందజేస్తు వచ్చేవారు. ఇప్పుడీ ప్రయత్నం బయటపడింది. అనేకమందిని అరెస్టు జేశారు.

ఫ్రాంకో గతవారమంతా, స్పెయిను ప్రభుత్వ పట్టణాలపై బాంబుల వర్షము కురిపిస్తూ ఉన్నాడు, ఈవారము సీగెర్ నది ఒడ్డున ప్రభుత్వ సైన్యమును ఢీకొన్నాడు, పోరాటము సాగుతూ ఉంది. అప్పుడే 15 మైళ్ళు ప్రభుత్వ ప్రాంతాలలోకి చొచ్చుకపోయాడని వార్తలువస్తున్నాయి. అయినా ఈవరకు స్పెయినులోని బాస్కు రాష్ట్ర అధ్యక్షుడు జోస్ డి అగిరి ఈలా ప్రకటిస్తు ఉన్నాడు. "స్పెయిను ప్రభుత్వ మయినా గెలుస్తుంది. లేదా యూరపులో యుద్ధమైనా వస్తుంది"

అమెరికా నుండి స్పెయినుకు ఆహార పదార్థాలు పంపడానికి ఏర్పాట్లు సాగుతున్నాయి, బ్రిటిషు ప్రభుత్వంకూడ ఈవిషయంలో పాల్గొంటుందట! ఇది పాల్గోవడము స్పెయిను ప్రభుత్వానికి పోబోవు ఆహార పదార్థాలను ఫ్రాంకోకు పంపడానికి కాదుకదా!

చైనా

అమెరికా చైనాకు 50 లక్షల పౌనులు అప్పు ఇచ్చింది. అంతేగాక కొద్దినెలలలో అథరయిపోతూ ఉన్న చైనా అమెరికను మారకపు ఒడంబడిక కాలపరిమితిలేక అమలులో ఉంటుందని ప్రకటించింది. జపాను వర్తక పోటీని ఎదుర్కోడానికి కీవిధంగా చేసిందని వేరె చెప్పవలసరము లేదు. ఇంగ్లండుకూడ ఒక 5 లక్షల పౌనులను చైనాకు లారీలను కొనడానికి ఇచ్చినది. చైనాలో ఇతరులెవరూ వర్తక వ్యాపారం స్వేచ్ఛగా చేసుకోడానికి వీలు లేదని జపాను ప్రకటించడమే ఇంగ్లండు యొక్క ఈ దృక్పథానికి కారణము. జపాను విదేశాంగ మంత్రి అరిటా, చైనాలో యుద్ధము సాగించవలసియుండుటచే విదేశ ప్రభుత్వాల హక్కులను తగ్గించవలసి వచ్చింది, ఇది తాత్కాలికముగానే అని సమాధానపరుస్తున్నాడు. కాని ఇటలీలో జపాను రాయబారి ఈలా ప్రకటించాడు. "అబిసీనియాలో ఇటలీ వ్యాపకానికి, యూరపులో ఆగ్నేయమూలలో జర్మనీవ్యాపకానికి ఇంగ్లండు ఒప్పుకుంటూ ఉంది. అది తనకు మరే దిక్కునకన్నాతక్కువనష్టముకల్గించేదికాబట్టి బ్రిటన్ను చూస్తే మాకు విచారము వేస్తుంది. మేము చైనాలో చేస్తు ఉన్నపని బ్రిటనుకు నష్టముకలిగించడము చూస్తే మాకు విచారము వేస్తుంది. కాని మాకు వేరు గత్యంతరము లేదు.

చైనా ప్రభుత్వం పెకింగు-హాంకో-కాంటను రైలు మార్గానికి పడమటినున్న భాగంలో స్థానమేర్పరచుకొని జపానుతో ఢీకొంటానికి కావలసిన ఏర్పాటులన్నీ చేసుకుంటుంది. బర్మా నుండియూ, ఫ్రెంచి ఇండో చైనాలతో ... లను ఏర్పాటు చేస్తూఉంది. బర్మా రైలుమార్గలను చైనా సరిహద్దులవరకు పొడిగించమని బర్మను ప్రభుత్వాన్ని కోరుతూంది. అనేక మంది చైనా యువకులు యుద్ధ శిక్షణను పొందుతున్నారు.

ఇంగ్లండు చైనాకు ఇచ్చిన అప్పునుగూర్చి జపాను పత్రికలు మండిపడుతున్నాయి. ఒక చైనాలోనేగాక, ఆసియా ఖండమంతా బ్రిటిషు సామ్రాజ్యాన్ని నామరూపాలు లేకుండ చేయాలంటున్నాయి. చైనాలో జపానుచేతిలోని కీలుబొమ్మ ప్రభుత్వము జపానువస్తువులను వదిలి మిగిలిన దేశాల సరకుపై సుంకాలను ఎక్కువ చేసింది

చైనాకు రష్యానుండి వచ్చే ఆయుధాలను రానివ్వకుండా చేయాలని ఆ మార్గాలను వశపర్చుకోవాలని జపాను ప్రయత్నిస్తూ ఉంది. కాని ఈవారము ఆ ప్రయత్నాలను తాత్కాలికంగా ఆపవలసి వచ్చింది. కారణము రష్యాలో తిరిగి సంఘర్షణ వచ్చునేమో ఐదు సైనికదళాలను ఉత్తర చైనానుండి రష్యా సరిహద్దుకు తీసుక పోవాలని వచ్చింది.

ఈ ఘర్షణ రావడానికి కారణము: జారిస్టు రష్యాకును జపానుకును 1905 జరిగిన యుద్ధం పిదప చేసుకొన్న ఒడంబడిక, జపాను దీవులను అనుకొని ఉత్తరమున ఉన్న సఖలీ ద్వీపమును సగము రష్యాకును, సగము జపానుకును, ఇవ్వబడింది. అప్పటినుండి జపానుకు ఉత్తర సఖలిను తీరములో చేపలు పట్టుకోడానికి రష్యా అనుమతి నిస్తూ వచ్చింది, 1935 ఆంటికొమింటరన్ పాక్టు (అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభకు అంటే రష్యాకు వ్యతిరేకంగా ఒడంబడిక) జపాను జర్మనీలు చేసుకున్నందున, ఈ అనుమతి ఇవ్వనంది రష్యా. కాని సంప్రదింపుల ఫలితముగా కొంతకాలము చేపలు పట్టుకోడానికి రష్యా ఒప్పుకుంది. కాని జపాను చేతిలోని మంచూకోకు రష్యా తూర్పు చైనా రైలుదారిని అమ్మివేసినది. ఇది మంచూరియా (మంచుకో) గుండా ట్రాన్సుసైబేరియా రైలుమార్గము నుండి వ్లాడివాస్టక్ వరకు పోవు రైలుమార్గము దాని బాపతు సొమ్మును ఒకవాయిదా మంచూకో ఈమధ్య చెల్లించలేదు. అందుచే రష్యా సఖలీన్ తీరాన చేపలు పట్టుకోడానికి వీలు లేదన్నది. జపాను సైన్యాన్ని మంచూకో సరిహద్దున ప్రోగుచేస్తూ ఉంది. సోవియటు యూనియనుకూడ ఎదుర్కోడానికి తయారవుతూ ఉంది.

హిట్లరు యూరపులో రష్యామీద యుద్ధానికి దిగుతాడు. ఈవైపు రష్యాపై పడడానికి తయారుగ ఉండాలని జపాను ప్రభుత్వము ... ఉంది.

చాంబర్లేను ముస్సులోని సంభాషణల ఫలితంపై ఈ విషయాలు మరింత స్పష్టపడుతాయి. చాంబర్లేను ఇటలీ జర్మనీలకు లొంగకుండా, ఇంగ్లండులో జరిగే ఆందోళనతో పాటు ... దేశంలో కూడ ఫెడరేషనును తిరస్కరించమని ప్రకటించి త్వరలో స్వాతంత్ర్య ...టాన్ని ఆరంభించడానికి కాంగ్రెసు తగిన ...లు చేయాలి.

బర్మా 'కొట్లాటల'కు అసలు కారణం

మత కక్షలూ కాదు, జాతి విభేదమూ కాదు

కామ్రేడ్ కొండేపూడి లక్ష్మీనారాయణ

బర్మాలో 'అల్లరులు'-,కొట్లాటలు'- వాటిని అణచ డానికి పోలీసుకాల్పులు-తదుపరి వాటికి కారణంతెలుసు కోడానికి విచారణ కమిటీ-ఆ కమిటీ ఇంతవరకు ఏమీ తేల్చలేకపోవడం-ఇవన్నీ జరిగాయి. ఇదంతా మూడు నెలల క్రితం.

ఇప్పుడు మళ్ళీ బర్మాలో 'అల్లరులు' వాటికి కారకు లను పోలీసులు పేకబెత్తాలతో బాదగొట్టారు. కాని ఇదివరకటి 'అల్లరుల' కంటె ఇప్పుడు తలసూపిన ఈ ఆందోళన కొంతవరకు తన నిజస్వరూపాన్ని బైట పెట్టిందని చెప్పవచ్చు. బర్మాకార్మికులు తమ కష్టాల్ని చెప్పుకోడానికి, తమ నాయకులను విడుదలచేయమని కోరడానికి, మాగ్వేనుంచి రంగూన్ ప్రభుత్వ భవనా నికి, "హంగర్‌మార్చి" లేవదీశారు. వీరిని ఆపడానికి పోలీసులు ప్రయత్నించారు. లాభం లేకపోయింది. విద్యార్థులుకూడా 'మార్చికి' సహకార మొసల్చారు. వారిలోకూడా కొందరిని అరెస్టు చేశారు.

పొరపాటు దృక్పథం

ఇదివరలో మన నాయకులుకూడ కొందరు ఈ 'అల్లరుల'ను గురించి ప్రకటనలు చేశారు. కొందరు వీటికి కారణం 'మత కక్షలన్నారు. మరికొందరు, ఇది మతకక్షకాదు, దీనికింకా లోతైన కారణంవుంది. అది జాతివిభేదమన్నారు. నిజానికీ అశాంతికి కారణం మత కక్షా కాదు, జాతి విభేదమూ కాదు. దీనికింకా లోతైన కారణంవుంది. అది ఆర్థికం. కావ లిస్తే ఈ యదార్థాన్ని ఋజువు పర్చడానికి.తిరుగులేని సాక్ష్యం, చరిత్రవుందిమనకి.వెనక 1921 లోని మాప్లా తిరుగుబాటు 1934,35 లలోని కాశ్మీరు అల్లరులు కూడా మతసంబంధ మైనవే నన్నారు మనవాళ్ళు కొందరు. కాని ,చివరకవి హిందూజమీందార్ల భూమిపన్ను, చట్టాలకు వ్యతి రేకంగా జరిగిన పోరాటాలని ఋజువుచేసింది చరిత్ర!

మతకలహం కాదు.

పోనీ, కొందరు అనుకుంటూన్నట్లు మత కలహాల వల్లనే ఈ అశాంతి ప్రబలిందనుకొందాం. అయితే రెండువందల సంవత్సరాలనుంచి బర్మా బౌద్ధమతస్తులు మహమ్మదీయులు కలిసే వుంటున్నారే! మహమ్మదీయ పుణ్యక్షేత్రమైన మక్కాలోని పెద్దసత్రం బౌద్ధరాజు కట్టించినదేనే! అయితే ఈ రెండు శతాబ్దాలనుండీ లేని మతద్వేషం ఈనాడే ఎందుకువచ్చింది? అందుచేత ఇది మతకలహం కాదు.

జాతి విభేదమూ కాదు.

ఇక రెండవవాదం చూద్దాం. అది జాతి విభేదమ న్నారు. అదే నిజమైతే వివిధ జాతులవారు కలిసి నివ [illegible] లేదే! చూడండి అక్కడ 11 జాతులవారు నివ సిస్తున్నారు. అదిగో! మాట్లాడితే రష్యాసంగతి తెస్తారు మీరంటారు. పోనీయండి రష్యావద్దు. చైనాతీసుకోండి అక్కడ వివిధజాతులవారున్నారు. బౌద్ధులు, క్రాయిస్టు లు, మహమ్మదీయులు, జూయిస్టులు, కన్‌ఫూసియా నిస్టులు మొదలైన మతాలవారున్నారు. వారెప్పుడూ ఒకమతస్థులతో ఇంకొకరు, ఒకజాతివారిలో ఇంకో జాతివారు పోట్లాడుకు చావరే! అదీగాక ఇప్పుడు ఎం తో చక్కని ఐకమత్యముతో తమ దేశస్వాతంత్ర్యం కాపాడుకుంటున్నారే! అందుచేత బర్మా 'అల్లరుల'కు జాతివిభేదం కూడా కారణం కాదన్నమాట.

అసలు కారణం.

మనదేశంలాగే బర్మాకూడ ఎక్కువగావ్యవసాయపు దేశం. అందుచేత బర్మాదేశపు సామాన్యపౌరుని స్థితి, తాను పండించుకున్నవాటికి మార్కెట్టులో వచ్చే ధరను బట్టి వుంటుంది.

1929లో సంభవించిన ధరల పతనం బర్మా రైతులకు తీరని నష్టాన్ని తెచ్చిపెట్టింది. అప్పులు పెరిగిపోయా యి. అవైనా వున్న కాస్తభూమి షాహుకారుకుతాకట్టు పెడితేనేగాని లభించేవికావు. ఆషాహుకార్లు (చెట్టీలు) అంతా మన దక్షిణ హిందూదేశస్తులే. వీరు రైతుల కిచ్చే అప్పులమీద దారుణమైన వడ్డీరేటు అమలు జరిపే వారు. రైతులు తీర్చుకోలేక పోయేవారు. క్రమక్ర మంగా ఆభూములన్నీ ఈ చెట్టీలకు సంక్రమించాయి పూర్వము భూమికి హక్కుదారైన రైతు ఇప్పుడు తన భూమిమీద తానే, పాలికో, కౌలికో, వ్యవసాయం చేయవలసివచ్చింది. ఆ జీవితంకూడా వారికి దుర్భరమై పోయింది. సహజంగా వారిదృష్టి పెద్దపెద్ద పట్టణాల వైపుకు మళ్ళింది. అక్కడవుండే నూనె గనులు, ఫ్యాక్టరీలు, కలపవ్యాపారం వారి నాకర్షించాయి. కాని అక్కడకూడా వారిజీవితం కష్టతరమే అయిపోయింది. వారి ప్రాణాలకి మన తెలుగుకూలీలు దాపరించారు. ఇక్కడ రోజల్లా పనిచేస్తే వచ్చే పావలాడబ్బులతో పొట్ట గడవక మన కూలీలంతా ఏటేటా అక్కడికి పోసాగారు. కూలివిషయంలో మన తెలుగు కూలీలతో బర్మియులు పోటీకి ఆగలేకపోయారు. వారికి ఇంకే దిక్కులేకుండాపోయింది. ఆ అసంతృప్తే, ఆకలిబాధే 1933లోని 'బర్మా అల్లరుల'కు కారణం. ఆ కొట్లాట లలో మన తెలుగువారు చాలామంది చంపివేయబడ్డారు. ఈ సంవత్సరం జరిగిన పోరాటంలోలాగ, షాపులు, డబ్బు లూటీచేయడం ఎక్కువగాలేకపోయినా అప్పుడు ప్రాణనష్టం ఇంతకంటె ఎక్కువ జరిగింది. అయితే, ఈ తిరుగుబాటు నిష్ప్రయోజనం మాత్రం కాలేదు. నీటి ఫలితంగా బర్మాలో క్రొత్తశాసనం వచ్చింది. కూలీల కనీస జీతం నిర్ణయిస్తూ ప్రతిఫ్యాక్టరీలోను లేక మరె క్కడగాని నూటికి 40 వంతున బర్మీయులను తప్పక పెట్టుకోవాలి. దీనివలన కొంతశాంతి తాత్కాలికంగా మాత్రం ఏర్పడిందేగాని సమస్యమాత్రం పూర్తిగా పరి ష్కరింపబడలేదు. అందుకనే మళ్ళీ "బర్మా బర్మీయు లకే"అనే నినాదం బయలుదేరింది.

గమనించండి!

జనవరి	12—19 :	రైతు యాత్రలు
,,	20 :	జమీన్‌రైతు దినోత్సవం
,,	31 :	రైతుసంఘ సభ్యులను కేర్పించుటకు ఆఖరు తేదీ

అధ్యక్షుడు

ఆం॥ రా॥ రైతు సంఘం

బర్మన్ బూర్జువా.

1929 ఆర్థిక సంక్షోభం వచ్చేవరకూ బర్మన్ బూర్జువా పరిశ్రమల యెడల శ్రద్ధ వహించనే లేదని చెప్పాలి. ఎక్కువగా వ్యవసాయ ఆదాయంతోనే మునిగి తేలుతోంది. అది అవకాశంగా తీసుకొని బ్రిటిష్, ఇండియన్, కాపిటలిస్టులు బర్మాలో పరిశ్రమ లను ఆక్రమించారు. 1929 లో ధరల పతనంరాగానే బర్మన్ బూర్జువా కళ్లు తెరచింది. తమ దేశానికి ఏటా 20 కోట్ల విలువగల విదేశవస్తువులు వస్తున్నాయి. దీనిని ఆపు చెయ్యడానికి పరిశ్రమలలో ప్రవేశించ బోయింది. కాని అదివరకే స్థానం చిక్కబట్టుకున్న, బ్రిటిష్, భారతీయ పెట్టుబడిదారులు వ్యాపారస్తులతో పోటీకి ఆగలేకపోయింది. చివరకీపరాజయం భారతీయు లంటే క్రోధంవహించేటట్లు చేయడానికి దారితీసింది.

ఈ బర్మా కొట్లాటలు పూర్తిగా ఆర్థిక సంబంధ మైనవే అని రుజువుచేయడాని కింకొక చక్కని ఉదా రణ వుంది. ఈ కొట్లాటల అనంతరం బర్మన్ వ్యాపా రం అద్భుతంగా అభివృద్ధి చెందింది.

ఈ అల్లరులను గురించి "న్యూ బర్మా" అనేపత్రిక వ్రాసినదిచూస్తే వాటి నిజ స్వరూపం బాగా బోధపడు తుంది. ఆ పత్రిక ఇలావ్రాసింది. "పరాయిదేశస్థుల దోపిడివల్ల బర్మనులు కర్రలుచెక్కే, నీళ్ళు మోసేవా ళ్ళుగా తయారయారు....... తమ దేశస్థులకు కావల సిన సరుకులకోసం వ్యాపారం, పరిశ్రమలు తమ అధి కారంలోనే వుండాలని వారికోరిక. పరాయివాళ్ళకి దాస్యం చెయ్యడం వారిక సహించరు"

ఇంత స్ఫుటంగా వున్న ఈ ఆర్థిక కారణాలమధ్య 'ఈకొట్లాటలకు కారణం మతద్వేషం, జాతి విభేదం అనడం ఉష్ట్రపక్షిలాగ తలకాయ ఇసుకలో దూర్చి శ[illegible] మంతా కాపాడుకుంటున్నామనుకోడమే అవుతుంది.

బానిసల నుత్పత్తి చేసే పాఠశాలలు

శ్రీ పార్థసారధి

భారతదేశపు జనసంఖ్య 352837778 లోను విద్యావంతుల సంఖ్య 28185227, అంటే నూ టికి 8% ఇంత హీనమైన సంఖ్యను చూచు కునినిజంగా సిగ్గుపడాలి, ప్రతిభారతీయుడున్నూ. ఈ స్వల్పసంఖ్య అయినా అక్షరాల వారు సంత కాలవారు. సామాన్య విద్యావంతులు ఉన్నత విద్యావంతులు అన్ని రకాలు కలసి. ఈ విద్యా వంతులైనా కేవలం 2500 సంఖ్యగల పట్టణా ల్లోనే కొంతవరకు హెచ్చుగావుండడంవల్లనూ ధనవంతుల, ఉద్యోగస్థుల సంతానమే హెచ్చుగా చదువరులగుటవలనున్నూ, ఏడు లక్షలకు మిం చిన భారతీయ కృషిలకు కేంద్రమైన పల్లె టూళ్ళలో, కార్మికకర్షకులకు నివాసమైన గ్రామ ములలో యింకా తక్కువ

సాధారణముగా భారతదేశంలో లోక జ్ఞాన ముతో నిమిత్తంలేకుండా అయిదో సంవత్సర మున నిర్బంధంగా పాఠశాలకు పంపుతారు. శ్రీ మంతులు కార్మికులు హుద్యోగాలు చదువెందుకని కర్షకులు చదువుకుని ఉద్యోగాలు చేస్తామా? ఉద్యో గాలు చేస్తామా అని పాఠశాలవిద్యకు విముఖులే అవుతున్నారు.నిర్బంధవిద్యావిధానము లేనేలేదు. కార్మిక కర్షక బాలురకు రక్షణలేదు, కార్మిక కర్షక బాలురు ఏవో అతికష్టంమీద కొంత మంది మాత్రం ప్రాథమిక విద్యయున్నూ, ఇత రులు క్రమక్రమంగా ఉన్నత విద్య చదువుకుంటు న్నారు, ఏకొద్దిమందో పట్టాదారులుకూడ అవు తున్నారు.

అయితే యీ పాఠశాలలో నేర్పే విద్య యెల్లాంటిది? ప్రారంభంలో ఏవో చిలుక పలు కులతోను, అక్షరాలతోను, చిన్నచిన్నతరగతుల పాఠశాలలోను పూర్తిఅవుతుంది, ఆ తరువాత పరీక్షపాఠ్యక్రమము ననుసరించి వ్రాయబడిన పరీక్షావర్కుని మొదలైనగ్రంథసహాయమువల్లనూ కొన్ని కొన్ని నిర్ణీతవిషయాలను కంఠస్థము చేయుటవల్లనూ విద్యావంతులు, పట్టభద్రులూ అవుతున్నారు. కాని పాఠశాలనుంచి ప్రపంచము లోనికి వచ్చి చూచేసరికి పరిస్థితులన్నీ తారు మారుగా ఉంటాయి. బి. ఏ., యం. ఏ., అతి కాలకొరకు ఎంతో శ్రమ, వ్యయము, నూతన జీవితముకొరకు ఏపనులనో ఆశ్రయించాలి. నిరుద్యోగం ప్రబలిఉన్న రోజులు ఎంత అర్థి కాల్ల ప్రాపకమున్నా ఉద్యోగంమాత్రం ఆకాశ పుష్పమేగనా స్వయంకృషి చేసుకోవడం చిన్న తనం, అగౌరవము. పాఠశాలల్లో అల్లాంటివిద్య చెప్పలేదు, విద్యార్థిదశలో స్వావలంబన విద్యకు ఒక్కడబ్బుపెట్టేస్తే యెల్లా బ్రతకడం? నీస్సు నమ లుతూ పున్యోగంకోసం (నౌకరీకోసము, బాని సత్వం చేయ్యడానికి) ఎదురుచూస్తూ వుంద వలసిందే.

భారతీయ జనాభాలో 80% కార్మిక కర్షకులది మిగిలిన సంఖ్యమాత్రం కేవలం శ్రీమంతులది. ప్రస్తుతపు విద్యావిధానం 20% శ్రీమంతులకు మాత్రం కొంతవరకు అందుబాట్లోవుంది. ఇక పేద ప్రజలకు చదువు చాలా కష్టమే ఈచదు వైనా స్వాతంత్ర్యేచ్ఛ కలిగి స్వయంకృషివలన జీవనోపాధి యేర్పరచుకొనే చదువు కానేకాదు, పంజరములోని చిలుకకు మాటలు నేర్పినట్లు నిర్బంధబోధనతప్ప ప్రకృతిసిద్ధమైన చదువు కానేకాదు. ఈ విషయాన్నే (మమ్మల్ని మెషీన్ గన్‌ల మోస్తరుగా తయారుచేస్తున్నారే గాని మాకు సరియైన విద్య నేర్పడంలేదు, అని వెల్ల డించినందువల్ల అప్పట్లో బి. ఏ. జూనియర్ చదువుతున్న సోదరుడు శ్రీ చెన్నూరి నారా యణరావు, ఒక సంవత్సరం పాఠశాలనుంచి ప్రవాసంపొందేడు. అంటే విద్యా ప్రణాళికలోప భూయిష్ఠమైనదని చెప్పే అధికారంకూడ లేదన్న మాట.

1932 లో శాసనోల్లంఘనము తీవ్రరూపము దాల్చిన రోజుల్లో కాకినాడ సరస్వతీ భవనంలో సమావేశమైన (శ్రీయుత వంగల శివరాంగారు అధ్యక్షులు) విద్యార్థి కాన్ఫరెన్సులో విద్యార్థులు రాజకీయాల్లో పాల్గొనకూడదనీ,తమపాఠ్యక్రమము మినహా అన్యవిషయాల్లో జోక్యం ఉండకూడదనీ (ప్రపంచ విషయాలను తలపెట్టకూడదనీ) ఒక తీర్మానం ఆమోదింపబడినది. నేటికి విద్యార్థియే రేపటి పౌరుడైనప్పుడు నేటి ప్రపంచ విష యాలలో జోక్యం ఉండకూడదన్న తీర్మానం నిజంగా విద్యార్థి లోకానికేగాదు, భారతజాతీయ తకే తీరనికళంకము. అయినా యీతీర్మానం కే వలం ఉపాధ్యాయుల, విద్యాధికారుల ఉద్దేశ్యంవల్లనే జరిగింది. వారి నెదిర్చి తమ హక్కును వెల్లడిచేయు శక్తి విద్యార్థి బృందములో అప్పట్లో లేకపోయినది. కాని యిప్పుడా రోజులు కావుగదా?

అమెరికాలో బానిసత్వ నిర్మూలనమైన పిదప నీగ్రో బానిసలను అభివృద్ధికి తెచ్చే విష యంలో పాఠశాల నడిపి విద్యాప్రచారం చేసిన మహనీయుడు మార్షల్ ఆరంస్ట్రాంగ్ వృత్తి విద్యనే ప్రధాన విషయముగాచేసి హాంప్టన యూనివర్సిటీలో కృషి విద్యను నేర్పించేవాడు, ఆకాలాన విద్యార్థులు ఒక్కరికి బానిసత్వము చెయ్యనక్కర లేదు. 80% వ్యవసాయమే కృషిగావున్న అల్బామా ప్రాంతాల్లో వ్యవ సాయ శాస్త్రమును ప్రధానముగా నేర్పడు, ఇతర వృత్తులను సహాయక విషయాలుగా నేర్పుచూ భాషను నేర్పించేవాడు అమెరికా నీగ్రో జాత్యుద్ధారకుడైన మహాత్మా బుకర్ టెలిఫేరో వాషింగ్టన్ తాను స్థాపించిన టస్కేజీ యూనివర్సిటీలో, ఇప్పటికీ ఆ విశ్వ విద్యాలయాలు అల్లానే పనిచేస్తూ ఆదర్శ ప్రాయంగా వున్నాయి అక్కడ. మరియిక్కడ 80% కృషీవలులు కలిగిన, కర్మవీరులు కలి గిన భారతదేశంలో మాత్రము బానిసత్వాన్ని ప్రబోధించే విద్యనే నేర్పుతున్నారు.

ప్రస్తుతం భారతదేశపు విద్యావిధానములో "నౌకరీ కొరకే విద్య" అనే బానిస భావము యిమిడివుంది. ప్రభుత్వము సామ్రాజ్యవాద ప్రభుత్వమైనప్పుడు యీ బానిసత్వము చిర స్థాయిగా విజృంభించేలా చూస్తూనే వుంటుంది. కాని దేశీయ, జాతీయ వికాసం కొరకు ఎంత మాత్రం ఆలోచించదు. కాకపోతే భారతీయ ప్రభుత్వ రివిన్యూ ఆదాయంలో 25% సైన్యా నికి 25% రక్షణకూ ఖర్చు చేయుచున్న ప్రభు త్వం విద్యకొరకు 6% మాత్రమే (బానిసత్వాన్ని ప్రబోధించినా అక్షరాలైనా నేర్పుతుంది గనుక) ఖర్చు చెయ్యడానికి యెల్లా సాహసిస్తుంది?

ఇక రష్యాలో విద్యావిధానము చాల ఆదర్శ ప్రాయంగా వుంటుంది. విద్యా విషయమైన యావత్తు పూచీ ప్రభుత్వానిదే. అయిదో సంవ త్సరము నుంచి ఎనిమిదో సంవత్సరం వరకూ లోకజ్ఞానానికి సంబంధించిన విద్య పాఠశాల ప్రమేయం లేకుండా నేర్పుతారు. అప్పుడు అక్షరాభ్యాసం చెయ్యించి ప్రాథమిక, మధ్యమ ఉన్నత విద్యలు నేర్పుతారు. అప్పటికి వ్యక్తికి 18 సంవత్సరాలు దాటడంవల్ల పరిపూర్ణ జ్ఞానం కలుగుతుంది. ఆపై కళాశాల విద్యను, జీవనా ధారమైన కృషి విద్యను సులభంగా అవగా హన చేసికొని ప్రపంచ రంగములోనికి దిగి ఒకరికి దాసోహం చెయ్యకుండా తన జీవిత నౌకను సునాయాసంగా నడుపుకోగల శక్తి కలుగుతుంది. అల్లాంటి విద్య యిండియాకు ఎప్పుడో?

దేశీయ వికాసానికి తోడ్పడే విద్యను ప్రబో ధించడానికి ఆర్థిక రాజకీయ పాఠశాలలు నెల కొల్పబడడం ముదావహం. కాని యీసంఖ్య చాలదు. పైగా ప్రభుత్వపు నిఘాలోనే నడుస్తు న్నాయి ఆ పాఠశాలలు.

ఇంతకీ ప్రస్తుతం పాఠశాల విద్యార్థులంతా సంఘాలుగా యేర్పడి బానిసత్వాన్ని ప్రబోధించే యీ విద్యను నిరసిస్తూ కృషివిద్య, వృత్తి విద్యలను పాఠశాలలలో చెప్పించేలా ఒత్తిడి చెయ్యాలి. ఇప్పటి విద్యార్థులు, విద్యావంతులు సాధ్యమైనంత వరకూ కార్మిక కర్షకులకు విద్య నేర్పడానికే ప్రయత్నించాలి. ఆదర్శ ప్రాయమైన రష్యా విద్యావిధానం వంటి విద్య అమలు జరిగేలా చూడాలి.

ప్రాథమిక విద్యా దుస్థితి

(యస్. ఏ. రావు)

ఏ దేశాభివృద్ధి అయినా ఆదేశ ప్రజల విజ్ఞా నము లేక చైతన్యంమీద ఆధారపడి ఉంటుంది. ఇది వారికి యివ్వబడే విద్య మీద ఆధారపడి ఉంటుంది కనుక ఏదేశమైనా బాగుపడాలంటే ఆ దేశ విద్యావిధానంలో ఎంతో మార్పు అవస రము. పాఠ్యక్రమ నిర్ణయ పట్టికలు (sylla-bus) దేశోద్ధారకమైన పద్ధతులమీద ఆధార పడి సర్వమానవ సౌభ్రాతృత్వమును స్థాపించు నవిగా ఉండాలి. ప్రజల సంకుచితమైన భావాలు పోగొట్టి విశాల భావాలకు తావొసగునవిగా ఉండాలి.

ప్రస్తుత ప్రాథమిక విద్య స్థితి చాల అన్యా యంగా ఉంది. గవర్నమెంటువారు ప్రస్తుత ప్రాథమిక పాఠశాలలపై వ్యయపరచు సొమ్ము వృధా యనియే నా యభిప్రాయం. ప్రాథమిక బోర్డు పాఠశాలలు, మిషన్ స్కూళ్లు, ఇతర ఎయిడెడ్ స్కూళ్లు—యివి అన్నియు ఇంచు మించు ఒకే దుస్థితియం దున్నవి. దీనికి కార ణములు మూడు. (1) గవర్నమెంటుఅశ్రద్ధ (2) ప్రజల అనాగరకత (3) ప్రజల పేదతనము

వీనికో ఒకదాని కొకటి అవినాభావ సంబం ధము ఉంది. గవర్నమెంటువారు శ్రద్ధ వహిస్తే ప్రజలు తమ మూఢత్వము నుండి విముక్తు లౌతారు. ఎపుడు ప్రజలు మూఢత్వమనే ఊబి నుండి బయటపడతారో అప్పుడే తమ పేదతన మును రూపు మాపుకొనటానికి మార్గా లన్వే షించి కృతకృత్యు లౌతారు.

ఇప్పటి ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి, అటంకాలు అనేకం. ఉపాధ్యాయులకు పాఠశా లలమీద వచ్చే ఆదాయం భుక్తికి సరిపోదు. అందుచేత వారు సాధారణంగా యితరధ్యానం గలవారై యుంటారు. పోనీ ఉపాధ్యాయుడు శ్రద్ధ గలవాడౌతాడనుకోండి. పిల్లలకు పలకలుండవు, పుస్తకాలుండవు. బోధనోపకరణాలు సున్న. (భూపరిక్రమణం, పరిభ్రమణం దీన్ని గురించిన భూగోళ పాఠం గ్లోబు లేందా చిన్న పిల్లల మనస్సు కెక్కేటట్లు బోధించే దెలాగు?) సరి యైన స్కూలు భవనాలుండవు. ఆట తోటలుం డవు. బడికి పిల్లలను తల్లి తండ్రులు శ్రద్ధగా పంపరు. ఎల్లా పంపుతారు మరి? ఏదో ఒక పని చేయకపోతే పొట్ట ఎలా గడుస్తుంది? తమ పిల్ల లను పది పన్నెండు ఏండ్లదాకైనా పోషించటా నికి తల్లిదండ్రులు అశక్తు లవడంచేత వాండ్ల పొట్ట వాండ్లనే పోసుకొమ్మని ఐదు ఆరేండ్లప్ప టినుంచే వదిలేస్తారు. నడిచే యీడొచ్చిందంటే సరి. యీ పేద బాల సరుకు అంతా చమటోడి స్తేనే గాని వాండ్ల భుక్తి గడవదు. ఆడపిల్ల లయినాసరే, మొగపిల్లలయినాసరే గొడ్లుకాశో, వెయుళనగ కూలికి పోయో, వరిగ పెరో, ప్రత్తి విరిచో, పెసర దూసో, తమ పొట్టతామే వెళ్ళ బోసుకోవాలి. గత్యంతరం లేదు. ఇప్పటి పరి స్థితుల్లో కష్టపడి కూడా తమ పొట్ట తాము నిలపు కోలేని తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎక్కడ తీసుకొనివచ్చి పోషిస్తారు. అందుచేత గవర్న మెంటు ప్రత్యేకమైన కృషిని చేస్తే తప్ప మన దేశంలో ఎక్కువగా ఉన్న పేద పిల్లలకు చదు వుకొనే అవకాశం లేదు. ఈ ప్రాథమిక విద్య యొక్క దుస్థితి విద్యాధికారులకు తెలియకపో లేదు. వారి ముదుపులు వారికి సక్రమంగా చెల్లు తుండబట్టేమో వారీ పరిస్థితులను విమర్శించుట లేదు.

ఇప్పటి విద్యావిధానంలో ఎంతో మార్పు అవ సరం. భాగ్యవంతులపిల్లలకు వాండ్ల అశ్రద్ధవల్ల చదువు లేదు. బీదపిల్లలకు వాండ్ల అశక్తతవల్ల చదువు లేదు. కాబట్టి భాగ్యవంతులను తమ పిల్లల చదువు విషయంలో శ్రద్ధ వహించేటట్లు నిర్బంధించాలి. బీదలు తమ పిల్లలకు చదువు చెప్పించుకొనే శక్తి ఏర్పరచాలి. ఈ బాధ్యత గవర్నమెంటుమీద ఉంది. ఈ పని చేయలేని గవర్నమెంటు ప్రజల కెప్పుడు సహాయకారిగా ఉండనేరదు. దేశాన్ని ఉద్ధరించనూ లేదు. కనుక గవర్నమెంటు సాధ్యమైనంత త్వరలో నిర్బంధ విద్యావిధానం అమలులో పెట్టాలి. భాగ్యవంతులనూ బీదలనూ వేరుపరచి భాగ్య వంతుల దగ్గర క్రమాభివృద్ధితోగూడిన ప్రత్యేక మైన చదువు పన్ను వసూలు చెయ్యాలి. బీద పిల్లలకు తిండి పెట్టి బట్టలిచ్చి నిర్బంధంగా విద్య నేర్పాలి.

కనుక దేశోద్ధారకులెల్లా ప్రాథమిక విద్య తగిన పద్ధతిలోనే నిర్బంధంగా నేర్పుటకేటట్లు ఆందోళన చెయ్యాలని మనవి.

ఆంధ్రరాష్ట్ర ఏజన్సీ ప్రజల మహాసభ.

ఏజన్సీని వెల్లడిలో చేర్చాలి — జమీందారీ సేరీలు రద్దుకావాలి — గయాళ భూములను పేద రైతులకు, కూలీలకు పంచిపెట్టాలి!

17-12-38 వ తేదీని, పోలవరం ఏజన్సీ పెకిలపాడు గ్రామంలో సమావేశమైన ఆంధ్ర రాష్ట్ర ఏజన్సీ ప్రజల మహాసభలో యీ క్రింది తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదింపబడెను.

1. 1935 సం. పు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆక్టుయొక్క 91 వ సెక్షన్ ప్రకారం భారతదేశములో అమూల్యఖనిజ సంపత్తితో తులతూగుచున్నట్టియు, పెక్కుమంది ఆదిమనివాసులు నివసించుచున్నట్టియు, అనేకప్రదేశములు రాష్ట్రములోని ప్రజాప్రభుత్వములపరిపాలననుండి మినహాయింపబడినవి. ఆప్రదేశముల పరిపాలన విషయములో గవర్నర్లకు, 92 వ సెక్షన్ ప్రకారం, ప్రత్యేకాధికారములు ఒసగబడినవి.

అట్లు మినహాయించుట అన్యాయమనియు, దేశములో అన్ని ప్రాంతములకును ఎట్టి విభేదములులేకుండ సమాన ప్రతిపత్తులు కల ప్రజాస్వామిక ప్రభుత్వ విధానము ఏర్పడవలెననియు, పై శాసనరీత్యా చేయబడిన భేద ప్రతిపత్తులు వెంటనే రద్దు కావలెననియు, ఈ సభవారు వెల్లడించుచున్నారు.

ఇదే విషయమై బీహార్, ఒరిస్సా, బొంబాయి రాష్ట్ర ప్రభుత్వములు తీర్మానములు చేసియుండెను. కాని నేటివరకు మద్రాసు శాసనసభలు ఎట్టి ప్రయత్నములు చేసినటుల కనుపించదు. కావున వెంటనే మద్రాసు ఉభయ శాసనసభలలోను హరిపుర కాంగ్రెసు తీర్మానాను సారముగ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆక్టులో 91, 92 సెక్షనులు రద్దుచేసి, పూర్తి అసంపూర్తి మినహాయింపు ప్రాంతములను వెల్లడి ప్రదేశములతో కలిపివేయవలెనన్నదను తమ నిశ్చితాభిప్రాయమును తీర్మానరూపమున వెల్లడించి, అందువిషయమై అవసరమైన చర్య తీసుకో వలసినదిగా మద్రాసు శాసన సభాసభ్యులను, ప్రభుత్వమును, యీ సభవారు కోరుచున్నారు.

2. ఆంధ్రరాష్ట్ర ఏజెన్సీ ప్రజల సంఘ కనీస పుకోర్కెల ప్రణాళిక నీసభవారు అంగీకరించి వెంటనే అమలుపర్చవలసినదిగా మద్రాసు ప్రభుత్వమును కోరుచున్నారు.

3. కొండజాతుల ప్రజల పరిస్థితులగురించి విచారణ చేసి, వారి అభివృద్ధికై ఎట్టి చర్యలు అవసరమో సూచించుచు త్వరలో నివేదిక తయారుచేయుటకై శాసనసభాసభ్యులతోకూడిన ఒక విచారణ సంఘము నేర్పరచి, పిమ్మట ఆ నివేదికపై వలయు చర్య తీసుకొనవలసినదిగా మద్రాసుప్రభుత్వమును,శాసనసభాసభ్యులను, ఈ సభవారు కోరుచున్నారు.

కొండజాతులవారి దుస్థితి

4. కొండజాతుల ప్రజల అమాయకత్వము, విద్యలేనితనం, అవకాశంగా తీసుకొని కొందరు శాసన విరుద్ధముగను అక్రమముగను, తప్పుడు కాగితములు సృష్టించి, మాయచేసి జబర్దస్తీగ కొండజాతుల ప్రజల భూములను విశేషముగ స్వాధీనపర్చుకొనిరి. అందువలన అదవులన్నిటికి అనేకబాధలుపడి భూములు బయలుచేసిన ఆదిమ నివాసులైన కొండ ప్రజలకు నేడు వ్యవసాయం చేసుకొనుటకు భూమి లేకుండాపోయినది. కావున పై విధముగ అన్యాక్రాంతము కాబడిన భూములనుండి కోర్టు వ్యవహారము మొదలగునవితెలియని వీరియొక్క పిటీషన్లను దావాలతో నిమిత్తం లేకుండా, వివిధ ప్రాంతాలనుంచి సుమారు 1000 మంది కొండ ప్రజల ప్రతినిధులు హాజరైన ఈ మహాసభలో ఏకగ్రీవముగా అంగీకరింపబడిన ఈ తీర్మానమే కొండజాతుల ప్రజల కోరికగా భావించి వెంటనే రాష్ట్రములోని అసంపూర్తి మినహాయింపు ప్రాంతములలోని కొండజాతులు గాని, యితర అవసరమైన కొండజాతులవారి స్వాధీనములోని భూముల క్రయవిక్రయములను పరిశీలించి, అన్యాయముగ స్వాధీనపర్చుకొనిన భూములను వివరించి 30-6-39 వ తేదీలోగా కొండజాతుల ప్రజలకు యిప్పించవలసినదిగా రివెన్యూ మంత్రి గారిని,మద్రాసు ప్రభుత్వమును ఈ సభవారు కోరుచున్నారు.

5. ౦ ఎకరములకు పైబడినవారి భూములు యివ్వరాదనే నియమము కొండజాతుల విషయములో పాటించక, దరఖాస్తులు చేసినంతనే భూములులేని కొండజాతుల ప్రజలకు అమ్ముకునే హక్కు లేకుండా 15 ఎకరములవరకు వెంటనే యిప్పించవలెనినదిగా మద్రాసు ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

మద్యనిషేధము

6. ఏజెన్సీలోని సారాయి దుకాణములన్నియు 1—4—1939 వ తేదీనుండి పూర్తిగా తీసివేయవలసినదిగా మద్రాసు ప్రభుత్వము నీ సభవారు కోరుచున్నారు.

7. కాలారంభములో అనావృష్టిచేతను, కాలాంతమున అతివృష్టిచేతను, నవంబరు నెలలో తుపానుచేతను, ఏజెన్సీలోని రైతులు, పశువులకు, విశేషనష్టము సంభవించుట వలన రైతులు భూములపై పన్నులు చెల్లించుకోలేని స్థితికి వచ్చిరి. అందువలన గవర్నమెంటు భూములకు, జమీందారీ భూములకు యీసంవత్సరము పన్నులు పూర్తిగా రిమిషన్ యిప్పించు ఏర్పాటు చేయించవలసినదిగా మద్రాసు ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

తుపానువలన విపరీత నష్టములకు లోనై తినతిండి నిలవనీడలేక బాధపడుచున్న ఏజెన్సీ ప్రజలకు తక్షణం తగుసహాయం చేయవలసినదిగా మద్రాసు ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

8. తినుటకు తిండి, పీల్చుటకు ఆరోగ్యకరమైన గాలి, లేక బాధపడుచున్న కొండజాతుల ప్రజలకు త్రాగుటకు శుభ్రమైన నీరు కూడలేదు. నూతులు త్రవ్వుకొనినను కొలది నూతులలో నీరురాదు. వచ్చినను మంచినీరు రాదు. అట్లు విశేషముగ బాధపడుచున్న యీ ప్రజలకు తాము మంచినీటికై ప్రత్యేకించిన 15 లక్షలలోను ఏజన్సీకి ఎక్కువ భాగము ప్రత్యేకించి మంచినీటి కరువును నిర్మూలము చేయవలసినదిగా మద్రాసు ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

జ్వరబాధలు

9. 5515 చ॥ మైళ్ళ విస్తీర్ణము, 2029 గ్రామములు, 3,58,386 జనసంఖ్య, గల ఈ అసంపూర్తి మినహాయింపు ప్రాంతములలో మలేరియా "బ్లాక్ వాటర్" జ్వరము, కోయజబ్బు మొదలగు జబ్బులచే విశేషముగా బాధపడుచుండ, ప్రభుత్వముయొక్క వైద్యసహాయము బహు తక్కువగాయున్నది. ఆట్టితరి గత సంవత్సరము మద్రాసు ప్రభుత్వము క్రొత్తగా ఏర్పరచిన 42 డిస్పెన్సరీలలోను నియమించిన 150 మంది మంత్రసానులలో ఒక్కరినిగాని ఏజెన్సీ ప్రాంతములకు యివ్వలేదు. కావున యీ సంపూర్ణమైనసమయామన్య ప్రాంతములయెడ తగు శ్రద్ధవహించి, అవసరమైనచోట్ల సంపూర్ణమైన వైద్యసహాయము చేయవలసినదిగా మద్రాసు ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

10. ఏజెన్సీలో కొన్ని గ్రామములకు వర్షాకాలమందు రవాణా అవకాశములు లేకుండుటచే విపరీతమైన బాధలు కలుగుచున్నవి. వ్యవసాయమునకు ఎట్టి సౌకర్యములు లేకుండా పోయినవి. కావున అట్టి గ్రామములకు కనీసము వెంటనైనా రోడ్లను రిజర్వు ను మార్చవలసినదిగా ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

11. వెట్టి చేయించరాదని ప్రభుత్వము ప్రకటించినను, కొండజాతుల రైతులు పనులు చేసుకోనీయకుండగను, కూలీలకు సరియగు కూలి యివ్వక, కాపులలో నిర్బంధముగా ప్రభుత్వోద్యోగులు కూలీ చేయించుచున్నారు. ఇట్టి నిర్బంధము, అక్రమము జరుగకుండా వెంటనే తగుచర్య తీసుకోవలసినదిగా ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

రహదారీ సౌకర్యములు

12. ఏజెన్సీ ప్రాంతముల అభివృద్ధికి రహదారీ సౌకర్యముల వృద్ధియే ముఖ్యవసరమని జమీందారీ విచారణ సంఘ నివేదికలోను, సైమన్ కమిషన్ రిపోర్టులోను, తూ. గో. జిల్లా ఏజెన్సీ అడ్మినిస్ట్రేషన్ రిపోర్టులోను తెలియపర్చియున్నారు. తూ. గో. ఏజెన్సీ వర్తకం వృద్ధిచెంది, ఆ ప్రాంతీయులు అభివృద్ధి చేయుటకు ప్రధానమైన లక్ష్మీనరసాపురముగా పోలవరం డివిజన్ మారేడుమిల్లి నుంచి భద్రాచలం తాలూకా కూనవరం వరకు కలుపుటకు యిది వరలో శాంక్షను అయినది. అది త్వరగా పూర్తిఅగుటకు వలయు ధనమును వెంటనే శాంక్షను చేయవలసినదిగా మద్రాసు ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

13. వెల్లడిలో స్థానిక సంస్థలవలె ఏజెన్సీ లోకూడ జిల్లాబోర్డు మొదలగు స్థానిక సంస్థలకు ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే హక్కు ఏజన్సీ ప్రజలకు కలుగునటుల 'ఏజెన్సీ ప్రాంతములకు వర్తింపు లోకల్‌బోర్డు ఆక్టును' సవరించ వలసినదిగా మద్రాసు ప్రభుత్వమును యీసభవారు కోరుచున్నారు.

14. ప్రభుత్వోద్యోగులు అటవికులను అన్యాయముగను, చట్టవిరుద్ధముగను చేయుచున్న దౌర్జన్యములు, లంచగొండి తనము మొదలగు విషయముల గురించి వెంటనే తగు చర్య తీసుకొన వలసినదిగా మద్రాసు ప్రభుత్వమును ఈ సభవారు కోరుచున్నారు.

15. శ్రీ ప్రకాశంగారి కోరిక ననుసరించి ఏజెన్సీ ప్రజలలో రాజకీయ చైతన్య విజ్ఞానమును పెంపొందింప చేయుటకు గాను ఆంధ్రమున మాసపత్రిక ప్రకటించుటకు జిల్లా కాంగ్రెసుగారి డిక్లరేషన్ కోరగా జరిగి 13 ను 250 — లు ధరావతుకోరుట సాధారణ పౌరసత్వపు హక్కులకు భంగమని తలంచి, సదరు కలెక్టరుగారి చర్యను నిరసించుచు పౌరసత్వపు హక్కులు కాపాడవలెనని ఎన్నికల ప్రణాళికలో వాగ్దానముచేసిన కాంగ్రెసు ప్రభుత్వమును అందువిషయమై తగు చర్య తీసుకొని, ఎట్టి ధరావతు లేకుండా సదరు పత్రికలకు డిక్లరేషన్లు యివ్వవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

జమీందారీ కమిటీ రిపోర్టులో సవరణలు

16. ప్రస్తుత జమీందారీపద్ధతి రద్దుగాక తప్పదనియు, అట్లు జరిగినగాని దేశముయొక్క ఆర్థిక, రాజకీయ, అభివృద్ధిసాధ్యముకాదనియు యీ సభవారు విశ్వసించుచున్నారు. అయినను, జమీందారీవిచారణ సంఘమువారు గత 136 సంవత్సరములనుండి జమీన్ రైతులు భరించుచున్న వాయిదాకిస్తువారమును తగ్గించుటకును, అతితరమైన కొన్ని కష్టములను తొలగించుటకును, ప్రాథమికగా తయారుచేసిన సూచనలకు యీ సభవారు పైకమిటీ వారికి కృతజ్ఞతాపూర్వకమైన వందనములను తెలియ జేయుచున్నారు.

17. కొన్ని జమీందారీలలో, ముఖ్యముగా గంగోలు జమీందారీలో, సేరీలు అనే పేరుతో ఆక్రమింపబడిన రైతీ-యినాం, సాముదాయిక, భూములపట్ల రైతులకు న్యాయము కలుగజేయుటకుగాను, ప్రభుత్వనివేదికయందు సూచనలు లేకపోవుటకు యీసభవారు చింతిల్లుచున్నారు. జమీందార్లచేత ఆక్రమించుకోబడిన రైతీ — యినాం - సాముదాయిక భూములను ఆ యా తరగతి ప్రజలకు తిరిగి స్వాధీనము చేయబడునట్లు స్పష్టముగా రాబోవు భూమి సవరణచట్టములో ఏర్పాటుచేయవలెనని ప్రభుత్వమువారిని, శాసనసభ్యులను యీసభవారు కోరుచున్నారు.

18. ఏజన్సీ జమీందారీల భూముల విషయములో పై కమిటీవారు చేసిన "గయాళు భూములను ఇతరుల కియ్యుటకు నిమిత్తం విడదీయవలెను"అను సిఫార్సులో, ఏజన్సీప్రాంతమందలి భూములు లేని వ్యవసాయకులకును, వ్యవసాయకూలీలకును, పేదరైతులకును, నిరుద్యోగులకును, సరిపడిన భూములు యిచ్చిన తరువాతనే యితరుల కివ్వబడును, అను అర్థం వచ్చేలాగున స్పష్టముగ ప్రకటించవలెనని మద్రాసు ప్రభుత్వమును యీసభవారుకోరుచున్నారు.

19. చింతపల్లికి పైగానున్న భాగమును, నూగూరు తాలూకానున్ను, ఏజన్సీగాఉంచి మిగత భాగమును వెల్లడిగా మార్చవలెను" అని పై కమిటీవారుచేసిన సిఫార్సు తృప్తికరముగాలేదు. కాబట్టి ఏవిధమైనమినహాయింపు లేకుండా, యావత్తు ఏజన్సీ ప్రదేశమును వెల్లడి లో చేర్పవలెనని యీసభవారు కోరుచున్నారు.

మునగాల దుండగాలు

(8 వ పేజీ తరువాయి)

వారిచ్చు తక్కువ కూలికి కచ్చూర్తి పదము అనే పట్టుదలతో తీసుకొనుటకు నిరాకరించారు. కూలీలందరూ జమీన్‌రైతు సంఘాధ్యక్షుని వెంటబెట్టుకొని, ది 19-12-38 న రాజాగారివద్దకు పోతే మీరు పోలీసు పిటీషన్ పెట్టుకోండిగాని నావద్దకు వస్తానికి వీలులేదు, అని రాజాగారు నౌకరు ద్వారా కబురు పంపారు. 72 మంది వృద్ధులు, బాలింతలు, చూలింతలు 14 రోజులు చెమటోడ్చి కష్టపడి తమకు రావలసిన కూలిని అడుగబోతే, కూలికై పోస్టులో పిటీషనును పంపుకోమనుట ఏ ధర్మశాస్త్రం మంగీకరిస్తుందో! జమీందారీలలోగాక మరేప్రదేశమందైనా ఉన్నదో!

దేవాలయాలలోకూడా దౌర్జన్యాలే

శిరిపురంలో శ్రీరంగనాయకస్వామి ఆలయం గ్రామానికి అరమైలు దూరంగా చేలల్లో ఉన్నది. ఆ దేవాలయ అర్చకులు కాంగ్రెసులో చేరారను కార్పణ్యంతో ఎస్టేటువారు ఒక రాత్రిపోయి దేవాలయ తలుపులను బలవంతంగా తెరచి ఆక్రమించుకొన్నారు. క్రొత్త అర్చకునితెచ్చిపెట్టారు. ఆదేవాలయంలో సేవజేస్తున్న కుమ్మర్లు కాంగ్రెసులో చేరినారన్న కారణంతో వారిని దేవాలయ సేవలనుండి తొలగించారు. దేవాలయ ప్రాకారంలో వున్న బావినుండి నీళ్ళను చేదుకోనివ్వవలదని అర్చకులకు ఆజ్ఞాపించారు. ఫలితంగా కుమ్మర్లు అరమైలు దూరం గ్రామంలోకి పోయి నీళ్ళను తెచ్చుకుంటున్నారు.

రేపాలలోవున్న దేవాలయాలలో సేవజేస్తున్న చాకలివారు, మంగలివారు, కుమ్మరివారువగైరా కాంగ్రెసులో జేరారు. కాబట్టి దీపావలినాడు దేవుని ఊరేగింపుకు కాగడాలు వేయుటకై మంగలివారు రాగా, రావలదని నిషేధించారు. మంగలివారిని రానీయనిదే వాహనం మోయటానికి రామని చాకలివారు నిరాకరించారు. నడిగూడెమునుండి కొందరను తెచ్చి ఊరేగింపులను సాగించాలని ఎస్టేటువారు చేసిన ప్రయత్నాలు కూడా వ్యర్థమయినాయి. ఈవిధంగా ఎస్టేటువారి సాంఘిక బహిష్కారంవల్ల ధర్మకార్యమగు దైవపూజలు, ఊరేగింపులు, పండుగనాడేనిల్చిపోయినాయి. కాబట్టి ప్రజలు తామే ఉత్సవాన్ని జర్పదలచుకొన్నారు. శ్రీరాముల పటాన్ని, గాంధి, నెహ్రూ, బోసు, రంగాగార్ల పటాలను పెట్టి, మేళ తాళాలతో పండుగ రెండవనాడు ఊరేగింపు బయలుదేర దీసారు. బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. గ్రామమంతా పరిశుభ్రంచేసి, ముగ్గులు తోరణాలతో అలంకరించారు. ప్రజలుఅడుగడుగునా హారతులను, కానుకలను సమర్పించారు. నడిగూడెం నుండి బ్యాండు మేళము, చుట్టు ప్రక్కల గ్రామాలనుండి సన్నాయి, డప్పుల వాయిద్యములు వచ్చాయి. జాతీయ గీతాలు, రైతుగీతాలు, జయజయధ్వానాలు మిన్నుముట్టాయి. బ్రహ్మాండమయిన సభ జరిగినది.

రౌడీల రాజ్యం

ఎస్టేటు అంతటను దుష్ప్రచారములను ఎస్టేటువారు వ్యాపింపజేస్తున్నారు. కొంపలు తగులబెట్టుతారట! ఖూనీలుచేస్తారట! పట్టపగలు నడివీధిలో నడిగూడెంలో 10, 12 మంది రౌడీలు కత్తులతో కొందరు మీటింగు ప్రయత్నాలలో ఉండగా,వారిని బెదరించుటకు మొన్న 19 వ తేదీని తిరిగారు. నైజాం గ్రామమైన తొట్టూరు నుంచి రౌడీలను తెస్తానికి కారు పంపామని అంటున్నారు. కాంగ్రెసు ప్రచారకుల్ని ప్రభుత్వం అరెస్టు చేసిందనీ, కాంగ్రెసు సంఘం డబ్బుతో లాలూచీ పడ్డదనీ, ప్రచారం సాగించారు. ఈవిధంగా జమీందారీ పక్షీయులు ప్రజలను సాంఘికంగా బహిష్కరించుట వల్ల, అబద్ధ ప్రచారంవల్ల, దుర్భింధలను వ్యాపింపజేయుటవల్ల, బెదరు పుట్టించుటకై అనేక పన్నాగాలను పన్నుతున్నారు. ఏ విధంగాను పరిపాలనలో మార్పు



బెంగాల్ రైతు నాయకులు

రాక అక్రమాలు, దౌర్జన్యాలు వృద్ధియే ఆగుతున్నాయి. ప్రజలీవిధంగా స్వతంత్రులు కాబోవ్చారేయను దురాగ్రహంతో ఈఒత్తిడి ఇనుమడించింది.

రైతులమొర అరణ్యరోదనం

పోనీ, ప్రభుత్వమైనా చేయగల సహాయాన్ని చేయుటలేదు. పైగా అచ్చటి పోలీసు సబు ఇన్స్పెక్టరు బదిలీ అయిపోతూ, "నేనుపెట్టినకేసులలోంచి రైతులు తప్పించుకు బైటపడ్డప్పుడు చూస్తానులే" అని బెదరించాడు. ఈవిధంగా అక్రమవర్తనులగు అధికారులు జమీందారీ పక్షంతో లాలూచీ పడ్డారని ఘంటాపథంగా చెప్పవచ్చును. అట్టి అక్రమవర్తనులగు పోలీసు ఇన్స్పెక్టర్లపై ఇటీవల చర్యతీసుకోబడిందని తెలుస్తుంది. జమీందారీ పక్షీయులు పంపిన రిపోర్టులపై అనేక కేసులు పెట్టబడినవి. రైతులు పెట్టుకొన్న అనేక రిపోర్టులు మాత్రం బుట్టదాఖలైనాయి. జమీందారు పెట్టుకున్న రిపోర్టులపై విచారణ లేకుండానే ఎక్సపార్టీ డిక్రీగా, సె. 144 క్రింద నిషేధాజ్ఞ యివ్వబడింది. జమీందారీ పక్షంవారు అక్రమంగా శిస్తుల జప్తులకై వస్తున్నారు గాన సె. 144 క్రింద ఆర్డరును జారీచేయవలసినదని, రైతులుచేసినమొర అరణ్యరోదన మైనది.

పోలీసుల అసత్యపు రిపోర్టులు

స్థానికంగా ఉండే పోలీసులు త్రాగుబోతులై, కాంగ్రెసు ప్రచారకుల్ని దూషించుట, తప్పుడు రిపోర్టులు చేయుట జర్గుతూవున్నది. గాని పైఅధికారులు వాటి విషయంలో చర్యగైకొనుటలేదు. నేను శిస్తుల నిచ్చుటకు నిరాకరించవలెనని రేపాల, శిరిపురం గ్రామాలలో ఉపన్యసించినట్లు అచ్చటి పోలీసుల రిపోర్టు. కాని ఆసభజరిగిన మరునాడే రేపాలలో ఒక్కగంటలో రు 850/-ల శిస్తును రైతులు ఎట్టి ఆర్భాటం లేకుండా చెల్లించారని రిపోర్టు, వెంటనే మరియొక రిపోర్టు, శిరిపురంలో ఒక కుమ్మరి తన పొలంలోని తన చెట్లను కొట్టుకొనగా, జమీందారుచేనిలో కొట్టుకున్నట్లు అచ్చటి పోలీసుల రిపోర్టు. ఆపోలీసు రిపోర్టు తప్పని ఇన్స్పెక్టరుగారు ఆరైతును చెట్లను తీసుకపోవలసినదిగా ఆర్డరువేయుట, రైతు ఊరేగింపు జర్గుతూవుండగా పోలీసు తప్పత్రాగి, కాంగ్రెసు ప్రచారకుని తిట్టెనని కంప్లెయింటు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సర్కిలు ఇన్స్పెక్టర్లు, వెళ్ళి ఆ పోలీసుని మందలించివచ్చుట, కాంగ్రెసు ప్రచారకుల చర్యలను కనిపెట్టుటకై పోలీసునిఘా, ఉపన్యాసాలను వ్రాసుకొంటానికై షార్టుహాండు ఇన్స్పెక్టర్లు, 18 మంది శిరిపురం గ్రామస్థులపై పోలీసులుపెట్టిన దొమ్మీకేసులో జమీందారు తన ప్రైవేటు వకీలునుపెట్టి వాదించుటకు (తాను కేసులో ఒక పార్టీగాకపోయినా) కలెక్టరు అనుజ్ఞనిచ్చుట, ఈవిధంగా ప్రభుత్వ చర్యలు రైతులకు వ్యతిరేకంగాను, జమీందారుకు అనుకూలంగాను పరిణమిస్తున్నాయి. జమీందారుల శక్తి సామర్థ్యాల్ని కాంగ్రెసు ప్రభుత్వం గమనించకపోవుటవల్ల రైతులకు హానికల్గుచున్నది. కాబట్టి రైతులకు మేలు జేయలేకపోవుటయే గాక, జమీందారీ పక్షీయులుచేయుచున్న అక్రమాలు, దౌర్జన్యాలను అరికట్టుటకు కూడా ప్రభుత్వం అసమర్థమగుచున్నది.

కాశేశ్వరరావుగారి ఆరోపణలకు ఆధారములున్నవా?

ఇట్టి పరిస్థితులలో, మునగాల జమీన్‌రైతుసంఘం వారవలంబించిన పద్ధతి తప్ప మరేదియు సరియైన దయ్యేదిదికాదు. తమకు ప్రస్తుతమున్న చట్టముల ప్రకారం కల్గు హక్కులనైనా వారు పొందాలంటే, జమీందారీ దౌర్జన్యాలను ఎదుర్కొనకతప్పదు. అట్టి దౌర్జన్యాల నెదుర్కొనకపోయారా, మానవులవలె జీవించుటే కష్టసాధ్యము. ఈరెండింటిలో వారు తమ హక్కులను సంపాదించుకొనుటకై ఆందోళన, పోరాటపద్ధతులనే ఆశ్రయించారు. ధర్మసమ్మత మయిన వారి ఈపోరాటానికి కాంగ్రెసు సంఘము సహాయము జేయుటలో తమ ధర్మాన్ని తాము నిర్వర్తించుటేగాక కాంగ్రెసును ప్రజాప్రతినిధి సంస్థగా జేయుటకు తోడ్పడ్డారు. అనుల్లంఘనీయమైన పరిస్థితులలో రైతులు, కాంగ్రెసు సంఘం, అనుసరించిన పంథా సరియైనది కాదని ఎవరు వాదించగలరు?

పోలీసులు జోక్యం కల్గించుకుంటారని పంతులుగారనుట భావ్యంకాదు. కాంగ్రెసువాది యెవ్వడు తన కార్యక్రమాన్ని సరియైన పద్ధతులతో నడుపుతుంటే ఏ పోలీసులవల్లనైనా నిర్బంధము కల్గుతుందేమోనని భయపడడు. రైతు-జమీందారుసంఘర్షణలో ప్రభుత్వం తటస్థంగా ఉండుట వాంఛనీయమే కాని, జమీందారీ పద్ధతికి రక్షణయైన ప్రభుత్వం ఎన్నడు అట్లు తటస్థ భావంతో ఊరకుండజాలదు. ఇట్టి సందర్భంలో, పంతులుగారి మాటలకెట్టి వ్యాఖ్యానములను స్థానికాధికారులు తీస్తారో, దానిపై వారిముందుగతి ఎట్లు పరిణమిస్తుందో చూడవలసియున్నది. ముఖ్యంగా మునగాల ఎస్టేటు వారికి, కాశేశ్వరరావుగారికి సన్నిహిత సంబంధాలున్న పరిస్థితులలో, పొరపాటుగా అనేక అపోహలకు దారితీయవచ్చునని భావిస్తున్నాను.

★ అయ్యదేవరవారి ఆర్భాటాలు ★

మునగాల ఎస్టేటు కలకోవ గ్రామ కూలీలు తమకు జమీందారుగారివ్వవలసిన కూలిని రాబట్టు కొనుటకు ది 20-12-38 నుంచి కోటముందు జమీన్ రైతు సంఘాధ్యక్షులగు వెంకటరామనరసయ్యగారి ఆధ్వర్యమున సత్యాగ్రహమును సాగించిరి. ఎస్టేటు నందలి ప్రజలందరను సానుభూతిని కన్పరచి సత్యాగ్రహులకు అ ద్భు త మై న ప్రోత్సాహమొసగిరి. 3 రోజులు సత్యాగ్రహము తీవ్రముగా సాగినను జమీందారుగారు కూలీలకు న్యాయమైన కూలి నిచ్చుటకు అంగీకరించలేదు. అంతట ప్రజలు కోటలో ప్రవేశించబోవుచున్నారను ఒకరిపోర్టునాగా, ది 23-12-38 రాత్రి జిల్లాకలెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు, సబ్ కలెక్టరు 3 లారీల రిజర్వు పోలీసులు టౌను పోలీసులుతో, నడిగూడెం వెళ్లిరి. వీరితోబాటు పార్లమెంటరీ కార్యదర్శులగు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు బి. యస్. మూ ర్తి గా రలున్నూ వె ళ్లి రి. 24-12-38 ఉదయమున జమీందారుగారిని, కుమారరాజాగారిని, జమీన్ రైతు సంఘ ముఖ్యులను, కాంగ్రెస్ ప్రచారకులను, కలెక్టరుగారు మునగాల పిలిపించి, విచారణ సాగించిరి. ప్రజలు దౌర్జన్యముగా కోటలోనికి ప్రవేశించదలచినట్లును జమీందారీ పక్షీయులను సాంఘికముగా బహిష్కరిస్తున్నట్లును, శిస్తుల నిరాకరణను ప్రారంభించినట్లును, కొన్ని ఆరోపణలను కాళేశ్వరరావుగారు మోపిరి. రైతుల పక్షమున జమీన్ రైతు సంఘ కార్యదర్శి వెలిదండ రంగారావుగారు ఆ ఆరోపణలన్నియు, కల్పితములని ఋజువుపర్చి ఎస్టేటువారు తమ్ము పెట్టు బాధలను ఋజువు చేసిరి. కాళేశ్వరరావుగారు తెచ్చిన ఆరోపణలన్నిటికిన్ని రంగారావుగారు తగు సమాధానములనిచ్చి, రైతుల ఆందోళన సకారణమని ఋజువుచేసిరి. అంతట కలెక్టరుగారు తాను జమీందారు-రైతులమధ్యనున్న వివాదములనన్నింటిని పరిష్కరించి సమాధానము కుదిర్చెదననియు, ది 27-12-38 కి జమీన్ రైతు సంఘ కార్య సంఘమువారిని, జమీన్దారు, కుమారరాజా గార్లను బెజవాడ రమ్మనిరి.

కొందరు ఎస్టేటు ఉద్యోగులున్నూ, ఒక రివిన్యూ ఇనస్పెక్టరున్నూ, ఒక కరణమున్నూ, తమ కెట్టి సహాయము కలుగకుండా ప్రజలు అన్ని కులస్థులచేతను, బహిష్కరింపజేసినట్లు తెల్పుకొనిరి. దానికి జవాబుగా రంగారావుగారు అవి బహిష్కరణ గాదనియు, వెట్టిజేయుట ప్రజలు మానుకున్నారనియు, కంప్లెయింటుచేసిన ఉద్యోగుల అక్రమాలను ఋజువుపర్చెదననియు, ఎస్టేటువారే తమ్ము సాంఘికముగా బహిష్కరిస్తున్నారనియు, ఉదాహరణ పూర్వకముగా తెల్పెను. కలెక్టరుగారున్నూ ఈ విషయంలో తానేమియు చేయలేననియు, తాను స్వయంగా గద్దము చేసుకొనుచున్నట్లే మంగళ్ళ రానితో ఇతరులున్నూ చేసుకోవలెనని తెల్పెను.

ఆనాడు సాయంత్రమే కలకోవ కూలీల తగాదాను బెజవాడ సబ్ కలెక్టరుగారు విచారణ గావించిరి. కూలీలు తమకు ప్రారంభంలో ఇస్తామని వాగ్దానము చేసిన యకరానికి 4 కుంచల ధాన్యం చొ॥ ఇచ్చిననే తీసుకుంటా మనిరి. రైతులు 4 కుంచలు చొ॥ కూలి ఇవ్వేదీ, లేనిదీ తెలుసుకొనుటకై కలెక్టరు గారు రోడ్డు మీద పోవుచున్న కొక్కిరేని రైతులను పిల్చి విచారణ చేయగా, వారు తాము యెకరానికి 4 కుంచల ధాన్యము చొ॥ ఇస్తున్నట్లు తెల్పిరి. దానిపై కలెక్టరుగారు వారివద్ద స్టేటుమెంట్లు తీసుకొని, కూలీలకు 4 కుంచలు చొ॥ కూలి ఇప్పిస్తామని వాగ్దానం చేసిరి. మిమ్మట కూలీల కోర్కెపై కూలి ధాన్యాన్ని కలకోవలోనే ఇప్పించెదమనియు, కోత కోసినచేల్లో ధాన్యాన్నే ఇప్పిస్తామనియు, వాగ్దానము చేసిరి. ఈవిధంగా కలకోవ కూలీల పోరాటము జయప్రదము గాంచినది. ఆనాటి రాత్రే రిజర్వు పోలీసులు బెజవాడ తిరిగి వెళ్ళిపోయినవి.

కాళేశ్వరరావుగారు మునగాల రైతుల వ్యవహారాలలో కాంగ్రెసు జోక్యము కల్గించుకోదని తమతో వేటపాలయ్య గారు చెప్పారని, ఎర్రజెండా తమది కాదనీ, సోషలిస్టులదనీ, దానిని తీసివేయాలనీ, కాంగ్రెసు ప్రచారకులగు అంజనేయులు, పరంధామయ్య గార్లు ఎస్టేటులో వున్నచో రాజీ కుదరదనీ, రాజీ కుదరని పక్షాన ఆ ఎస్టేటులో ప్రజలు తమవారు కారని చెప్పెదమనీ, కాంగ్రెసు ప్రజలనేతృత్వంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి లోబడియున్న కలెక్టరు, సూపరింటెండెంటు మొదలగువారు ఇంతవరకు ఊరుకున్నారనీ, కాంగ్రెసు మనుష్యులు కారని తెల్పిన మిమ్మట పోలీసులు కాల్పులు కాల్చెదరనీ, అరెస్టులు చేసెదరనీ, ఈ హంగామా జరుగకుండా రాజీ పడుట మంచిదనీ, హెచ్చరించారు.

రైతులోకం

(7 వ పేజీ తరువాయి)

ప్రారంభించినప్పటికే నౌకర్లు పలుగు—పారలతో బెదరించి పాకను పూర్తి చేసిరి.

2. మాజేరు గ్రామ మాదిగ కులస్థులు, ముదునూరి రాముడు వగయిరాలు 10 సంవత్సరములనుంచి పెంచుకొనుచున్న కరక్కాయ చెట్లు మొన్న గాలివానకు పడిపోగా, 7 చెట్లను జమీందారుగారి నౌకర్లు, నిఘామాను అయిన గద్దె కోదండరామయ్యగారు స్వాధీనము చేసుకొని, జమీందారుగారి ఠాణాలో వేయించుకొనిరట. ఎస్టేటు మానేజరుగారితో యీవిషయము చెప్పుకోగా, చెట్లను మాదిగలకే ఇచ్చివేయుమని ఆర్డరు ఇచ్చిరి. నౌకర్లు చెప్పినమాటలు విని చెట్లను యిప్పించక వెళ్ళిపోయారట.

3. మాజేటి గ్రామ మంచు పిల్లవాని చెరువును జమీన్దారుగారు ఆక్రమించి గ్రామ పశువుల రాసిక్యాడ పోవుటయే గాక, దాపురోవున్న పంచను సోదరులు మంచి నీటి నూతి వద్దకు దారిని పోనుకొనుటకు కూడా అడ్డు తగులుచూ, గ్రామస్థులను చాలా హింసించుచున్నారు.

4. సదరు పిల్లివాని చెరువు ప్రక్క యార్లగడ్డ రామయ్య, అడ్డేపల్లి రామయ్య వగైరా రైతులు తమసొంతపొలములనుపరిహద్దు గోడలు పెట్టుకొనుచుండగా, ఎస్టేటు ఉ ద్యో గ స్థు లు గోడలు పెట్టుకొననివ్వక అడ్డుతగులుచున్నారు.

5. పూర్వం దాలిపర్తి నారాయణమూర్తిగారి పెద్దంచే మాజేరులో త్రవ్వించబడిన చెరువుకు కట్టపై నున్న చెట్లు 25 వ తేదీ ఉప్పెన వల్ల పడిపోగా, చెరువు మరమ్మతు వగైరాలకు గ్రామ రైతులు పాటపెట్టి అమ్మివేసిరి. సదరు చెట్లను కొన్న బొడ్డు నిచ్చెయ్య గారు వాటిని తెచ్చుకొనుమందిగా సముద్రాల గారు అపించి, 3 రోజులలో కారణము చెప్పెదమని అగమని, 10 రోజులయినప్పటికి సమాధాన మీయలేదట.

6. గుంటు సుబ్బారావు అనే ఒక కోమటి బయట సమంది యుండగా, సముద్రాల గారైన యార్లగడ్డ వెంకట కృష్ణయ్య గారు అ దారిని విప్పుమందిరి. సదరు సుబ్బారావు లేవలేదనే కోపంతో అతని గొడ్లను తోలుకొనిపోయి జమీందారుగారి దొడ్లో కట్టివేసి, కోమటికొరకు కబురుచేయగా అతడు వెళ్ళ నిరాకరించెను. ఆ గొడ్లకు మేత సహితము వేయక నాల్గవరోజున బోగిరెడ్డిపల్లి గ్రామ బంచెలవొద్దికి తోలిరట.

తిరువూరు తాలూకా రైతులకు విజ్ఞప్తి

తిరువూరు తాలూకా కాంగ్రెస్ సంఘాధ్యక్షులైన శ్రీ మురుకుట్ల వెంకటప్పయ్య గారు యిట్లు వ్రాయుచున్నారు.

ప్రభుత్వంవారు జమిందారీ విచారణకమిటీ యేర్పాటుచేసినది మొదలు ఆకమిటీయెదుట రైతులు సాక్ష్యం యివ్వకుండా చేయుటకుగాను జమీందార్లు అనేక నిర్బంధములను పెట్టిరి. సాక్ష్యములు యిచ్చినవారిని వారికి సహాయం చేసినవారిని అనేకవిధముల హింసించిరి. తమ ప్రతినిధిద్వారా యీరిపోర్టు త్వరగా వెలువడకుండా అడ్డంకులను కలిగించిరి. గవర్నరుగారివద్దకువెళ్లి ఈరిపోర్టును ప్రకటించకుండా బిల్లు పెట్టకుండా చేయుకొనిరి. గాని ఫలితము కలుగక, రిపోర్టు బయటపడినది. రిపోర్టు బయటపడక పూర్వమునుండియే జమీందార్లు యీబిల్లు శాసనసభయందు ఆమోదింపబడకుండ చేయవలెనని గవర్నరు గవర్నరు జనరల్ గార్ల సంతకములు కాకుండ చేయవలెననియు, సంతకము పెట్టిన ఫెడరల్ కోర్టుద్వారా వ్యవహారం జరిపి, ఈచట్టము అమలు జరుగకుండా నిరోధించవలెననియు, అట్లు జరుగక పోయినను కాల వ్యవధియైన జరుపవలెననియు ప్రయత్నించుచున్నారు. ఈకార్యక్రమం జరుపుటకు పది లక్షల రూపాయలు ఫండు వసూలు చేసినారట.

జమీందార్లు ఈబిల్లునుగూర్చి ఎప్పుడెప్పుడు ఏమి చేయుచున్నది తెలుసుకొనుచూ, ఈ బిల్లు చట్టమై అమలులోనికి వచ్చువరకును నిరంతరము గ్రామములలో ప్రచారము చేసి, కరపత్రములను వేయించి పంచిపెట్టి, పత్రికలలో ప్రకటించియూ, జమీందార్లు చేయు కుట్రలను సాగకుండా రైతులందరిని ఏకముజేసి ప్రభుత్వంవారు జమీందారుల అలజడికి భయపడి లొంగిపోయి ఈబిల్లును అపుచేయకుండా చట్టముగా చేయువరకు తీవ్రముగా కృషిసలుపుటకునుఆంధ్రరాష్ట్ర రైతుసంఘంవారు నిశ్చయించుకున్నారు. కాని యీపని సంపూర్ణముగా జయము పొందుటకు జమీందారీ ప్రదేశములలో అనేకమంది చదువను వ్రాయను వచ్చినవారు కనీసం పది గ్రామములకు కలిసి అనుదుగురయినా సర్వకాల సర్వావస్థలయందు సేవ చేయుటకు సంసిద్ధులుగా యుండు మనుష్యులు ఈ సంఘంవారికి సహాయము చేయుటకు పూనుకొనవలెను. వారు రాష్ట్ర సంఘంవారి సలహాల ప్రకారం పని చేయవలెనంటే, ఈసంఘంవారికి కొంతధనము అవసరం. జమీందార్లు నూరు రూపాయలు ఖర్చు చేస్తే ఈసంఘమువారికి ఒక రూపాయి ఖర్చులన్నా ఖర్చు అగును. అవిధముగా ఖర్చయినను సుమారు పదివేల రూప్యములు లేనిదే ఈసంఘంవారు ఈ కార్యక్రమమును రాష్ట్రము నందంతట జయప్రదముగా జరుపలేరు.

కావున రైతు సోదరులారా!

పై విషయముల నన్నిటిని గ్రహించి. యీ తాలూకాయందు నూటికి నూరు గ్రామములలో యున్న మనమంతా ఈతరుణం ఎట్టి యిబ్బందులను పొందుచున్ననుసరే, మనలను నిత్యము హింసించుచున్న ఈ జమీందార్ల బాధలను తొలగించుకొనుటకుగాను ప్రతిగ్రామమునందును అరయకరానికి 1కి 0-8-0 చొ॥న ఫండు వసూలుచేసి అందు నాల్గవవంతు గ్రామములో నిల్వయుంచుకొని అధనముతో గ్రామమునుండి సంఘములకు ప్రభుత్వమునకు వంపుకొనవలసిన ఉత్తరప్రత్యుత్తర ఖర్చులకుగాను నిల్వయుంచుకొని, మిలిగిన మూడువంతుల ధనమును రాష్ట్రీ సంఘమువారికి ఈక్రింది చిరునామాకు పంపవలెనని ప్రార్థించుచున్నాను. కార్యదర్శి ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం, గవర్నరుపేట, బెజవాడ.

★ ★ ★

శ్రీ. జి. సి. కొండయ్యగారు ఈవిధంగా వ్రాస్తున్నారు. ఆత్మకూరు తాలూకా (నెల్లూరు జిల్లా)లో పీర్లగుడిపాడు అనే గ్రామం ఉంది. అక్కడ కరణం గోపాలనాయుడు(భూస్వామి) గారి భూములదగ్గర కొంత గవర్నమెంటు పోరంబోకు ఉంది. దానికి గురవడు అనే వ్యవసాయకూలి దరఖాస్తు పెట్టుకోగా కలెక్టరుగారు ఆభూమిలో ఉండే చీకును అంతా తీసివేసి. కుభ్రపరచి పైరు పెట్టుకో పట్టాయిప్పిస్తానన్నారు. అందుపై అకూలీ సదరు భూమిని కుభ్రపరచి, ఆముదాలు అలసందులపైర్లు వేసినాడు. ఇంతలో గోపాలనాయుడుగారు గురవణ్ణి పిలిపించి, అతణ్ణి బూతులు తిట్టి, నిన్ను యెవరు దరఖాస్తు పెట్టమన్నారు మాభూములదగ్గర; నీపైరు పెరికించేస్తాను; నిన్ను అంతాను చూడు; ఆభూమి నాకివ్వు నీకు వేరే యెక్కడైనా యిప్పిస్తానని ఇంకా యేమేమో బెదరించేడట. గురవడు ఏమీ సమాధానమివ్వక వెళ్ళిపోయాడట. నాయుడు గారు తరువాత తన పరివారంతో పోయి, ఆ కూలీ పొలంలోఉంచే పైరు యావత్తు పెరికించి ప్రక్కనేఉన్న నదిలో పారవేయించినారట. ఈ విషయము విన్న గ్రామస్థులందరు నాయుడుగారి చెడ్డ ప్రవర్తనను ఖండించారు. కూలీలు, బీద రైతులు తమకేమి రానున్నదో అని భయభ్రాంతులై ఉన్నారు.

మామూళ్ళు ఇస్తే రెమిషన్!

"ఎలుకకు ప్రాణపోకడ, పిల్లికి చెలగాటం" అన్న సామెతగా ఉంది. తుపానువల్ల నష్టమైన పంటను చూచుకొని, రైతు "అలో లక్షణా" యని గోల పెడుతున్నాడు. నష్టపోయిన పొలాలను అజమాయిషీ చేయవలసినదిగా ప్రతి ఫిర్కాకు ఇన్స్పెక్టింగు అఫీసర్లను నియమించారు గవర్నమెంటు. అఫీసర్ల పంట ఇక పండింది; యకరానికి ఒకటి, రెండురూపాయలచొప్పున మామూళ్లు నిర్ణయమైపోయాయి. కరణానికి సగం అఫీసరుకు సగం. సొమ్ము తీసుకువెళ్ళి అఫీసర్లచేతిలో పడవేయడం రెమిషన్ వ్రాయించుకోవడం; దేవుడు వరమిచ్చినా పూజారి యివ్వడు అన్నట్లుంది ఈతంతుచూస్తే. ఈఅక్రమాలనుగురించి వెంటనే పైఅధికార్లకు తెలియజేయాలి.... (ఒక విలేఖరి)

కొప్పాక ఎస్టేటులో రైతులకు విజయం

కొప్పాక జమీందారు (విశాఖపట్నం జిల్లా) గారు రైతులపై ఎస్టేటు ల్యాండ్ సూట్లు 72, 73, 74, 75, 76, 77, 78, నెంబర్లుగా నర్సీపట్నం సబ్ కలక్టరుగారి కోర్టులో దాఖలు చేసిన దావాలపై 16-12-38 వ తేదీని తీర్పు చెప్పబడెను. 1908 వ సంవత్సరపు శిస్తులు కాయపరచి, డిక్రీ యిస్తూ, గత మూడు సంవత్సరముల తాలూకు హెచ్చు వసూలు తిరిగి రైతులకు ముజరా యిప్పించవలసినదని తీర్పులో వ్రాయబడినది.

కృష్ణాజిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ.

ది 5-12-38 తేదీ కృష్ణాజిల్లా రైతు సంఘ ఆఫీసు బెజవాడలో కాట్రగడ్డ రాజగోపాలరావు గారి అధ్యక్షతను సాయంత్రం 2 గం. లకు జరిగిన కాంగ్రెసు సోషలిస్టు కార్యనిర్వాహక వర్గములో ఈ దిగువ తీర్మానములు ఆమోదింపబడెను.

1. అం, రా, కాం, సో.పార్టీ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ పి. సుందరయ్యగారిపై ప్రభుత్వ అనుమతి లేనిదే ఇన్ఫ్లేర్మేషను బ్యూరో సంబంధించిన న్యూస్ లెటర్ను ముద్రించకూడదనిఅంత విధించుట సామాన్య పౌరసత్వపు హక్కులకు భంగకరము కావునను, కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకు వ్యతిరేకము కావునను వెంటనే ఆ అంక్షను రద్దుచేయాలిసినదిగా ఈసమావేశమువారు మంత్రివర్గమును కోరుచున్నారు.

2. నెల్లూరుజిల్లా వ్యవసాయ కూలీసంఘమువారిచే ప్రకటించబడ్డ కరపత్రాలు ప్రెస్ యాక్టుకు వ్యతిరేకంగా ఉన్నాయి. కాబట్టి ఇకముందు ప్రభుత్వ అనుమతి లేనిదే ప్రకటించరాదని ప్రభుత్వము అంక్ష విధించుట మురళా స్వాతంత్రమునకు కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకు వ్యతిరేకముగాను, కాంగ్రెసుకుఅవమానకరమైన యీచర్య వెంటనే ఉపసంహరించుకోవల్సిందిగా కోరుచున్నారు.

3. నైజాం, తిరువాన్కూరు, డెంకనాల్, రాజకోట మున్నగు సంస్థానాలలో ప్రజాస్వాతంత్ర్యోద్యమాల నణచటానికిగాను సంస్థానాధిపతులు సాగించుచున్న నిర్బంధచర్యలను, కాల్పులను, లాఠీచార్జి మొదలైనవాటిని తీవ్రంగా నిరసిస్తూ, స్వాతంత్ర్యోద్యమాన్ని సాగిస్తున్న సంస్థాన ప్రజలను యీ సంఘంవారు అభినందించుచున్నారు.

4. అల్లూరి సీతారామరాజు, అన్నా, రష్యా విప్లవము, జమీన్ రైతు మున్నగు పుస్తకాలను నిషేధించుట కాంగ్రెసు ప్రభుత్వమునకు అవమానకరము. కాన వెంటనే నిషేధాన్ని తొలగించవలసినదిగా ప్రభుత్వమును కోరుచున్నారు.

5. బ్రిటిష్ ప్రభుత్వమువారు ఫెడరేషను ప్రవేశపెట్టి భారత స్వాతంత్ర పోరాటాన్ని నాశనంచేయ సంకల్పించి తీవ్ర ప్రయత్నములు చేయుచున్న ఈసమయంలో ఫెడరేషనుపోరాటం సాగించుటకుగాను రాబోవు కాంగ్రెసు మహాసభకు అధ్యక్షులుగా శ్రీ సుభాస్ చంద్రబోసుగారే అర్హులని తిరిగి వారినే త్రిపురీ కాంగ్రెస్ కు అధ్యక్షులుగా నెన్నుకొనవలెనని కాంగ్రెసు సభ్యులనీ సభవారు కోరుచున్నారు.

6. నవంబరు 24, 25 తేదీలయందు వచ్చిన తుపానువలన కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలలో రైతులకు కలిగిన అపార నష్టానికి యీ సంఘంవారు తమ విచారాన్ని తెలియజేస్తూ, కృష్ణాజిల్లాలో ఎంతెంత నష్టము కల్గినది రిపోర్టులు తయారుచేసి, ఆ రైతులకు తగు సహాయాన్ని ప్రభుత్వమువలన కలుగునట్లు చేయవలసినదిగాను, అందుకు అవసరమైన ఆందోళనచేయాల్సిందిగాను జిల్లాలో సోషలిస్టుపార్టీ సభ్యు లందరిని ఈ సంఘంవారు హెచ్చరించుచున్నారు.

7. మద్రాసు ఎస్టేటు ల్యాండు రివిన్యూచిత్తు బిల్లునకు ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శిగారు నవశక్తిలో సూచించిన సూచనలను ఈసభవారు బలపరుస్తున్నారు.

ఇట్లు,

బెజవాడ, 7-12-38. } వెల్లంకి విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యకర్త, కృ. జి. కాం. సో. పార్టీ

గమనించండి

గుంటూరు జిల్లాకాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహక వర్గ సమావేశం.

గుంటూరు జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశము 8-12-38 వ తేదీన గుంటూరులో స్థానిక కాంగ్రెసు సోషలిస్టు పార్టీ ఆఫీసునందు వావిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతను సమావేశమై ఈదిగువ తీర్మానములను గావించినది.

1. రేపల్లె తాలూకాలో తుపాను ఫలితంగా అమితముగా నష్టపడిన ప్రజల సహాయార్థము ఈ దిగువ కార్యక్రమమును ఆ తాలూకా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ స్థానికకాంగ్రెసు, రైతు యువజన సంఘాల సహాయంతో కొనసాగించాలి,

(ఎ) గవర్నమెంటునుండి పూర్తి రెమిషన్ కోరుట,

(బి) జిల్లా బోర్డు, సహకార సంఘాలు, పంచాయితీబోర్డులనుండి ఋణములు వసూలు చేయుట.

(సి) ధనం, ధాన్యం, వస్త్రాలు, వగైరా మొదలయినవి వసూలుచేసి కేంద్రాలు యేర్పాటు చేసి అచటనుండి పంచిపెట్టవలెను.

2. సత్తెనపల్లి తాలూకా రాజకీయ పాఠశాలను జనవరి 10 వ తేదీనుంచి ప్రారంభించవలెను. దాన్ని ఆర్గనైజు చేయు బాధ్యత ఆ తాలూకా పార్టీకి ఈయడమైనది, దాని కవసరమైన సిలబస్సును తయారుచేయుటకు వావిలాల గోపాల కృష్ణయ్య, మాదల వీరభద్రరావు, అమరవాది కృష్ణమూర్తి గార్లను కమిటీగా నియమించడమైనది.

3. జిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ రాష్ట్రీ కాంగ్రెసుకు సూచించిన కార్యక్రమమును (19-10-38 వ తేదీ నవశక్తిలో ప్రచురించబడినది) జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గములో నున్న పార్టీ సభ్యులు దానిచేత అంగీకరింప చేయుటకు యత్నించాలి. ఈ కార్యక్రమమును గురించి జిల్లాలోని పార్టీ సభ్యు లందరు జిల్లా అంతటను ప్రచారమును కొనసాగిస్తూ, ఆ ప్రచారములో స్థానిక కాంగ్రెసు కమిటీలు, జిల్లాబోర్డులోని కాంగ్రెసు ప్రతినిధులు పూర్తిగా పాల్గొనేట్లు, జిల్లాబోర్డులో ఆ కార్యక్రమమునే కొనసాగించేటట్లు చూడాలి.

4. మద్రాసు ప్రభుత్వంవారు ప్రకటించిన కోఆపరేటివ్ ప్రశ్నావళికి జవాబును, సాక్ష్యమును తయారుచేయుటకుగాను పార్టీ తరఫున కొండాలి అంజనేయులుగారిని నియమించడమైనది.

5. మద్రాసు ప్రభుత్వపు జమీందారీ యెంక్వైరీ కమిటీ రిపోర్టును బలపరుస్తూ, కాంగ్రెసు మంత్రివర్గం దాన్ని ఆధారం చేసుకొనే బిల్లును ప్రవేశపెట్టవలసినదని, ఆ బిల్లులో ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెసు సోషలిస్టుపార్టీకార్యదర్శి, పుచ్చలపల్లి సుందరయ్యగారు, ఆంధ్రరాష్ట్రీ రైతుసంఘంవారు సూచించిన సూచనలనుకూడ చేర్చవలసినదని కోరుచుకూ, కాంగ్రెసుకమిటీల, రైతు సంఘాల సహకారంతోటి జిల్లా అంతటను రైతులలో బ్రహ్మాండమైన ప్రచారమును సాగిస్తూ, బిల్లుకు అండగా తీవ్ర ఆందోళనాన్ని పెంపొందింపచేసి, జమీందార్లజాతీయవిద్రోహాలయొక్క ప్రతిఘటనను, వ్యతిరేక ప్రచారాన్ని విచ్ఛిన్నపర్చాలి.

తెనాలి, 11-12-38. } పోలేపెద్ది నరసింహామూర్తి, కార్యదర్శి, గుంటూరుజిల్లా కాం॥ సో॥ పార్టీ.

★ ★ ★

నిడదవోలు యువజనసంఘము.

ది॥ 12-12-38 వ. తేదీన పైసంఘ సర్వసభ్యుల సమావేశము డా. నాగేశ్వరరావు గారి ఆసుపత్రిలో జరిగెను. ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

1. కెమాల్ అటాటర్క్, షౌకతాలీ మరణాలకు ఈ కమిటీవారి సానుభూతి.

2. ఆ యా ప్రదేశాలలో నెలకొల్పబడిన తుపాను రిలీఫ్ కమిటీలకు మురకులు సహాయము చేయవలసినదిగా హెచ్చరిక.

3. జమిందారీ రైతు నివేదికను విశేష శ్రమకోర్చి రైతులకు లాభకారినిగా నుండునట్లు తయారుచేసిన మన మదరాసు ప్రభుత్వ రివిన్యూమంత్రి గా. టి ప్రకాశంపంతులుగారిని ఈ సంఘమువారు అభినందించుచూ, ఆంధ్రరాష్ట్రీ రైతు సంఘమువారి సూచనలననుసరించి సదరు బిల్లును చట్టరూపముగా త్వరలో అమలు పెట్టవలసినదిగా మదరాసు ప్రభుత్వమువారిని కోరడమైనది.

6. నిడదవోలు హైస్కూలుకు ఎదురుగా యున్న కల్లు, సారా, దుకాణములు గ్రామ మధ్య యుండుటచేతను, విద్యార్థులకు చాల అనర్థకముగా, నుండుటచే వాటిని అచ్చటినుంచి మార్చవలసినదిగా జిల్లా హెల్తు ఆఫీసరుగారిని, జిల్లా కలెక్టరుగారిని కోరుచున్నారు,

7. ఇదివరలో హైస్కూలుపై మదరాసు విద్యాశాఖామంత్రిగారి కార్యదర్శిగారిచే జాతీయ జండాఉత్సవము జరుపబడెను. ఆజాతీయజండా సుమారు 6 మాసములనుండి లేదు. గాన అదేమైనదియు విచారణచేసి జండాను స్కూలుపై వెంటనే ఎగురవేయవలసినదిగా గ్రామ కాంగ్రెసు సంఘమువారిని కోరడమైనది.

నిడదవోలు. 18-12-38. } మహబూబ్ వలీఖాను, ప్రధాన కార్యదర్శి యువజన సంఘం.

★ ★ ★

వెంకటగిరి టౌన్ యువజన సంఘ కార్యనిర్వాహక వర్గ సమావేశము

వెంకటగిరి టవును యువజన సంఘ కార్యనిర్వాహక వర్గ సమావేశము శ్రీ చీళ్ళ గురునాధంగారి అధ్యక్షతను 11-12-38 వ తేదీ సాయంకాలం జరిగెను.

తీర్మానములు

1. శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, వెన్నెలకంటి రాఘవయ్యగారల ప్రచురణలపై నిషేధపు టాజ్ఞను రద్దు చేయవలసినదిగా కోరిరి.

2. వెంకటగిరి తాలూకాలో క్షామము దాపరించినందున 1348 వ ఫసలీ శిస్తులున్నూ, పులవరియున్నూ ముజరా ఇప్పించునట్లు శ్రీ కలెక్టరు దొరవారినీ జమీందారుని వత్తిడి చేయవలసినదిగాను, 1940 వ ఫసలీలో శిస్తు 1940 వ సంవత్సరములో కట్టుకొనునట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వమువారిని కోరిరి.

3. ల్యాండు రెవిన్యూ బిల్లు తీర్మానముగు లోపల జమీందార్లు కాంగ్రెసు-రైతుసంఘముల ప్రచారకులను బాధించుటకు చేయుచున్న ప్రయత్నములకు వెంటనే ప్రభుత్వమువారు తగుచర్య తీసుకొనవలసినదిగా కోరిరి.

3. "హిందూ", "కృష్ణా" పత్రికలు జమీందారీ విచారణ కమిటీ నివేదికకు వ్యతిరేకముగా వ్రాయుటను ఖండించుచు తీర్మానించిరి,

4. వెంకటగిరి రాజా గారి హైస్కూలులో మామూలుకు భిన్నముగా అదనముగా మరి యొక మాసము విద్యార్థులవద్ద జీతం వసూలు చేయకూడదని మేనేజరుగారిని కోరిరి.

5. శ్రీ సుభాష్ చంద్రబోసుగారినే కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకొనుటకు సిఫారసు చేసిరి.

వెంకటగిరి టౌన్ 12—12—38 } ఇట్లు చీరం రామనాధం కార్యదర్శి.

★ ★ ★

బందరుపట్టణ విద్యార్థి సంఘము

విద్యార్థి సంఘమువారు తుపాను నివారణ బాధితులకు ప్రతి బజారులో ప్రతి గుమ్మముతిరిగి ప్రోగుచేసిన బట్టలు, బియ్యం నిన్న సాయంకాలము బీదలకు దానము చేశారు. షుమారు వేయి బట్టలు 8 బస్తాలు బియ్యము ప్రోగు అయినవి. 10 రూ డబ్బు ప్రోగు అయినది. నిన్న సాయంకాలము రామలింగేశ్వర ఆలయము ముందర 5 వేలు బీద జనము వచ్చారు. స్త్రీలు ఎక్కువగా వచ్చారు. బట్టలు కుంటివాళ్ళకు, గుడ్డివాళ్లకుఇచ్చి బియ్యం అందరికి పంచిపెట్టారు. చాలమంది బీదజనులు సంతృప్తిపడి వెళ్ళిపోయారు.

సెక్రటరీ, విద్యార్థి సంఘము. 16-12-38.

★ ★ ★

ఒంగోలు విద్యార్థుల సంఘ స్థాపన

సాయంత్రం కొండమీద దేవాలయములవద్ద ఒంగోలు మునిసిపల్ హైస్కూలు విద్యార్థుల బహిరంగసభ జరిగెను. పట్టణకాంగ్రెసు సోషలిష్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ చదలవాడ సుబ్బారావు అధ్యక్షతవహించెను. కామ్రేడ్స్ శ్రీరామమూర్తి, కామేశ్వరరావు, రాజేశ్వరరావు వగైరాలు విద్యార్థుల సంఘ అవశ్యకతను గూర్చియు, వివిధదేశములలో స్వాతంత్ర సమరములందు విద్యార్థులయొక్క అచంచలమైన త్యాగదీక్షనుగూర్చియూ విపులముగా వుపన్యశించిరి. విద్యార్థులలో వారి కష్టములగూర్చియూ అవి నివారణ కావలెనని వుపన్యశించిరి.

రాత్రి 8 గంటలకు కార్య నిర్వాహక సభ కె. శ్రీనివాసరావు అధ్యక్షతక్రింద సమావేశమై యీక్రింది తీర్మానము లామోదించెను.

1. సంఘమును రికగ్నైజు చేయవలసినదిగా పాఠశాలాధికారులను కోరుటకు తీర్మానించడమైనది.

2. ప్రతివిద్యార్థియూ నెలకు 0-1-0 చందా చెల్లించుటకు తీర్మానించడమైనది.

3. ప్రతి వారము వివిధవిషయములను చర్చించుటకు సాధారణసమావేశము జరుపుటకు తీర్మానించడమైనది.

బేతనభొట్ల రమణయ్య, ప్రధానకార్యదర్శి.

పాటలు — పద్యాలు

సనాతన కవీ!

(కవి కామేష్)

ప్రజా యెదందలా ప్రజ్వరిల్లిన
స్వాతంత్ర్యాగ్నిని చల్లార్పకురా!
దేవుడు, దయ్యం, కర్మం అంటూ
మాదకమ్ములుగ మార్చేయ్యకురా!
మతము, మతమ్మను మత్తుమందుతో
మాతృభూమిని తెగబోయకురా!

ఖగనక్షత్రాలు, సుహాస్యలంటూ
సదవకుండక్కపై మురియబోకురా!
పేదల సాదల కడుపు చిచ్చులకు
ఈ మంత్రాలా అన్నపుకయత్నా!
కార్మిక కర్షక సంయోగంబే
కష్టజీవులకు మోక్షపథమురా!

యంత్రాలన్నీ అందరివైతే
నాగలిపట్టుకు దున్నడమెందుకు?
రాట్నంపట్టుకు వడకట మెందుకు?
సుత్తెనుయెత్తి కొట్టడమెందుకు?
జాడీత విసిరీ చెక్కడమెందుకు?
సంపదలన్నీ సంఘంకాస్తే
జీవలవంటూ పెట్టడమెందుకు?

స్వాతంత్ర్యమ్మే పరమలక్ష్యమని
సంపూర్ణముగను విశ్వసించరా!
పరాధీనతకు దోసిలియొగ్గి
దాసినవలె విహరించబోకురా!

రక్తపిపాసుల పీడవదలుటకు
శక్తియంతయును ధారవోయరా!
ఘోర తిమిరమును జ్ఞానజ్యోతితో
పారద్రోలుటకు ప్రయత్నించరా!

స్వర్గ నరకాలు

(మామిడి అప్పారావు.)

స్వర్గం బన్నది వేరే లేదు
నరకం బన్నది అసలే లేదు
ధనిక వాదులు దోపిడిగాండ్రు
మతాధిపతులు మోసకారులు
మట్టిబొమ్మలుగ మనలను జేసి
సృష్టించారీ స్వర్గ నరకములు—

ఆకలిమంటకు అగలేక మనమంతా కలిసి
తిరుగబడుదుమని మాయ మాటలచే
కల్పిత కథలచె పాప పుణ్యములని
బోధన చేసి సృష్టించారీ స్వర్గ నరకములు—

నిండుగ శక్తి మనలో వుంటే
నరకమైన మన దేశమునందే
స్వర్గం బన్నది స్థాపించాలి!
మతాధిపతులను మాయము జేసి
ధనిక వాదమును దగ్ధము జేయాలి—

పీడిత ప్రజల కాశాజ్యోతి
కూలీ రైతూ యేలే దేశం
ప్రత్యక్షపు స్వర్గ రాజ్యము
రష్యా దేశం ఒక పరి చూడు.

గ్రంథావలోకనం

మాస్కో 1937

రచయిత: ఫిష్ వాంగర్, అనువాదం సి. వి. రామారావు, 200 పేజీలు. పబ్లిషర్సు: నవ్యసాహిత్యమాల, అనంతపురం.

ప్రపంచములో ఆరవభాగమైన సోవియటు యూనియనులో కష్టించి పనిచేయువారి క్షేమమే ప్రధానముగాగల నూతన నాగరికత స్థాపించబడినది. అచట నిరుద్యోగి లేడు. సోమరిపోతు కచట తావులేదు. ఈనవ్య నాగరికతకు బయటి ప్రపంచంలో అధికారంలో వున్న వారంతా విరోధులే. వార్తాహరులు, పత్రికలు అనేక రకరకములైన వ్యతిరేక ప్రచారము గావించుచున్నారు. ఫిష్‌వాంగర్ అచటికివెళ్ళి పరిస్థితులు పరీక్షించి సోవియట్ యూనియన్‌పై గావించబడుచున్న అనేక ఆరోపణలు అసత్యమని ఈ పుస్తకంలో రుజువు చేసాడు.

రష్యాలో స్వేచ్ఛ లేదను ప్రశ్నకు సమాధానంగా, "బహిరంగముగా ప్రభుత్వమును విమర్శించు స్వేచ్ఛ మంచిదే కావచ్చును. కాని నిరుద్యోగ సమస్యా భయము, ముసలితనంలో దరిద్రభయము, తమ సంతానపు భవిష్యత్తును గురించిన ఆలోచన, వీని నుండి విముక్తిని కలిగించు స్వేచ్ఛయే పైదానికంటే ఉత్తమమైనదని సోవియటు పౌరుడు నమ్ముతాడు" అన్నాడు.

ఇటులే ఈ పుస్తకములో రష్యాలో జరిగిన కుట్రలను గురించి, విచారణలోని న్యాయమును గురించిన అనుమానాలకు సమాధాన మీయబడినది. మాస్కో పునర్నిర్మాణము, విశ్రాంతి గృహాలు, సినిమా, నాటకశాలలు, సాహిత్యము, ఫ్యాక్టరీలు మొదలైన నవానిలో అభివృద్ధి విశదపరుపబడింది.

అనువాదకుని భాష సరళంగా నడచుట లేదు. ఒక్కొకచో చదువరికి విషయ పరిగ్రహణం కష్టసాధ్యమౌతూంది.

ఇతర వాఙ్మయాలనుండి ఇట్టి ఉత్తమ గ్రంథాలను ఆంధ్రములోనికి తెచ్చుటకు ప్రయత్నించుచున్నందులకు నవ్య సాహిత్యమాలవారికి అభివందనాలు.

—మ. చం.

స్వీకారం

జీవిత రహస్యం

రచయిత: మహావాది వెంకటరత్నంగారు

పుస్తకాలకు:-సుందరరాం అండ్ సన్స్, తెనాలి.

కృపణ జీవి

రచయిత: విద్వాన్ పాలెపు వెంకటరత్నంగారు

పుస్తకాలకు:—ఆంధ్ర కుటీరము, పల్లెపాలెం

వెలుగులు

పుస్తకాలకు:—స్వర్ణయుగ పరిషత్తు, మచిలీపట్నం

ప్రాథమిక స్వత్వములు

రచయిత: సురవరము ప్రతాపరెడ్డి బి.ఏ.బి.యల్.

పుస్తకాలకు:—దేశోద్ధారక గ్రంథమాల

ఇమాంబావీధి, సికింద్రాబాద్.

మోడరన్ విద్య

పుస్తకాలకు:—వినోదినీ గ్రంథమాల, కాకినాడ.

లంచగొండితనం

(5 వ పేజీ తరువాయి)

వైద్యశాఖ

గవర్నమెంటు ధర్మాసుపత్రి అని బోర్డుకట్టి వుంటుంది. పేదలయిన రోగులంతా అచ్చట చేరుతారు. ప్రతి రోగివద్ద వసూలు అయినంత వరకు గవర్నమెంటు డాక్టరు డబ్బు గుంజుతారు. కంపౌండరు డబ్బు నాకిస్తారు. డాక్టరుగారు ప్రయివేటు ప్రాక్టీసు చేసుకుంటూనే వుంటారు. మెడికల్ సర్టిఫికేటు కావలిస్తే లంచం. ఒక లీగల్ ఫీజుక్రింద ఏర్పడే వుంది. చిన్న చిన్నవాళ్లు పదులతో తృప్తిపడతారు. పెద్దవాళ్ళు వందలకు వందలు కాజేస్తుంటారు.

పబ్లిక్ వర్క్సు శాఖ

ఓవర్సీయర్లు పెద్దపెద్ద భూస్వాముల వద్ద లంచాలు తీసుకొని వారి భూమిలంతా తడిపేదాకా చిన్నరైతుల పొలాలకు నీరు పోకుండా కట్టలు ఆనకట్టలు వేయించి పంటలు యిస్తుంటారు. డి. వి. తల్లియవారికి సంవత్సరపు మామూళ్ల తాతాచార్యులవారి ముద్రలే! చెల్లా కినాను దగ్గరనుండి రైతులు లంచా లిచ్చుకోవలసిందే. కాలవలకు గండ్లుకొట్టి నీరెట్టుకొన్న రైతులు ఓవర్సీర్లకు గుమాస్తాలకు లంచాలిస్తే అగండి కొట్టిన దోషం పోగొట్టిస్తారు. భూస్వాముల దగ్గర లంచాలుతిని బోదెలకు పెద్ద తూరలిస్తారు. ఏదైనా గవర్నమెంటు కట్టడాలు కంట్రాక్టు తీసుకొని కట్టించే కంట్రాక్టరు గవర్నమెంటు ఇంజనీయర్లకు లంచమివ్వాలి. లేకపోతే బిల్డింగు బాగాలేదు కనుక పడగొట్టి మళ్ళా కట్టమంటాడేమోనని భయం. లంచం చెల్లిం చేస్తే, యిరవైవేల రూపాయలకు కంట్రాక్టు పుచ్చుకొన్న బిల్డింగు అయిదువేలకు కంట్రాక్టరు ముగింపుచేసినా బాగానే సర్టిఫైచేసేస్తారు యింజనీయరుగారు.

ఎక్సైజు శాఖ

తెల్లకల్లు సున్నపు కల్లులని రెండు వుంటాయి. తెల్లకల్లు త్రాగడానికి, సున్నపుకల్లు బెల్లం తయారు చేయడానికి వుపయోగిస్తారు. గవర్నమెంటు పాట పాడుకున్నవారేగాని తెల్లకల్లు గీయరాదు. ఎక్సైజు ఇనస్పెక్టర్లు గీతగీయు వారివద్ద లంచాలు తీసుకొని తెల్లకల్లు గీయడానికి కొందరికి పర్మిషను లేకుండా తెల్లకల్లు గీసేవారిని చూచి చూడనట్లు విడిచిపెడ్తారు. లంచాలివ్వని వారి మీద తెల్లకల్లు గీయకపోయినా గీశారని దొంగకేసులు బనాయిస్తారు. ప్రతి సారా దుకాణంలోనూ సారాయిలో సగం నీళ్ళుకలిపి అమ్ముతారు. యిల్లా అమ్మిన వారి మీద కేసులు పెట్టవచ్చును. కాని దుకాణదారులవద్ద లంచాలుతిని ఇనస్పెక్టర్లు కేసులు పెట్టరు.

ఈవిధంగా ప్రభుత్వ శాఖల్లో లంచగొండితనం తీవ్రరూపం దాల్చివుంది. దీనికి వెంటనే ఎంక్వయిరీ కమిటీనివేసి విచారణ చేసి నిర్మూలించకపోతే ప్రజలు అధోగతి పాలైపోతారు. స్వాతంత్ర్య సమరం సన్నగిల్లిపోతుంది. దీని నిర్మూలానికి సంయుక్త పరగణాల కాంగ్రెసు ప్రభుత్వం కొంత ముందడుగు వేస్తున్నది. మన ప్రభుత్వం కూడా వెంటనే దీనికై పూనుకోవాలి.

కృష్ణా సిమెంటు కార్మికుల సమ్మె

ఎసోషియేటెడ్ సిమెంటు కంపెని లిమిటెడ్‌వారి యాజమాన్యము క్రింద దాదాపు 14 సిమెంటు కంపెనీలున్నవి. వీటికి హెడ్, సి. మోడిగారు మేనేజింగు డైరెక్టరు. వీటిలో కృష్ణా సిమెంటు వర్క్సు వొకటి.

అది నిర్మించటం మొదలుపెట్టి ఇప్పటికి సుమారు సంవత్సరమయినది. ఇక్కడ పై తరగతుల పనివారలందరూ గుజరాతు, రాజపుత్ర స్థానములనుంచి వచ్చినారు. పార్శీలు, కొక్కులు కూడా వున్నారు. గుమాస్తాలు, సాధారణమైన పనివారలందరు ఆంధ్రులే. కంపెని తరఫున సుమారు 1000 మంది పనిజేస్తూ వున్నారు.

మొదటినుంచి పనివారల మీద పై అధికారుల అత్యాచారాలు చాలా విపరీతంగా వుంటూ వచ్చాయి. బూతులు తిట్టటం, కొరడాతో కొట్టటం దినచర్య అయిపోయింది. పై అధికారులు యితర రాష్ట్రీయుల వారగుటచేత ఒకవిధమైన "రాష్ట్ర రగాచాత్రింద తయారగుచూ" వచ్చింది, యజమానులు, అధికారులు ఆంధ్రులను నీచముగా చూడటం సరిపాటి అయిపోయింది, కాని సాధారణ పనివారలలో దొరల చర్యలను ఎదుర్కొనవలెననే పుద్దేశం కలిగింది. దొరల దోపిడీ విధానం సాగుతున్న కొద్ది పనివారలలో ఐకమత్యం ప్రబలుతూ వచ్చింది.

కంట్రాక్టు పనివారలలో ఒక కార్మికుని కొట్టినందుకు అక్టోబరు 15, 16 తేదీలలో కంట్రాక్టు కూలీలు సమ్మెజేసారు. సమ్మె 1½ రోజులు సాగింది, కొందరి కుత్రిమ చర్యల వల్ల సమ్మె భగ్నమయి పోయింది, అనాటి నుంచి పనివార లందరిలో పట్టుదల ఎక్కువైంది.

పనివారలలోని అసంతృప్తి గ్రహించి 14—11—38 వ తేదీన కంపెనీ మేనేజిమెంటు రాబోవు ఖాళీలో ఆంధ్రులనే తీసుకొంటా మని నోటీసు వేశారు. ఆ నోటీసు వేసిన తరువాతనే ఇద్దరు ఆంగ్లో ఇండియనులను పనిలోకి తీసుకొన్నారు. నోటీసు బూటక మని పనివారలు గ్రహించారు. తిట్టటం, తన్నటం, అవమానపరచటం సాగుతూనే వుంది.

18—11—38వ తేదీన పనివారలందరు కలిసి ఎసోసియేటెడ్ సిమెంటు కంపెనీ లిమిటెడ్ బొంబాయి, వారికి విన్నపము పంపుకున్నారు. అందులో ఆఫీసు సూపరెంటెండెంటు గారయిన యన్. డి. వన్‌తకీ గారు పనివారలను చాలా విధాల హింసించుచున్నారని, ఆంధ్రులను చాలా అవమానపరచుచున్నారని, హెడ్ టైము కీపరు గారిని వెంటనే ట్రాన్సఫర్ జేయాలని కోరారు. పనివారల మొర ఆలకించలేదు. అందుచే 6-12-38 వ తేదీన శ్రీయుత వి. వి. గిరిగారికి వారి కష్టాలు, మహజరు ద్వారా విన్నవించుకొన్నారు. తరువాత శ్రీయుత టంగుటూరి ప్రకాశముగారి వద్దకు వెళ్ళి స్వయముగా తెలియజేశారు.

ఈ పరిస్థితులలో 17-12-38 తేదిన కంపెని మానేజిమెంటు, ఆఫీసు అకౌంటరు అయిన లక్ష్మీపతిగారిని సస్పెండుజేసారు. లక్ష్మీపతి గారిని సస్పెండు జేసారని పనివారలందరికి తెలియగానే ఫ్యాక్టరీలో పనిమాని బయటికి వచ్చారు. పనివారలలో ప్రబలుచున్న అసంతృప్తిని ఆరోజున ప్రకటించారు. ఆరోజున సమ్మె చాలా శాంతయుతంగా సాగింది. దొరలు పనివారల శక్తిని గ్రహించి లక్ష్మీపతిగారిని వెంటనే పనిలోకి తీసుకొని, తక్కినవారినికూడా పనిలోకి రమ్మని అడిగారు. వెంటనే పనివారలందరు కలసి తమ కనీసపు కోర్కెలనుకూడా యజమానులకు అందజేసారు.

కనీసపు కోర్కెలు.

1. రోజుకు 8 గంటల పని.
2. మగకూలీలకు రోజుకు 0-7-0 కూలి, ఆడకూలీలకు రోజుకు 0-5-0 కూలి యివ్వాలి.
3. స్కిల్డ్‌లేబరుకు (Skilled Labour) కు కనీసపువేతనము 1-4-0 రోజుకు వుండాలి.
4. గుమాస్తాలకు కనీసపుజీతం 30 రూపాయలు వుండాలి. పనివాని తనముబట్టి, అనుభవముబట్టి గ్రేడ్లు వుండాలి.
5. యజమానులు వాగ్దానము జేసినట్లుగా ఆంధ్రులనే పనిలోకి తీసుకోవాలి.
6. ఆంధ్రులను అవమానపరచిన ఆఫీసర్లను వెంటనే మార్చాలి.
7. యూనియన్‌లో సభ్యుడుగా వున్నందుకు ఎవరిని పనిలోనుంచి తొలగించకూడదు. ఏవిధంగా బాధించకూడదు.
8. సి. ఐ. డి. లను ఏర్పాటు చేయటం, యిక్కడ మాటలు అక్కడ చెప్పటం, పని వారలలో చీలికలు గలగజేయుట ప్రయత్నించటం మానాలి.
9. పనివారలను ఎట్టి విధంగాను అవమానపరచకూడదు
10. సమ్మెచేయు రోజులకు జీతంయివ్వాలి

ఈ కనీసపు కోర్కెలను బొంబాయిలోవున్న ఆఫీసువారితో సంప్రదించి క్రిస్టమస్ అయిన తరువాత తెలుపుతామని వాగ్దానమిచ్చారు. కానిపనివారలు పనిలోకిపోతుండగా సివిల్ ఇంజనీరైన హెల్‌మర్ దొరగారు ఆంధ్రులను తిట్టడం ప్రారంభించారు. ఆంధ్రులు కుక్కలు, పందులు, వెధవలు, దొంగలని మొదలుపెట్టారు. ఆరోజు'న అక్కడనే కలెక్టరు, పోలీసు అధికారులువున్నారు, ఇంజనీరుగారు తిట్టడం ప్రారంభించగానే, విన్నవారు ఆందోళనజేసారు. వెంటనే కలెక్టరు పరుగెత్తుకుంటూవచ్చి, మేనేజరుగారివద్దకు ఇంజనీరు గారిని పిలిపించిన ఆంధ్రులను తిట్టావా అని ప్రశ్నించారు. వెంటనే దొరగారు అవునని సగర్వంగా సమాధానమిచ్చారు.అధికారులఎడల దొరలు పనివారలను నిందించుచూ మాట్లాడుచున్నారని ఋజువైంది. దొరగారుకూడా తిట్టినది ఒప్పుకున్నందున, బాలా అనే ఇంజనీరు గారుకూడా తిట్టటం నిజమేనని అధికారులు గ్రహించియుండవచ్చు, వీరే సాక్ష్యము, విచారణలేకుండా అధికారులు చేయుచున్న పనులు ఋజువైనవి. పనివారలు న్యాయమైనహక్కుల కొరకు పోరాటము సాగించుచున్నారని ప్రతి అధికారికి తేటతెల్లముగా తెలిసింది.

ఆరోజునుంచి ఫ్యాక్టరీ సక్రమముగా సాగుతున్నది. క్రిస్టమసు వెళ్ళిన తరువాత, తమ కనీసపు కోర్కెలు నెరవేరుతవని పనివారలు నమ్ముచున్నారు.

ఇప్పటినుంచి పనివారలు తమ యూనియన్‌న్ను అభివృద్ధిచేసుకోవాలి. కంపెనీలలో పనివాళ్ళందరూ జాతిభేదములేకుండా కలసి తమ వర్గ సంస్థను బలపరుచుకొని తమ న్యాయమైన హక్కులకొరకు పోరాటము సాగించాలి. అధికారులు, తమ గడువులోపల పనివారల కనీసపు కోర్కెలు నెరవేర్చకపోతే, పనివారలు పోరాటము సాగించటానికి సిద్ధముగావుండాలి.

బందరు

లక్ష్మీ ప్రెస్ సమ్మెచేసిన పనివారల జయం

లక్ష్మీ ప్రెస్ ప్రొప్రయిటరు గారు పనివారల కోర్కెలను అంగీకరించుటచే 22 వ తేదీ ఉదయముతో సమ్మె విరమించబడెను, పనివారలు పనిలో ప్రవేశించిరి.

ఈ క్రింది హక్కులు పనివారలు సంపాదించుకొనిరి.

1. సంఘమును గుర్తించుట
2. ఎక్స్ట్రా పనికి 4 గంటలు రోజుగా లెక్కించుట.
3. జీతములు 10 తారీఖులోపల నిచ్చుట
4. సంవత్సరమునకు 15 రోజులు క్యాజుయల్ లీవు ఇచ్చుట.
5. తుపాను రోజుల నాగాను రద్దు పరచుట
6. పనివారి నందరిని ఎట్టి షరతులు లేక పనిలో పెట్టుకొనుట.

కార్మిక సమస్యలు

స్ట్రయికు రోజుల గురించి ప్రొప్రయిటరు గారికి సంఘ కార్యదర్శియైన ఇల్లూరి తాతయ్య కొంత తర్జన భర్జన జరిగినది. శక్రటరీ గారు సగము రోజులకైన జీత మివ్వ వలసిన దని కోరిరి. ప్రొప్రయిటరుగారు ప్రథమమున నిరాకరించిరి. కాని ఒకరోజు జరిగిన విమ్మట విధి లేక పనివారల పిలచి దానిని కూడా అంగీకరించిరి.

విశాఖపట్నం

హార్బరు కార్మికుల కష్టాలు.

ఇ. ఇ. సెక్షనులో పని చేయుచున్న 6గురు గేట్‌మన్‌లు, 4 గురు ట్రాలీమన్‌లు ప్రతి సంవత్సరం—అధికారుల నుంచి యూనిఫారం (రెండు తలగుడ్డలు, రెండు చొక్కాలు)పొందుతూండేవారు. ఈ సంవత్సరం నాలుగు నెలల వరకు యజమానులు ఇదిగో ఇస్తాము, అదిగో ఇస్తాము అని గడిపి చివరకు అడిగితే ఇక నుండి రెండు సంవత్సరాల కొకపర్యాయము ఇస్తామని సమాధానంచెప్పి పంపివేశారు. ఓవర్‌టైమ్ పనికి డబ్బివ్వకుండా టైమ్ ఆఫ్ ఇస్తున్నారు. డిజిగ్నేషన్ "గేట్ మన్" అయినప్పటికి రైల్వే గాంగుల పనికి పంపుతున్నారు. సెంట్రల్ గవర్నమెంటు పరిపాలనలో గూడా ఈ అవక తవకలా? ఈ కష్టాల్ని పోగొట్టు కోవాలంటే కార్మికులు నూటికి నూరుమంది యూనియన్‌లోచేరి యూనియన్ ద్వారా పోరాడాలి.

కాకినాడ

బోట్ అండ్ స్టీమరు కార్మికుల సమ్మె

కాకినాడలో సుమారు 3 వేల మంది పైన కార్మికులున్నారు. కాంగ్రెసు సోషలిస్టుల కృషి వలన కార్మికుల యూనియన్ ఏర్పడింది. 2 వేలమంది సభ్యు లయారు.

కార్మికులు చాల ప్రమాదకరమైన పనులు చేస్తూ ఉండాలని వస్తుంది. ఎన్నో కష్టాలకు గురి అవుతూ లెక్కలు విడుచుకొని బాధపడే ఈ కార్మికులవద్ద నుండి దుబాష్ (మేస్త్రీ) లు ఏదో మామూళ్ళని చెప్పి రోజుకు 3 అణాలు లంచం లాగేవారు. కాని యూనియన్ ప్రతినిధులు కోరమాండల్ కంపెనీలోని దుబాష్‌లతో మాట్లాడి ఆ మామూళ్ళను రద్దు పరచారు. ఇపుడు కార్మికులు పగలు 9 అణాలు, రాత్రి 12 అణాలు జీతం పొందుతున్నారు.

రాయిచటర్జీ కంపెనీ అనేది మరొకటిఉంది. ఇది స్టీవ్ డోర్ కంపెనీ. పట్టి లేబర్ కంట్రాక్టర్లన్నమాట, యూనియన్ కృషి ఫలితముగా జీతము 8½ అణాలనుండి 9 అణాలకు (పగలు) హెచ్చింది. ఇదివరకు ముందు సెట్టుబడి పెట్టి వడ్డీ లాగే తండేళ్ళు, తమ వడ్డీ పద్ధతిని మానివేశారు. ఇదీ యూనియన్ కృషియే

జీతాలు సకాలానికి ఈకంపెనీకి ఇవ్వకపోతే ఈ నెల 10, 11 తేదీలలో కార్మికు లందరూ ఊరేగుతూ వచ్చారు, విశాఖపట్టణం నుండి అపుడే వచ్చిన డైరెక్టర్లు జీతాలను స్వయంగా ఇప్పించారు.

ఈ కంపెనీవారే యూనియన్ మెంబరయిన ఒక ఫోర్మెనును డిస్మిస్ చేశారు. అతన్ని మామూలు కూలీగా ఉంచుకొని, ఫోర్మెన్ పని నుండి తీసివేస్తా మన్నారు. దీనికి కార్మికుల యూనియన్ అసమ్మతి తెలిపి,అతన్ని పనిలోకి తీసుకోవాలనికోరింది.కంపెనీవారుతిరస్కరించారు అంతటితో సమ్మె ప్రారంభమయింది. పోలీసుల సహాయంతో కంపెనీవారు పేటలలోని (కార్మిక నివాసస్థలాలు) కార్మికులను తీసుకపోవాలని ప్రయత్నించి నిఫలులయ్యారు. అంతటితో ఆగక పోలీసులు "అల్లె అప్పన్న" (డిస్మిస్ చేయబడిన ఫోర్‌మన్)ను అరెస్టుచేసి రిమాండులో అక్రమంగా ఉంచారు. "అతని మాటవినే వారిని పనిలోకి పొమ్మనిచెప్పమని" నిర్బంధించారు. కాని అతడు తిరస్కరించాడు. ఈ అక్రమ నిర్బంధం ఎందుకు చేసినారని యూనియన్‌వారు సబ్‌ఇనస్పెక్టరను సంజాయిషీ అడిగారు.

ఇపుడు ఈ కంపెనీకి సంబంధించిన 1000 మంది కూలీలు సమ్మెచేసారు. మూటలు మోసే కూలీలను 50 మందిని, జాలర్లు 20 మందిని కంపెనీవారు తీసుకవెళ్ళారు. వీరికి స్టీమరు పను లుతెలియవు, కంపెనీ యజమాని కూలీలను పనిలో చేర్చుకొనుటచే సమ్మె ఆగిపోయింది.

ప్రమాదాలు

ఈమధ్యనే గాడిశెట్టి నూకయ్య అనే కార్మికుని కాలిపై 2 బస్తాలు పడి ఎడమ కాలికిబలమైన దెబ్బ తగిలింది. చికిత్స పొందుతున్నాడు, మరొక కార్మికునికి స్టీమరు క్రైన్ తగిలింది. ప్రమాద స్థితిలో ఉన్నాడు, ఇప్పుడు కొంచెం నయంగాఉంది. ఇతనిపేరు బోసి అప్పలస్వామి. లరివు కంపెనీ కూలి.

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షుని

చిత్తూరు జిల్లా పర్యటనము

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షులైన కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారు ది 17-12-38 తారీఖున మద్రాసులో జరిగిన జమీన్ రైతు సంఘ సమావేశమునకు హాజరై 20 వ తారీఖునను చిత్తూరు జిల్లాలో జమీన్ రైతు ప్రదేశములో సంచారమొనర్చుటకు చిత్తూరువెళ్ళిరి. చిత్తూరు జిల్లాలో ముఖ్యంగా పుంగనూరు, మదనపల్లి, కాళహస్తి, తాలూకాలలోనున్న గాజులపల్లె, వెంగినపల్లె, ముతుకూరు, కావేపల్లి, కొండామిట్రి, గాజులవారిపల్లె, పాలెంపల్లె, నెరికొండామిట్రి, సొరం, అమ్మగారివారిపల్లె, కలవటివారిపల్లె, నెరవాగపూడి, కాళహస్తి, తొండమనాడు మొదలగు జమీన్ గ్రామములలో సంచార మొనర్చిరి. ప్రతి సభలోను ప్రజలు ప్రకాశం కమిటీ నివేదికను బలపరుచుచూ తీర్మానములు గావించిరి. అచ్చటనున్న స్థానిక యిబ్బందులగూర్చి గూడ తీర్మానములు చేసిరి. దాదాపు పై గ్రామాలలో జరిగిన సభలకు 70 గ్రామాల ప్రజలు వచ్చి సభలలో పాల్గొనిరి.

20 వ తేదీన బంగారు యస్టేటు జమీన్ రైతు మహాసభ గాజులపల్లెలో డి. శ్రీనివాస అయ్యంగారి అధ్యక్షత క్రింద జరుపబడినది. ఆ సభలోగూడ ప్రకాశం కమిటీ నివేదికను బలపర్చిరి. సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షత క్రింద కాళహస్తి జమీన్ రైతు సభ తొండమనాడు గ్రామములో జరుపబడినది.

కాళహస్తి తాలూకాలో చాల భీకరమైన కరువు వచ్చినది. ఈ సంవత్సరం యింతవరకు కొన్ని గ్రామాలలో నాగలి పట్టనేలేదు. పశువులు: మనుష్యులు చాల ఘోరమైన బాధలు పడుచున్నారు. కరువుకు గురియైన ముఖ్యమైన గ్రామాదులు, సంగూరు, పెదకన్నలి, వెంకటేశు, లింగమనాయుడుపేట, నెలబల్లె, అక్కరాంపేట, పెనుబాక, పావులుపాడు, పెళ్ళకూరు, పనిమాడు, అల్లపాడు, అర్ధమాల, కాళహస్తి, బసవయ్యపాలెం, సంగూరు, శ్రీ కృష్ణం పల్లె, జంగాలపల్లె, కాట్రగాయలగుంట, రాజులపాలెం, కాపగున్నేరి, మొదలగునవి. ఇవిగాక మెన్నో గ్రామాలలో పంటలు బొంపుపోయి. మరి అర్ధపంటలు పండి కరువుతో నిండియున్నవి. కరువుచేత పంటలులేక, తిండిలేక, ఆహారము క్రింద కూలీలు మొదలగు పేదప్రజలు తాటి, ఈతబొడ్లు గుంజుతిని బ్రతుకుచున్నారు. ఇవియే మాత్రము అతిశయోక్తిగాదు. ఈ పరిస్థితులలో తాలూకా అంతా మాడిపోతూవుంటే యస్టేటు వారు రైతులను జబర్దస్తీచేసి శిస్తులుపసూలు చేయుచున్నారు. జమీందారుగారు రైతుల దీనావస్థగూర్చి యేమాత్రమైనగొనక హైదరాబాదులో పోయి వుంటున్నారు. ప్రభుత్వం వెంటనే చర్య గైకొని కరువుపనులు ప్రారంభించంది. క్షామము యొక్క ఘోర దుష్ఫలితములు అంతమయ్యేటట్లులేవు. గాని వెంటనే ప్రభుత్వం యస్టేటులోనున్న చెరువులు మొదలగు జలాధారమును మరమ్మతు చేయించుటద్వారా కరువు పనులు ప్రారంభించాలి. ఈవిధంగా చేసిన యస్టేటు జలాధారములు బాగుపడును. మరియొకవైపున క్షామ నివారణ కొంతవరకైనా గలుగగలదు. ఈ సంవత్సరం యస్టేటులోని రైతు లందరికి పూర్తి రిమీషన్సు యస్టేటువారిచ్చునట్లు ప్రభుత్వం వుత్తర్వులు చేయవలెను. క్షామ నివారణకై రైతులు ముందు సంవత్సరం పంటలు పండించే అంతవరకు శిస్తు వసూళ్ళు ఆపుదలచేయునట్లు గూడ చేయవలెను. ఈ కోర్కెలే సభలుజరిగిన చోట్లెల్ల ప్రకాశం కమిటీ నివేదికను బలపర్చుటలోపాటు తీర్మానముల రూపేణా వెల్లడింపబడినవి.

మదనపల్లి, పుంగనూరు తాలూకాలలో అడవి యిబ్బందులు చాల హెచ్చుగా వున్నవి. అడవులన్నీ రిజర్వులుగా మార్చుటచేత పశువులు చాల ఘోరావస్థ లనుభవించు చున్నవి.

చిత్తూరు జిల్లా రైతు సంఘమువారు యీ క్షామ పరిస్థితులను తొలగించుటకు రైతులు యేమి కోరుచున్నారో తెలిసికొనుటకు గ్రామాల వెంబడిపోయి సహాయిజ్లు రైతుల వద్దనుండి లేసుకొని ప్రభుత్వమునకు పంపించు చున్నారు. ఈ సంవత్సరములో ఈనెల 22 వ తేదీన పొడ కొండామిట్రి గ్రామములో గాంధి దినాల అని యేర్పాటు గావించి అచ్చట కొచ్చిన ప్రజల నుండి తాలూకాలోని క్షామ పరిస్థితుల గూర్చి అర్జీలను తీసుకొనుచున్నారు. ఈ దినాల వలన ప్రజలు చాలమంది ఆకర్షింపబడి వేలకు వేలు వచ్చిరి. తద్వారా రైతు సేవకులకు రైతుల కష్టాలు తెలుసుకొనుటకు అవకాశము లభించెను.

అన్నిచోట్ల సభలు జయప్రదంగా జరుపబడి ప్రకాశం కమిటీ నివేదికను బలపర్చుచూ ఆంధ్రరాష్ట్ర రైతు సంఘమువారు నివేదికకు గావించిన సూచనలనుగూడ బలపర్చిరి. వెంటనే శాసనసభలో జనవరి 20 వ తారీఖుకు రిపోర్టును, సూచనలను ఆధారముగ చేసుకొని బిల్లు ప్రవేశపెట్ట వలసినదిగా తీర్మానములు చేసిరి. సత్యనారాయణ మూర్తిగారితోపాటు డి. శ్రీనివాసయ్యంగారు, జి. నాగయ్య, రాఘవరెడ్డి, వెంకురెడ్డి, యల్. సుబ్రహ్మణ్యంగారు అనంతశయనం ఎం. ఎల్. ఏ. (సెంట్రల్) వగైరా చిత్తూరుజిల్లా రైతు కాంగ్రెసు నాయకులు సంచార మొనర్చిరి. రైతులు యీ సంచారము వలన సంచలనముగల్గి వుత్సాహవంతులైరి. ఈవిధమైన సంచారములే శాసనసభ సభ్యులుగూడ తమతమ నియోజక వర్గములలో శరము చేయుచుండాలనే కోర్కె ప్రజలలో మెండుగా వుంది.

నవశక్తి

చందా వివరాలు

సంవత్సర చందా	రూ 3—0—0
అర్ధ సంవత్సర చందా	1—10—0
విడిప్రతి	0—1—0

ప్రకటన రేట్లు

"కాలం" వెడల్పు 2" (2 అంగుళాలు)

నెలకు 20 అం॥ లోపల అంగుళానికి	రూ.	0—6—0
,, 20" అం॥ పైన	,,	0—4—0
,, 100" అం॥ పైన	,,	0—3—0
పేజీ	రు 10—0—0 లు	
½ పేజీ	6—0—0 లు	
¼ పేజీ	3—0—0 లు	

షరా:—ఈ రేట్లుపైన కమిషన్లు, డిస్కౌంటులు ఇవ్వబడవు. రు 0—8—0 లకు తక్కువ ప్రకటనలు తీసుకొనబడవు. నెలకగు డబ్బు ముందుగా ఇవ్వవలెను.

ప్రత్యేక చోటునకు, ప్రత్యేక రేట్లు.

మేనేజరు

నవశక్తి.

* * *

చందాదారులను చేర్పించాలి!

డిశంబరులో ఈ క్రింది విధంగా చేర్పించాలని క్రొత్తగా మరో లిస్టు ఇచ్చినాం. ఈ "కోటా"ను పూర్తి అయేటట్లు పార్టీ సభ్యులు, సోషలిస్టు అభిమానులు, ప్రజాసామాన్యము పని చేస్తారని ఆశిస్తున్నాం.

ముఖ్యంగా పార్టీసభ్యులు తీవ్రంగా పనిచేసి 'కోటా' పూర్తిచేస్తారని నమ్ముతున్నాం.

	డిశంబరు నెల కోటా	డిశంబరు మూడు వారాలలో చేర్పించినది.
విశాఖపట్టణం	5	1
తూ. గోదావరి	30	3
ప. గోదావరి	50	10
కృష్ణా జిల్లా	50	46
గుంటూరు	30	26
నెల్లూరు	20	3
రాయలసీమ	10	2
ఇతర స్థలాలు	5	12
	200	103

కథ

(6 వ పేజీ తరువాయి)

(ఆకాశంలో)సూరువందల యేడయింది.

అచ్చో: అందయితే నాదగ్గర లేదే: అయినా ఏదో పెద్దమనిషివి నీ నడుగుతున్నావు కాబట్టి, ఎక్కడో అక్కడ సర్దుబాటు చేయడానికి సాధ్యమయినంతవరకు ప్రయత్నిస్తాను. సరే గాని. హాటికి రెండు రూపాయలకు ఒక్క దమ్మిడి కూడా తగ్గను. అదయినా, నీ వడుగుతున్నావు కాబట్టి, నలుగురిలోను అవమానాలపాలయిపోతున్నావు కాబట్టి కాబట్టి కాని. నా దగ్గర ఎక్కువుంటే నీ కివ్వటం లేదు. అంతేగాకుండా మరొక షరతు కూడా ఉంది. అదేమిటో తెలుసునా: నీకిప్పుడిచ్చే మూడువందల యాభయికి అయే వడ్డీకి గాను, ముందు 425 రూపాయలకు నీవు ముట్టినట్టుగా వ్రాసి యివ్వాలి. తెలిసిందా: ఉన్నారు పెద్దలు గారు.

ఆ నేను చెప్పేదేమంటే: ప్రభుత్వమువారొక రేటు నిర్ణయించారుగదా: అల్లాగే నువ్వు కూడ వ్వమని ప్రార్థిస్తున్నాడు కాపు వినయంగా అల్లా వీల్లేదు. కావలిస్తే నేచెప్పినట్లొప్పుకుంటే, ఇస్తాను. లేకపోతే పట్టుకొనిరా: వ్రాసిద్దాం. గాని,లే కపోతే వెళ్ళిపో. నాకు పనివుంది అని చెప్పి అవధాన్లుగారు చకచకా లోపలికి వెళ్ళిపోయారు.

అక్కడనుండి విచారంతో, వెలుపలికివచ్చాడు బుచ్చన్న కాపు మరికొందరి దగ్గరకెళ్ళాడు.

అంతా యిదేమాదిరి సమాధానం చెప్పారు. ప్రభుత్వం అప్పులు పూర్తిగా ఎగొట్టమంటే కూడా ఎగేసేవాడవేనని కొందరు ఎకసక్కెలాడారు. ఇది తీర్చుకోటమెల్లాగ: అనేదిగులుతో ఇంటికొచ్చేశాడు. 15 రోజులు అయింది బైటికి వచ్చి ఆ మరునాడు తన భూమి జప్తుచేస్తారని తెలిసింది. తను యిన్నాళ్ళు శ్రమపడి పండించుకుంటున్న చేలు రేపటితో మరొకరిపరం అయిపోతుంటే చూస్తూ సహించి ఉండడం కష్టం అనిపించింది. భూమి పోవడమే కాకుండా నలుగురిలోను, అవమానాలపాలయి పోతున్నాము గదా: అనుకున్నాడు. అపకీర్తితో మానవుడు జీవించి ఉండడంకంటె మరణించుటయే శ్రేయస్కరమనుకున్నాడు. పొద్దితలుపు తెరచుకొని కాల్వగట్టుకి వెళ్ళిపోయాడు.

అప్పు డింకమింకుగా పంద్రెండు గంటలవుతుంది. కాల్వగట్టుమ్మట జన సంచారం ఏమీ లేదు. నలుగురిలో నూ అప్రతిష్ఠ పడడంకంటె తాను చేసేపని చాలా మంచిదనే తలచాడు. ఒక్కసారి, తాను, సంవత్సరం పొడుగునా శ్రమపడి పనిచేసి పండించిన, పొలాలకేసి చూశాడు. పనలు నీటిపై మునిగిపోయి తేలిఉండడం మాత్రం చూశాడు. కన్నుంట నీళ్ళు బొటబొటా కారాయి కాపుకి

కాలవలోని నీటిప్రవాహము, గాలికి అల్లల్లాడుతూ తన చిన్ని కెరటములనే చేతులతో బుచ్చన్న కాపుని తనలోకి రమ్మని ఆహ్వానించింది. అంతా నిశ్శబ్దం. దబేలున నీటిలో పెద్ద చప్పుడయింది. ఒకటిరెండు నిముషాలు, బుడగలు మాత్రం పైకి వచ్చి, శాంతించాయి. తిరిగి అంతా నిశ్శబ్దం.

సభ్యత్వపు రద్దు

(2 వ పేజీ తరువాయి)

దుష్ప్రచారము.

రాష్ట్రసంఘ అధ్యక్ష కార్యదర్శులుపైనబడ కంతకు బాధ్యులు వారి ప్రతిపక్షులు అధికారంలోవున్న జిల్లాసంఘము చేర్పించిన సభ్యత్వాన్ని రద్దుచేయదలచారు. రద్దుచేసారు. బ్యాంకులో సొమ్ము వేయడమనేది మిషమాత్రమే. మొత్తం సొమ్ము బ్యాంకులో వేయకపోవడానికి బాధ్యత రాష్ట్రసంఘానిదే: ఏమంటే వారిదగ్గర డబ్బు వుండనిదే మొత్తం సొమ్ము బ్యాంకులో వేసేది: ఎలా: రాష్ట్రసంఘము తీసుకొన్న సభ్యత్వపు తాలూకు డబ్బుకూడ వస్తేనని జిల్లాసంఘము యొక్క మొత్తం సొమ్ముకాదు.

మేము బ్యాంకులోవేసిన బ్యాంకు నోటీసిచ్చి, నిత్యం సంఘ ఖర్చులకు కావాలిసిన సొమ్మునుకూడ విత్ డ్రా చేయనివ్వ కూడదని రాష్ట్రసంఘము అభిప్రాయపడింది. వైవ్యవహారమంతయు యీ అభిప్రాయమునుబలపజస్తోంది అందుచేతనే రాష్ట్రసంఘ మివ్వాలసిన సొమ్ము వస్తేగాని కార్యసంఘము బ్యాంకులో సొమ్ము వేయవద్దని తీర్మానించింది.

కొందరు రాష్ట్రసంఘమువారి అనుచరులు "జిల్లాసంఘం బ్యాంకులో సొమ్ము వేయక అపహరించిందనియు, అందుచేతనే సభ్యత్వము రద్దు చేయబడినవనియు దుష్ప్రచారం గావించుచున్నారట. రాష్ట్రసంఘ ఆడిటరు మూడుసార్లు డబ్బు నిల్వలెక్క చూచినపుడు, యీ నీలాపనిందలు నమ్మేమియు చేయజాలవు. ఎవరు రికార్డు చూచినా నిజము బయటపడుతుంది. అందుచే ప్రజలు యీ దుష్ప్రచారాన్ని నమ్మవద్దని నా మనవి. సభ్యత్వాలు రద్దుచేయుటకు కారణం బ్యాంకులో సొమ్ము వేయకపోవుటగాదు. వారి అనుచరులకు జిల్లాసంఘాన్ని అప్పగించుటకే.

జమీందారీ రైతుల హక్కులకై పోరాడేది నవశక్తి	# నవశక్తి	కార్మిక, కర్షక రాజ్యం కావాలంటుంది నవశక్తి

Publis[hed] by M. Chandrasekhara Rao
Printed by Tummala Venkata Ramiah } at Navasakti Press, Governorpet, Bezwada.

END OF ISSUE